13-9Pg1exHMNWJQE.qxd:13-9Pg1exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 226 పేజీలు: 12 వెల: 6.50

'ప్రకాశం' వద్ద ముమ్మరంగా బోట్ల వెలికితీత పనులు 2లో

రూ. 2వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు 5లో

# కామ్రేడ్ ఏచూరి ఇక లేరు



### ఎయిమ్స్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూసిన సిపిఎం అగ్రనేత

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చిరకాలం సేవలు

### రాజ్యసభ సభ్యునిగా, ఆర్థికవేత్తగా బహుముఖ ప్రశంసలు అందుకున్న నేత

### ఎయిమ్స్‌కు అప్పగించనున్న ఏచూరి భౌతిక కాయం

### ప్రధాని మోదీ, సిఎం మమత, సిఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రుల సంతాపం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నేత, మార్క్సిస్టు యోధుడిగాపేరున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టున(సిపిఐఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూ శారు. గత కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఏచూరి గురువారం మధ్యాహ్నం 3.15 మరణించారు. 72 సంవత్సరాల సీతారాం ఏచూరి విద్యార్థి నాయకుడి నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. చిన్నప్పటి నుంచి ప్రశ్నించేతత్వం ఉన్న ఏచూరి విద్యార్థి దశలో భారత విద్యార్థి ఫెడరేషన్‌లో చేరి విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఎస్ఎఫ్ఐలో పచేస్తున్న క్రమంలోనే సిపిఎం పార్టీలో చేరిన ఏచూరి అంచలంచెలుగా ఎదుగుతూ కేంద్రకమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా.. చివరికి పార్టీ అత్యున్నతపదవి అయిన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2015లో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి.. మరణించే వరకు అదే పదవిలో కొనసాగారు. ఏచూరి పార్థివ దేహాన్ని ఈ నెల 14న ఢిల్లీలోని పార్టీ జాతీయ కార్యాలయం ఏకేజీభవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచను న్నారు. అనంతరం ఆయన దేహాన్ని పరిశోధనల కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి అందజేయనున్నారు. సీతారాం ఏచూరి పార్థివ దేహానికి అంత్యక్రియులు ఉండవని పార్టీ ప్రకటించింది.

**1952లో చెన్నైలో పుట్టిన ఏచూరి..**

సీతారాంఏచూరి 1952, ఆగస్టు 12న చెన్నైలో జన్మింనచారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి .. >>2

# రైతుల కోసం ఎంఎస్ఎంఇ పార్కులు

### గ్రామాల్లో సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు

### హార్టీకల్చర్, ఆక్వా పంటల ఫుడ్ ప్రాసెసింగ్‌కు సహకారం

### వ్యవసాయ ఉత్పత్తులకు ఆహార శుద్ధి

### సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



గురువారం సచివాలయంలో ఎంఎస్ఎంఇ , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల భాగస్వామ్యంతో గ్రామాలలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆ దిశలో వారిని ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న ఎంఎస్ఎంఇ పార్కులను త్వరత గతిన పూర్తిచేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమలను ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ >>2

# ఇది జాతీయ విపత్తు

### కేంద్రం తగిన సాయం అందించాలని కోరిన సిఎం చంద్రబాబు

### ముఖ్యమంత్రితో కలిసి వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వరదల వలన చోటు చేసుకున్న పరిస్థితులను జాతీయ విపత్తుగా గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం ఎపి లోని ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు.బాపట్ల జిల్లాల్లో రెండురోజుల పాటు పర్యటించింది. గురువారం సాయంత్రం ఈబృందం సిఎం చంద్రబాబును ఆయన చాంబర్‌లో కలుసుకుంది.రాష్ట్రంలో ఎన్యూమరేషన్ గురించి సిఎం చంద్ర బాబుకు వివరించింది.ఇందుకు సంబంధించిన పలు అంశాలను సిఎంకు తెలిపింది.వరద బాధితుల్లో ప్రభుత్వం కచ్చితంగా తమకు అండగా ఉంటుందనే నమ్మకం కన్పించిందని సిఎం చంద్రబాబు కేంద్ర బృందం తెలిపింది. ఇది గొప్ప విషయంగా వ్యాఖ్యానించారు.60 ఏళ్ల తరువాత భారీ విపత్తును చూసినట్లు ప్రజలు తమకు తెలిపారని వారు సిఎం చంద్రబాబుకు తెలిపారు.వారిలో భయం,ఆందోళన లేవని కచ్చితంగా ప్రభుత్వం అండగా ఉంటుందనే విశ్వాసం కన్పించిందన్నారు.ఇప్పటికే వరద నష్టం గురించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. రూ.6882 కోట్ల వరద సహాయాన్ని ఇవ్వాలని కోరింది.ఈ నివేదిక కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు అందించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలు కారణంగా విపత్తు తలెత్తిందన్నారు.తమ రాష్ట్రంలో వచ్చిన విపత్తు సాధారణమైందిగా భావించవద్దని, గతంలో వచ్చిన వరద మాదిరిగా చూడవద్దన్నారు.రికార్డు స్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతాకుతలం చేసాయన్నారు. కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందానికి చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్లు వర్షం కురిసిందన్నారు. కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడు >>2



గురువారం కేంద్ర బృందానికి వరద విపత్తుపై ప్రభుత్వ నివేదికను అందిస్తున్న సిఎం చంద్రబాబు



### ఆసియా పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ఆసియా పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న రెండవ ఆసియా, పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సులో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. రామ్మోహన్ నాయుడి పేరును సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ బలపరిచింది.

మిగతా సభ్యదేశాలన్నీ ఆమోదం తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవ మైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం తరఫున దక్కిన ఈ గౌరవాన్ని తాను బాధ్యతగా స్వీకరిస్తానని పేర్కొన్నారు. విమాన యాన రంగాన్ని సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు సభ్యదేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.



# బదలీల గడువు పొడిగింపు

### ఉద్యోగులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల బదిలీల చేపట్టేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో గడువు పొడిగించిన ప్రకారం. ఈ నెల 15వ తేదీ వరకు బదిలీలపై నిషేధం ఎత్తివేసింది. అయితే, 16వ తేదీ నుంచి బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్ అయితే ఉద్యోగుల బదిలీల గడువును మరోసారి పొడిగించిది రాష్ట్ర ప్రభుత్వం. సెప్టెంబరు 22 తేదీ వరకు గడువును పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇక సెప్టెంబరు 23 తేదీ నుంచి బదిలీలపై నిషేదం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఎక్సైజ్ శాఖ బదిలీల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అక్టోబర్ 1 తేదీన ఆ శాఖ బదలీల్లో నిషేధం వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. కాగా బదలీల్లో గందరగోళ పరిస్థితులు ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. వివిధ శాఖలు బదిలీలతో ఇబ్బందులు పడుతుంటే మరికొందరు ఉద్యోగులు వివిధ ఉద్యోగ సంఘాలను అడ్డంపెట్టుకుని బదలీ కాకుండా చూసుకుంటున్నారట. దాని కోసం ఆయా ఉద్యోగ సంఘాల నుంచి ఆఫీసర్ బేరర్స్ లెటర్స్ సంపాదించి బదలీల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి ఉద్యోగ సంఘాలకు ఇటువంటి వాటి ప్రోత్సహించవద్దని హెచ్చరించింది.తప్పుడే మార్గంలో ఉద్యోగులకు ఆఫీసర్ బేరర్స్ ఇతర పోస్టుల్లో లెటర్స్ ఇవ్వొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, వరదల నేపథ్యంలో ప్రభుత్వం యంత్రాంగం మొత్తం వరద సహాయక చర్యల్లో ఉండడంతో ఇప్పుడు మరోసారి ఉద్యోగుల బదిలీల గడువును ప్రభుత్వం పొడిగించినట్టుగా సమాచారం.



ఘాట్ రోడ్‌లో కారుపై పడిన కంటైనర్

# భాకరాపేట ఘాట్‌లో ఘోర ప్రమాదం కారుపై పడిన కంటైనర్

### ముగ్గురు దుర్మరణం

### మరొకరి పరిస్థితి విషమం

**చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రక్తదాహం తీరని రహదారిపై ఛిద్రమైన దేహాలు చూపరులను భీతావహులను చేస్తూ భాకరాపేట ఘాట్ రోడ్డులో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి భాకరాపేట ఘాట్ రోడ్డుపై మలుపు వద్ద అదుపు తప్పిన కంటైనర్ ఎదురుగా వస్తున్న కారుపైపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మునివెంకటరెడ్డి, రమేష్‌మూర్తి, సహా మరొకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తేజేష్ కుమార్‌ను విషమ పరిస్థితుల్లో తిరుపతి రుయాకు తరలించారు. ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు వివరాలమేరకు..కలకడ నుండి చెన్నైకి టమోట లోడ్‌తో వస్తున్న కంటై >>2

# వరద నష్టంపై అమిత్‌షాకు నివేదిక



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నివేదికను అందిస్తున్న మంత్రి శివరాజ్ చౌహాన్

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణను అతలాకుతలం చేసిన వర్షాలు, వరదల ప్రభావం గురించి కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నివేదిక సమర్పించారు.

ఈ విషయాన్ని ఆయన తన ఎక్స్ ఖాతాలో లో వెల్లడించారు. రెండు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన జరిగిన నష్టంపై హోంమంత్రికి ప్రాథమిక నివేదికి అందించినట్లు తెలిపారు.ఏపీలో వరద నష్టం జరిగిన ప్రాంతాల్లో శివరాజ్ చౌహాన్ పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేసారు.

క్షేత్రస్థాయిలో వరద కారణంగా కలిగిన దుస్థితిని గమనించారు.విజయవాడ కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సీఎం చంద్రబాబుతో కలిసి సమావేశమయ్యారు.

అధికారుల నుంచి ఆయన పలు అంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు. వరదల స్థితిపై నివేదికను రూపొందించి, వెంటనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి రాష్ట్రానికి తగిన పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



మంత్రి సంధ్యారాణి

# మంత్రి సంధ్యారాణికి తప్పిన ప్రమాదం

### పోలీసు సిబ్బందికి గాయాలు

### కాన్వాయ్‌ని ఢీకొన్న వాహనం

**రామభద్రపురం (ఉమ్మడి విజయనగరం జిల్లా) సెప్టెంబరు12 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి ప్రమాదం తప్పింది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. కానీ ఈ రోడ్డు ప్రమాదంలో ఆమె కాన్వాయ్‌లోని పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో ఉన్న పోలీసు సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈఘటనకు సంబంధించిన >>2



ప్రమాదానికి గురైన ఎస్కార్ట్ వాహనం

# 5.64 లక్షల ఎకరాల్లో భారీగా పంటనష్టం


### తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న మాగాణి పైర్లు

### రూ. 1244 కోట్లమేర నష్ట పోయిన రైతులు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీవర్షాలు కారణంగా ఏపీలో భారీ నష్టం వాటిల్లింది.అంచనాలకు మించి ఈ నష్టం ఉంది.మాగాణి పైర్లు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. 19 జిల్లాల్లోని 5.64 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఒక్క వ్యవసాయ శాఖ పరిధిలోనే 5.33 లక్షల టన్నుల ఉత్పత్తికి నష్టం కలిగింది. సుమారు 3 లక్షల మంది రైతులు రూ. 1244 కోట్ల మేరకునష్టపోయారు. మత్స్యశాఖ పరిధిలో 9 జిల్లాల్లో చేపల చెరువులు ,పడవలు వలలు తదితర రూపంలో మత్స్యకారులకు నష్టం జరిగింది. రూ.142 కోట్ల ఉత్పత్తిని రైతులు నష్టపోయారని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రాష్ట్ర విపత్తు నిబంధనలు ప్రకారం రూ.390 కోట్ల పెట్టుబడి రాయితీ ఇవ్వాల్సి ఉంటుందని నివేదిక రూపొందించారు. వ్యవసాయ ఉద్యాన, మత్స్య శాఖల పరిధిలో మొత్తం పంట నష్టం రూ.1600 కోట్ల వరకు ఉంటుందని అంచనా. సీఎం చంద్రబాబు రైతులను ఆదుకునేందుకు మరింత సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పెట్టుబడి సాయం మరింత అధికంగా చెల్లించే అవకాశం ఉంది. అధికారులు, సిబ్బంది ప్రస్తుతం పంట నష్టం అంచనాల్లో నిమగ్నమయ్యారు. వరి , మిరప, పసుపు, పత్తి తదితర పంటలకు నిబంధనల ప్రకారం హెక్టారుకు రూ.17వేలు ఇవ్వాలి. రూ.25వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. అంటే ఎకరానికి రూ.10వేల వరకు అందుతుంది.

13-9pg2exHMNWJQE.qxd:13-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1






గురువారం న్యూఢిల్లీలో జరిగిన పౌర విమానయాన సదస్సులో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

# ప్రత్యేక యాప్ ద్వారా పెట్టుబడి సాయం

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వరి రైతులకు ఎకరాకు 10 వేల చొప్పున సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆయన వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, డైరెక్టర్ ఢిల్లీరావు ఉద్యానశాఖ కమిషనర్ శ్రీనివాసులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు సాయం అందించే కమిషనర్ శ్రీనివాసులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు సాయం అందించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. రైతుకు జరిగిన నష్టాన్ని యాప్‌లో నమోదు చేసి సామాజిక తనిఖీ నిర్వహించిన తర్వాత పెట్టుబడి సాయం చెల్లిస్తామని వివరించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు రూ.390 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనాల రూపొందించామని అధికారులు మంత్రికి వివరించారు. రైతులకు పంట నష్టాన్ని వెంటనే అందిస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పంట నష్టం అంచనా విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏఒక్కరైతుకు అన్యాయం జరుగకూడదన్నారు.

# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర సహాయక బృందం

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నగంరలోని ప్రకాశం బ్యారేజీని కేంద్ర సహాయకబృందం సందర్శించింది. బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు వారికి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఇఎన్‌సీ వెంకటేశ్వర్లు కేంద్రబృందానికి అందజేశారు. ఈ నెల 1న రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కు వరద వచ్చిందని తెలిపారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పరిస్థితి ముంపునకు సంబంధించిన వివరాలను కేంద్ర బృందం దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

# ఎంఎస్ఎంఇ పార్కులు

>> ఎంఇ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం ఆదేశించారు. నిర్ధేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే ఆటోమేటిక్‌గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలని వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉందని దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లష్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఇకి క్రెడిట్ గ్యారెంటీకి రూ.100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా, వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్ ఆక్వా కల్చర్ ఉత్పత్తులకు ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సీఎంఅన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సీఎం అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని వాటిని ప్రోత్సహించాలని సీఎం అన్నారు. ఆయాప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప , పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రుల, అధికారులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బోట్ల వెలికితీత పనులు

## - మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన బోట్లను వెలికి తీసే పనుల ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పడవ తొలగింపు పనులను ఆయన గురువారం పరిశీలించారు. డైవింగ్ టీమ్ నది లోపలకెళ్లి నిరంతరం బోటును కోస్తున్నారని చెప్పారు. పడవ దృఢంగా ఉండటం వల్ల కోత ఆలస్యమవుతోందని తెలిపారు. ఇప్పటివరకు ఒక బోటును 70శాతం మేర కోశారని పేర్కొన్నారు. మరో 10 మీటర్ల వరకు కోయల్సి ఉందని చెప్పారు. అది రెండు బాగాలయ్యాక బయటకు తరలించే పనులు ప్రారంభిస్తామని వివరించారు. కచ్చులూరులో గోదాట్లో మునిగిన బోటును తొలగించిన అబ్బులను రప్పిస్తున్నామన్నారు. కాసేపట్లో అబ్బులు టీమ్ వచ్చి బోట్లను బయటకు తీసే పని ప్రారంభిస్తుందని నిమ్మల రామానాయుడు చెప్పారు.



గురువారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులను జ్ఞాపికతో సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# సిఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతిరెడ్డి సిఎం చంద్రబాబును గురువారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సచివాలయంలోని సిఎం చంద్రబాబు కార్యాలయంలో ఉత్తమ కుమార్‌రెడ్డి ఆయన సతీమణి చంద్రబాబును కలుసుకున్నారు. వారిని సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు అడుగులు వేయాలని చంద్రబాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడినట్లు సమాచారం. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు వరదల వల్ల కలిగిన నష్టంపైన ఉభయులు మధ్య ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

# ఏచూరి ఇక లేరు

>> తల్లి కల్పకం ఏచూరి, తండ్రి ఆర్టీసిలో ఇంజనీర్‌గా పనిచేయగా.. తల్లి ప్రభుత్వ ఉద్యోగిగా చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మోహన్ కందా ఐఎఎస్ సీతారాం ఏచూరి మేనమామ. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే కొనసాగింది. హైదరాబాద్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్‌ను పూర్తి చేశారు ఏచూరి, అనంతరం 1970 ఢిల్లీ వెళ్లి అక్కడి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో చేరి.. సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో జాతీయస్థాయిలో ర్యాంకర్‌గా నిలిచారు.

ఆ తరువాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో అర్థశాస్త్రంలో బిఎను పూర్తి చేసిన ఏచూరి .. అక్కడి నుంచి ఎంఏ చదవడానికి జేఎన్‌యూలో చేరారు. పీహెచ్‌డీలో చేరినప్పటికీ ఎమర్జెన్సీ సమయంలో అతను అరెస్టు కావడంతో.. పీహెచ్‌డీని పూర్తి చేయలేకపోయారు సీతారాం ఏచూరి.

**1974లో ఎస్ఎఫ్ఐలో చేరిక**

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)లో 1974లో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1975లో జేఎన్‌యూలో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో విజయం సాధించారు.

వరసుగా మూడుసార్లు జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ సమయంలోనే సిపిఎం పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితుడైన ఏచూరి సీపీఎం పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు.

ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ అధ్యక్షుడిగా ఆ తరువాత జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సీపీఎంలో కొనసాగుతున్న సీతారం ఏచూరి 1984లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 8 సంవత్సరాల తరువాత 1992లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ జాతీయ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరణించే వరకు ఆయన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2005 నుంచి 17 వరకు 12 సంవత్సరాలపాటు అంటే రెండు దఫాలు పశ్చిమబెంగాల్ నుంచి రాజ్యసభ్యుడిగా కొనసాగారు.

**ఏచూరి కుటుంబం..**

సీతారాం ఏచూరి మొదటి భార్య వీణా మంజుదార్ కూతరు ఇంద్రాణి మంజుదార్. వారికి ఇద్దరు సంతానం. ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు ఆశిష్ 2021లో కొవిడ్‌తో మరణించాడు. రెండో భార్య సీమా చిస్తి. గతంలో ఆమె బిబిసి హిందీ ఢిల్లీ ఎడిటర్‌గా పనిచేశారు. కుమార్తె ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా.. ఒక కుమారుడు జర్నలిస్టుగా కొనసాగుతున్నారు.

**ప్రజా సమస్యలే ఏజెండాగా..**

పుట్టిన సామాజికవర్గానికి కాకుండా తాను నమ్ముకున్న శ్రామిక వర్గానికి నిత్య అండగా నిలబడ్డారు సీతారాం ఏచూరి. ఎప్పుడు పేద ప్రజల తరపునే ఉంటూ .. తన జీవిత కాలం పేదల సమస్యల పరిష్కారానికి అంకితమిచ్చారు. ప్రజా సమస్యలతోపాటు.. ఇతర అంశాలపై పార్లమెంట్‌లోనూ తన గళం విప్పారు సీతారాం ఏచూరి.

2005 నుంచి 2017 వరకు 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం హయాంలో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్(సీఎంపీ)ని రూపొందించడంలో ఏచూరి మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరంతో కలిసి కీలకంగా వ్యవహరించారు. ఈ సమయంలో ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది.

ఆ తరువాత 2004లో యునైటెడ్ ప్రొగ్రెసీవ్ అలయన్స్(యూపీఏ) సంకీర్ణ ప్రభుత్వం నిర్మాణంలోనూ సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారు. సీతారాం ఏచూరి 8 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు.

**ఏయిమ్స్‌కి ఏచూరి పార్థీవ దేహం..**

సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థీవ దేహాన్ని ఈ నెల 14న పార్టీ జాతీయ కార్యాలయం ఏకే గోపాలన్ భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. ఉదయం 11 గంగటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం ఏచూరి కోరిక మేరకు ఆయన భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం ఏయిమ్స్‌కి అప్పగించనున్నారు.

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణంతో పార్టీ వారం రోజులపాటు సంతాప దినాలుగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వారం రోజులపాటు సంతాప సూచకంగా పార్టీ ఆఫీసుల్లో ఎర్ర జెండానను అవనతం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

# జాతీయ విపత్తు

>> రాలేదన్నారు. బ్యారేజీ సామర్ధ్యం గరిష్టంగా 11,90 లక్షల కూసెక్కులు అన్నారు. మొన్నటి వరదలకు11,43 లక్షల కూసెక్కుల వరద వచ్చిందన్నారు. ఇదే ఇప్పటి వరకు రికార్డు అన్నారు. నదికి ఒక వేళ 14లక్షల క్యూసెక్కుల వస్తే పరిస్థితి ఏమిటనేది ఆలోచించాలన్నారు. రోడ్లు ,ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతింది. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. సర్వం కొల్పోయి తీరని నష్టంలో ఉన్న రైతులను ఆదుకునేందుకు మంచి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. అంతే కాకుండా ఇళ్ల దెబ్బతిని, గృహ వస్తువులు, విద్యుత్తు సదుపాయం కొల్పోయిన సామాన్య, మధ్యతరగతి వారిని ఆదుకోవాలన్నారు. ఎంతో కష్టపడి ప్రజలకు వరద సహాయక చర్యలు అందించామన్నారు. మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు అని లేదు, చిన్న ఉద్యోగి, ఐఎస్, ఐపిఎస్ అధికారి అనిలేదు, మాతోపాటు వరద సహయక చర్యల్లో నిద్రాహరాలు మాని పాల్గొన్నారు. అందుకే ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని నమ్ముతున్నారన్నారు. మీరు క్షేత్రస్ధాయిలో పరిస్దితులను స్వయంగా చూసారు. మా పరిస్దితిని కేంద్రానికి వివరించండి. రాష్ట్రానికి అండగా నిలవండంటూ సిఎం చంద్రబాబు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 13-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
దశమి రా.10.30
పూర్వాషాఢ రా.9.35
వర్జ్యం : ఉ.7.21-8.56
దు.ఉ.8.31-9.20 (2) మ.12.37-1.26
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

**వృశ్చికం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి-వ్యాపారాలలో లాభాలుపొందుతారు.

**కుంభం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

# కారుపై పడిన కంటైనర్

>> నర్, తిరుపతి నుండి చిక్‌బళ్ళాపూర్ వెళుతున్న కారు భాకరాపేట ఘాట్‌పై ఎదురెదురుగా వస్తుండగా కంటైనర్ అదుపుతప్పి కారుపై ఒరిగిపోయింది. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్పీ హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని రెండు క్రేన్‌ల సహాయంతో కంటైనర్‌ను తొలగించారు. కారులో నలుగురు ప్రయాణికుల్లో ముగ్గురు దుర్మరణం చెందగా, ఒకరు కారులో చిక్కుకుని వున్నాడు. అతడిని అతి కష్టంమీద వెలికితీసి చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. కంటైనర్ డ్రైవర్ తీవ్రగాయాలతో బయటపడగా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో రోడ్డుకు రెండు వైపులా సుమారు 5 కిలోమీటర్లు మేరకు ట్రాఫిక్ స్థంభించింది.

ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డిఎస్పీ నరశింగప్ప, సిఐలు సుబ్బరామిరెడ్డి, ఇమ్రాన్ భాషా, తమ సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి సంధ్యారాణికి తప్పిన ప్రమాదం

>> వివరాలు ఇలా ఉన్నాయి. సాలూరులో నివాసం ఉంటున్న మంత్రి సంధ్యారాణి గురువారం ఉదయం మెంటాడ మండలంలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు తన కాన్వాయ్‌తో బయలుదేరారు. రామభద్రపురం మండలం బూసాయివలస గ్రామం వద్దకు చేరే సరికి ఒక ఐచర్ వాహనం ఆకస్మికంగా ప్రధాన రహదారి మీదకు వచ్చి, మంత్రి ఎస్కార్ట్‌గా వెళుతున్న పోలీసు వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎస్కార్ట్ వాహనంలో ఉన్న ఐదుగురు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన మంత్రి సంధ్యారాణి గాయపడిన పోలీసులను మెరుగైన చికిత్స కోసం విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్యం అందేవరకూ, వారంతా క్షేమంగా ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు ధృవీకరించేంత వరకూ ఆమె ఆస్పత్రిలోనే ఉన్నారు. కాగా అదృష్టవశాత్తూ గాయపడిన పోలీసు సిబ్బంది ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రోడ్డు ప్రమాదంలో పోలీసు సిబ్బంది గాయపడ్డారని తెలుసుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులైన పోలీసు సిబ్బందిని పరామర్శించారు. గాయపడిన పోలీసుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మరింత మెరుగైన చికిత్స అందించాలని కోరారు. గాయపడిన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులతో ఎస్పీ జిందల్ మాట్లాడి ఆందోళన చెందవద్దని, అవసరమైతే మరింత మెరుగైన వైద్య సహాయాన్ని అందిస్తామని ధైర్యం చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 180576
2nd Prize Rs.7000/- 15983
3rd Prize Rs.3500/-
18665 31452 62238 71933 74573
75484 75639 89225 90928 91527
4th Prize Rs.200/-
1087 1266 2696 3305 4068
6744 7349 8229 9094 9704
5th Prize Rs.100/-
0504 4547 4635 4832 6017
6049 6768 7377 8204 9993
6th Prize Rs.50/-
0168 1740 4092 6267 7562 8971
0444 1758 4153 6285 7566 9031
0585 2073 4361 6383 7596 9206
0597 2366 4790 6441 7688 9236
0628 2369 4987 6446 7731 9338
0639 2513 5039 6463 7817 9402
0763 2515 5147 6464 7922 9413
0810 2520 5178 6611 7944 9477
0837 2655 5194 6800 8143 9498
0906 2846 5203 6865 8200 9504
0931 3587 5264 6875 8254 9607
1177 3595 5339 6903 8281 9737
1359 3635 5474 7053 8435 9763
1382 3679 5738 7185 8503 9916
1532 3785 5870 7223 8561 9932
1552 3817 5905 7336 8714
1701 3978 6146 7387 8919

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 852628
2nd Prize Rs.7000/- 61861
3rd Prize Rs.3500/-
14749 19562 29483 45959 56294
57195 59985 63673 74782 85477
4th Prize Rs.200/-
0368 0724 0837 0959 1623
5584 6589 8881 9541 9855
5th Prize Rs.100/-
3185 4443 4871 5445 6465
7611 8655 8953 9177 9727
6th Prize Rs.50/-
0004 1409 3588 5336 7149 8285
0060 1525 3620 5345 7165 8329
0074 1578 3676 5389 7237 8348
0128 1737 3719 5522 7266 8355
0150 1969 3720 5710 7287 8392
0231 2062 3821 5836 7386 8731
0277 2336 4149 5927 7487 9022
0295 2386 4185 6002 7491 9059
0511 2444 4348 6084 7550 9088
0523 2448 4418 6269 7555 9119
0621 2509 4523 6407 7648 9324
0696 2753 4532 6697 7666 9549
1056 2766 4541 6812 7887 9691
1207 2832 4704 6887 7958 9904
1251 2890 4837 6944 8005 9963
1257 3013 5086 6988 8031
1292 3576 5176 7112 8213

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 671146
2nd Prize Rs.7000/- 52703
3rd Prize Rs.3500/-
02324 09626 13413 17750 33157
33750 47403 54506 70660 77315
4th Prize Rs.200/-
0588 1851 2641 3323 3958
4085 7688 8009 8308 9963
5th Prize Rs.100/-
0087 1081 1223 4751 5094
6469 7083 7578 7824 9479
6th Prize Rs.50/-
0180 1766 3831 5803 7364 8993
0221 1800 3844 6318 7534 9009
0247 1995 3860 6355 7547 9020
0307 2392 3996 6413 7551 9039
0419 2579 4078 6563 7562 9059
0662 2590 4209 6631 7579 9161
0745 2671 4215 6765 7779 9186
0997 2753 4342 6792 8062 9199
0999 2755 4463 6817 8142 9385
1030 2821 4504 6840 8202 9401
1071 3125 4629 6880 8208 9564
1085 3145 5177 7066 8263 9574
1335 3301 5290 7070 8340 9745
1399 3374 5407 7182 8640 9773
1446 3429 5470 7267 8900 9981
1602 3440 5545 7281 8928
1729 3674 5663 7328 8933

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 777256
2nd Prize Rs.7000/- 60339
3rd Prize Rs.3500/-
45369 60646 60725 64375 68430
71226 88221 89474 89837 92534
4th Prize Rs.200/-
0627 2261 3300 5197 5968
6761 8041 8675 8842 9859
5th Prize Rs.100/-
0249 0296 0635 1822 1943
4071 4852 6742 6803 7274
6th Prize Rs.50/-
0032 1254 3398 5341 7317 8272
0109 1287 3400 5539 7378 8276
0248 1398 3408 5542 7399 8426
0574 1445 3503 5853 7419 8471
0601 1730 3521 6008 7540 8508
0656 1872 3524 6131 7580 8612
0746 2338 3664 6256 7624 8690
0765 2372 3707 6436 7644 8878
0860 2462 4115 6522 7734 8937
0902 2593 4160 6542 7752 9216
0917 2600 4392 6607 7763 9381
0970 2700 4674 6709 7815 9534
1067 2799 4683 6858 7927 9577
1090 2849 4765 7166 7982 9824
1119 2859 4904 7170 8051 9931
1184 3120 5115 7179 8160
1200 3385 5211 7202 8166

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 451966
2nd Prize Rs.7000/- 76457
3rd Prize Rs.3500/-
00630 00960 05794 21094 23930
71519 80923 88354 94602 99004
4th Prize Rs.200/-
0369 1259 1369 2545 2811
3449 4806 5892 8189 8573
5th Prize Rs.100/-
0809 0860 3547 4453 4536
6983 7351 7642 8152 9818
6th Prize Rs.50/-
0010 1958 4422 5300 6688 8436
0199 2193 4493 5447 6829 8523
0204 2335 4494 5593 6936 8665
0470 2820 4592 5735 7259 8744
0478 2863 4612 5838 7300 8817
0539 2984 4722 5883 7589 8860
0771 3090 4793 5988 7625 8871
0943 3118 4851 6055 7630 8949
1029 3332 4885 6138 7792 9361
1046 3334 4887 6153 7798 9378
1172 3506 4902 6166 7864 9438
1185 3534 4911 6192 7880 9462
1502 3573 4946 6219 8125 9635
1514 3699 5033 6493 8228 9640
1622 4087 5055 6613 8250 9877
1647 4127 5108 6619 8254
1767 4369 5157 6637 8421

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 438973
2nd Prize Rs.7000/- 60684
3rd Prize Rs.3500/-
02644 02848 03852 16290 29136
29552 38968 45966 53646 92485
4th Prize Rs.200/-
1867 2390 3244 5280 5551
6546 6621 8498 8582 9183
5th Prize Rs.100/-
0567 0786 0907 1537 4297
5002 5567 6937 8402 8694
6th Prize Rs.50/-
0359 1878 3150 5353 7079 8663
0438 1879 3194 5367 7110 8754
0459 1943 3337 5394 7132 8758
0498 2014 3342 5440 7176 8875
0570 2095 3399 5611 7185 8942
0593 2146 3488 6008 7209 9027
0725 2147 3664 6057 7523 9122
0972 2358 3760 6329 7662 9135
0987 2387 3809 6566 7708 9252
0992 2458 4127 6579 7741 9349
1065 2486 4372 6588 7857 9408
1145 2803 4704 6604 7924 9460
1298 2839 4855 6891 7996 9474
1536 2869 4920 6924 8136 9527
1605 2897 5079 7015 8186 9550
1681 2913 5278 7023 8465
1769 3092 5295 7046 8640

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 127415
2nd Prize Rs.7000/- 49449
3rd Prize Rs.3500/-
02263 18952 26845 28195 30234
35949 48449 50150 67139 97841
4th Prize Rs.200/-
0991 2887 3544 5532 5888
6427 6515 6536 8159 8180
5th Prize Rs.100/-
0316 2205 3033 4789 7255
8111 8173 8240 8791 9364
6th Prize Rs.50/-
0005 2331 3744 5735 6871 8416
0036 2411 3797 5790 6982 8792
0093 2490 3982 5890 6983 8818
0658 2520 4003 5924 7159 8883
0702 2867 4129 6013 7170 9091
0732 3122 4202 6061 7198 9126
1164 3126 4510 6306 7247 9249
1263 3170 4735 6378 7297 9314
1337 3179 4893 6468 7316 9383
1530 3231 4971 6483 7537 9437
1634 3275 5176 6555 7759 9542
1689 3315 5322 6563 7978 9569
1747 3321 5539 6584 8060 9625
1868 3342 5546 6656 8118 9659
1931 3505 5614 6672 8132 9720
2027 3592 5677 6777 8142
2081 3741 5690 6836 8385

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 858160
2nd Prize Rs.7000/- 05721
3rd Prize Rs.3500/-
02985 07559 12961 30835 32275
33216 40268 65083 83427 97840
4th Prize Rs.200/-
0303 0398 0494 1337 2026
2028 3054 3293 4000 9851
5th Prize Rs.100/-
0465 2771 3283 6526 6555
6784 8179 8614 8845 9016
6th Prize Rs.50/-
0622 2301 4241 5676 7653 9066
0669 2318 4315 5901 7774 9086
0673 2397 4401 6186 7846 9129
0930 2567 4408 6207 7938 9340
1175 2788 4624 6379 8114 9346
1312 2861 4636 6596 8231 9399
1348 2986 4780 6645 8246 9433
1435 3026 4811 6708 8350 9454
1570 3212 4833 6744 8390 9473
1669 3269 4866 6959 8474 9590
1740 3356 4876 6995 8515 9603
1813 3545 5224 7033 8758 9604
1856 3550 5288 7242 8778 9640
1884 3635 5396 7286 8810 9732
1954 3675 5473 7311 8873 9952
2005 3844 5516 7382 8926
2266 4031 5593 7446 8932

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 927804
2nd Prize Rs.7000/- 80030
3rd Prize Rs.3500/-
04852 08530 08602 21166 40829
43869 46349 47104 72707 81288
4th Prize Rs.200/-
0130 1344 3499 5316 5529
6041 6347 6616 8553 8971
5th Prize Rs.100/-
0698 0941 2346 4459 4492
5158 7684 7796 8317 9854
6th Prize Rs.50/-
0044 1722 3825 5302 7453 9059
0078 2190 3834 5468 7599 9073
0142 2193 4228 5535 7696 9161
0176 2337 4244 5563 7717 9240
0313 2405 4326 5805 7865 9300
0315 2595 4404 5891 8001 9329
0525 2718 4514 5918 8112 9394
0583 2812 4554 6247 8259 9633
0595 2957 4590 6274 8408 9667
0695 3008 4676 6557 8606 9721
0715 3281 4681 6803 8617 9858
0812 3312 4708 6838 8728 9859
1114 3331 4777 7140 8737 9871
1168 3364 4808 7152 8805 9899
1289 3470 4934 7173 8907 9977
1615 3504 5000 7232 8966
1634 3738 5070 7335 9004

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 886321
2nd Prize Rs.7000/- 56044
3rd Prize Rs.3500/-
15967 18220 47166 57619 59642
79300 81581 84972 87211 95790
4th Prize Rs.200/-
1107 1617 1803 2095 3695
4590 4845 8254 8291 9288
5th Prize Rs.100/-
0603 2158 3117 3479 5785
5890 6130 6605 9158 9575
6th Prize Rs.50/-
0004 1345 2107 4128 6106 7641
0248 1388 2244 4441 6352 7782
0342 1389 2375 4469 6440 7852
0346 1532 2381 4533 6462 8230
0484 1615 2385 4732 6492 8233
0511 1616 2724 4736 6502 8310
0550 1623 2875 4857 6599 8338
0702 1693 3045 4990 6643 8400
0775 1698 3113 5271 6680 8537
0843 1779 3367 5305 6683 8875
0857 1793 3502 5308 6773 8960
0990 1859 3561 5575 6884 9233
1056 1898 3562 5730 6914 9620
1098 1899 3710 5779 7052 9964
1162 2032 3776 5780 7328 9991
1227 2084 3862 5873 7607
1236 2096 3983 5924 7621

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 281950
2nd Prize Rs.7000/- 57474
3rd Prize Rs.3500/-
13184 24336 35168 46321 46800
68297 79347 79758 81216 92901
4th Prize Rs.200/-
0753 1738 2650 3528 4082
4760 5384 6008 6558 7553
5th Prize Rs.100/-
0181 2481 2829 6175 6194
6423 6761 7561 7712 7912
6th Prize Rs.50/-
0047 2204 3609 4889 7128 8408
0050 2327 3610 4999 7180 8467
0110 2427 3813 5011 7299 8473
0204 2450 3913 5020 7460 8618
0233 2497 3956 5022 7542 8687
0296 2766 3980 5166 7722 8841
0440 2889 4109 5389 7746 9104
0509 2902 4244 5421 7747 9159
0556 3008 4562 5693 7763 9225
0608 3118 4595 5719 7802 9498
0840 3205 4603 5784 7824 9684
1150 3234 4610 6161 7852 9808
1276 3303 4615 6220 7873 9811
1279 3332 4664 6502 8048 9857
1327 3404 4707 6662 8215 9944
1965 3465 4829 6925 8361
2060 3535 4862 7032 8365

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 178695
2nd Prize Rs.7000/- 91788
3rd Prize Rs.3500/-
12300 23358 34446 45309 56334
56717 67738 78947 89882 91352
4th Prize Rs.200/-
0897 0899 1396 2433 3298
5515 5662 8009 8779 9926
5th Prize Rs.100/-
1327 1342 3183 3406 4037
4736 5089 5443 7273 9229
6th Prize Rs.50/-
0177 1511 3767 5073 6849 8089
0185 1542 3853 5082 6898 8250
0291 1657 3875 5450 6900 8253
0339 1745 3948 5499 6994 8275
0378 1777 3978 5527 7017 8327
0687 1860 4011 5542 7023 8352
0716 2086 4139 5689 7107 8608
0764 2332 4317 5766 7175 8865
0959 2428 4344 6012 7202 8924
1148 2527 4376 6041 7249 9032
1255 2572 4399 6288 7361 9109
1260 2754 4450 6324 7519 9423
1309 2755 4657 6399 7622 9628
1330 2827 4704 6600 7750 9787
1398 2939 4757 6626 7829 9916
1429 3018 4785 6834 7845
1449 3707 5062 6847 8039

13-9Pg3exHMNWJQE.qxd:13-9Pg3exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



# సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎస్ఆర్ఎం విద్యార్థి



**మంగళగిరి,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో బిఏ చదువుతున్న విద్యార్థి వి.హిమతేజ సౌత్ ఆసియన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2024 పోటీలకు ఎంపి కయ్యాడు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రు స్టేడియంలో సెప్టెంబర్ 12నుంచి ఈ పోటీలు జరుగుతాయన్నారు. భారత్ తరుపున ఎంపికైన రన్నర్స్ లో హిమతేజ ఒకరు కావడం విశేషం, 4ఇంటు 400మీటర్ల రన్నింగ్ విభాగంలో హిమతేజ ప్రతిభను కనబరిచి సౌత్ ఆసియన్ పోటీలకు ఎంపికయ్యాడు. సుమారు పదికి పైగా దేశాల క్రీడాకారులు పాల్గొంటున్న పోటీలకు హిమతేజ ఎంపిక కావడం హార్షణీయమని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ ధీరజ్ పేర్కొన్నారు.



# జివిఎంసిలోకి 64పంచాయితీలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** భీమిలి నియోజకవర్గం లోని 64పంచాయితీలు గల ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాలు జీవీఎంసీలో విలీనానికి ప్రతిపాధించిట్లు భీమలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జీవీఎంసీ లో విలీనానికి ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గం మంతా జీవీఎంసీ పరిధిలోకి రానుందని వెల్లడించారు గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం మండలంలోని 26, పద్మనాభం మండలంలో 22, భీమిలి రూరల్ 16పంచాయితీలు జీవీఎంసీ లో కలపడంపై ఆయా ప్రాంతాల నాయకులు ప్రజా ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయపాలు కూడా తీసుకున్నానని వివరించారు. విలీనానికి వీరందరూ మద్దతు ప్రకటించిన తర్వాతే మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణకు లేఖ రాశనని చెప్పారు. 1.25లక్షల ఓటుర్లు , 2లక్షల జనాభా గల ఈ ప్రాంతాలు విలీనం తర్వాత పదేళ్లపాటు పన్నులు పెరగకుండా మినహాయింపు తీసుకుంటామని ప్రకటించారు 2017లో తమ ప్రభుత్వ హాయంలోనే కాపులుప్పాడ , చేపలుప్పాడ, తదితర పంచాయితీల విలీనమై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. మధురవాడ, భీమిలి పట్టణ ప్రాంతాలు జీవీఎంసీ లో ఉండగా వీటి మధ్యలో ఉన్న ప్రాంతాలు పంచాయితీలలోఉండడం వల్ల పాలనాపరమైన

## - ఎయిర్‌పోర్టు పనులతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన మొదలుకావాలి : భీమిలి ఎమ్మెల్యే గంటా గంటా శ్రీనివాసరావు

ఇబ్బందులు రాకుండా విలీన ప్రతిపాదన చేశామన్నారు. విలీనం తర్వాత ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పదకం పనులు మరో ఏడాదిన్నర చేసుకునే అవకాశముందని పేర్కొన్నారు. 2026 మార్చి నాటికి ప్రారంభమయ్యే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు తగ్గ మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు సమాంతరంగా ఎలివేటెడ్ కారిడార్ల, ఫ్లయ్ ఓంర్ బ్రిడ్జిలు మెట్రో పనుల ప్రణాళిక కూడా రూపొందించాలని చెప్పారు. అభివృద్ధిలో భాగంగానే భీమిలి మెయిన్‌రోడ్డు బీచ్ రోడ్డు లక్ష్మీనరసింహా స్వామి ఆలయం రోడ్డులను విస్తరిస్తున్నామని తెలిపారు. వరదల్లో ప్రజలను ఆదుకోకపోగా, సహాయక చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వంపై విషం చిముమ్మతున్న వైసీపీపై బ్యాన్ విధించాలని గంటా డిమాండ్ చేశారు జగన్ ఆరోపించిన మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ పదం మొదటిసారి వింటున్నానని ప్రకృతి విలయాలు వ్యక్తుల వల్ల ఎలా నియంత్రించగలరని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబునాయుడ ఇంటిని కాపాడుకోవడానికి వరద నిటిని మళ్లించడం వల్ల విజయవాడకు వరదలు వచ్చాయనడం బుడమేరు వాగును నదిగా ప్రస్తావించిన జగన్మోహన్‌రెడ్డి అవగాహన మీద అనుమానం వస్తుందని తెలిపారు. వేలాదిమంది ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోకుండా జైల్లో ఉన్న అనుచరుడిని పరామర్శించడాన్ని ఏరకంగా చూడాలని నిలదీశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కష్టార్జితం నుంచి 6కోట్ల విరాళం ప్రకటిస్తే రూ.లక్షకోట్లున్న జగన్ రూ.కోటి రూపాయలు మాత్రమే ప్రనకటించారని నాయకుల మధ్య తేడాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు.

సినిమా ఇమేజ్ గల పవన్‌కళ్యాణ్ పాల్గొంటే వరద సహాయ కార్యక్రమాల్లో తొక్కిసలాట జరిగే అవకాశం ఉందనే వరద ఏర్పాట్లను పరోక్షంగా పర్యవేక్షించారని దాన్ని కూడా రాజకీయం చేసిన కుసంస్కారి జగన్ అని దుయ్యబట్టారు. ప్రకృతి విపత్తు నుంచి ప్రజలను త్వరితగతిన తేరుకునేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచానికే రోల్ మోడల్ గా నిలిచారని గంటా శ్రీనివాస్ ప్రశంసించారు.




# అటవీ సిబ్బంది త్యాగాలు మరువలేనివి

## :ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అడవుల్లో ఉన్న అమూల్యమైన శ్రీగంధం, ఎర్రచందనం లాంటి వృక్షజాతులు, వన్యప్రాణుల్ని కాపాడటంలో అటవీ సిబ్బంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కొనియాడారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి సేవల్ని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రానికి 37,421 చ.కి.మీ. సుసంపన్నమైన అటవీ సంపద ఉంది. అంకితభావంతో ఆ వనరుల్ని సంరక్షించే క్రమంలో మా ధైర్య వంతులైన సిబ్బంది కొందరు ప్రాణత్యాగాలు చేశారు. వారి ధైర్యం, నిబద్ధత మనందరికీ ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుంది అని పవన్ కళ్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏలేరు వరద ఉద్ధృతి ముంపు ప్రాంతాల్లో పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆరా తీశారు.

# సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి


## మంత్రి కొలుసు పార్థసారథి

**సచివాలయం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా సమాచార పౌరసంబంధాల శాఖలో పనిచేసే అధికారులు, ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని మరింత వృత్తి నైపుణ్యాన్ని పెంపొ ఒదించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సమాచార శాఖ క్షేత్రాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాచార శాఖ అంటే ప్రభుత్వానికి కళ్ళు, చెవులు, వంటివని ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించుటలో ఈ శాఖ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఆయా రంగాలకు చెందిన నిపుణులతో ఉద్యోగులకు తగిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి పార్థసారధి సూచించారు. ప్రస్తుతం సమాచార శాఖ అమలు చేస్తున్న ప్రత్యేక వెబ్ సైట్‌ను మరింత సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని సకాలంలో ప్రజలకు చేరవేసేందుకు కృషిచేయాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రత్యేక డేటా బ్యాంకును ఏర్పాటు చేసుకునేందుకు తగిన మెకానీజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకై ఒక ప్రత్యేకాధికారిని ఏరాప్టు చేసుకోవాలని మంత్రి పార్థసారధి చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన విజయగాధలను మీడియాలో ప్రచురిత మయ్యేలా చూడాలన్నారు. అనంతరం జర్నలిస్టుల ఆరోగ్య పథకం, అక్రిడేషన్ ఇతర అజెండా అంశాలపై చర్చించారు. వివిధ ఖాళీల భర్తీ, వాహనాలు సమకూర్చడం వంటి ఇతర వ్యవస్థాపరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని దానిపై ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారధి చెప్పారు. సమావేశంలో సమాచార పౌరసంబందాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అక్టోబర్ 31లోగా నూతన అక్రిడేషణ్ విధానాన్ని రూపొందిస్తామన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకంలో కొన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లాల వారీగా ఖాళీలు, సమకూర్చాల్సిన వాహనాలు, ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో సమాచార సంయుక్త సంచాలకులు, ముఖ్య సమాచార ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, రీజనల్ ఇన్ఫ్రేమ్షన్ ఇంజనీర్లు, ఏడీలు, డిఐ పిఆర్ఓ పాల్గొనా న్నరు.

# నీరు పుష్కలంగా ఉన్నా ఇవ్వలేని దుస్థితి

## - ఐఎబి సమావేశం వాయిదా బాధాకరం - తక్షణం నీటి విడుదల ప్రక్రియ, తేదీలు ఖరారు చేయాలి - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా రైతాంగానికి ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతాంగం ఏకంగా 5 లక్షల ఎకరాలకుపైగా విత్తనం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం తర్వాత తొలిసారి అనంతపురంజిల్లాకు విచ్చేసిన అనంతను గురువారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిపోయాక కుంగిపోవడం, గెలిచాక పొంగిపోవడం తమకు తెలియదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేద, బడుగు బలహీన వర్గాలకు, రైతాంగానికి తోడుగా ఉంటామని తెలిపారు. తమకు అధికారం కొత్త కాదు.. ప్రతిపక్షం కొత్త కాదని అన్నారు. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరూ



కలిసి కట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షించుకుంటామని, క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ సిపి పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయ్యిందని, కేవలం ఫించన్లు ఇవ్వడం మినహా చేసిందేమీ లేదని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన కూడా చేయలేకపోతున్నారని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, సమస్యలను పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే వైసిపి శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు అదుపతప్పాయని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సుమారు 5 లక్షల ఎకరాలకు పైగా విత్తనం వేయలేని పరిస్థితి నెలకొందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వేసిన పంట కూడా చేతికందే పరిస్థితి లేదని అన్నారు. అనంతపురం జిల్లాలో 68 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 52 శాతం వరకు మాత్రమే పంటల సాగు జరిగిందన్నారు. ఈ ఖరీఫ్‌లో జులై, ఆగస్టు మాసాల్లో విత్తనాలు వేయని పరిస్థితి నెలకొందని, జూన్‌లో సాగు చేసిన పంటలు కూడా చేతికందని దయనీయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబి) సమావేశం వాయిదా వేయడం బాధాకరమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. విజయవాడలో వరద సమస్య ఉందని మీటింగ్ వాయిదా వేశారని, ఇక్కడ రైతాంగంకూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉందని గుర్తు చేశారు. తక్షణం ఐఏబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు, తేదీలు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కూడా చర్చించినట్లు చెప్పారు. ఇటీవల తుంగభద్ర డ్యాం వద్ద గేట్ సమస్య వచ్చిందని, ఇప్పుడు డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు.



# వరద బాధితులకు అక్షయపాత్ర సహకారం

## - కోటియాభై లక్షల రూపాయల విలువైన పదివేల నిత్యావసర కిట్ల సరఫరా

**మంగళగిరి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో విజయవాడ, గుంటూరు వరద బాధితుల సహాయార్థం పదివేల నిత్యావసర కిట్స్ ని రెడీ చేశారు. ఒక కిట్ రూ.1500లతో 20రోజులకు సరిపడా నిత్యావసరమైన సరుకులు అదనంగా పోషక విలువలతో కూడిన కుకీస్ పొందుపరిచి ఉంటాయి. ఈ కిట్ల మొత్తం ఖరీదు ఒక కోటి యాభైలక్షలని, వీటిని అక్షయపాత్ర మంగళగిరి సభ్యులు ప్రభుత్వ సహకారంతో వరదకు గురైన ప్రాంతాలకు వెళ్ళి పంపిణీచేస్తారని అక్షయపాత్ర మంగళగిరి క్లస్టర్ మరియు హరేకృష్ణ మూవ్‌మెంట్ గోకుల క్షేత్రం రీజనల్ ప్రెసిడెంట్ వంశీధర దాస వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల వాహన సేవల్లో ఆకట్టుకునేలా కళాబృందాల ప్రదర్శన



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే కలియుగవైకుంఠం తిరుమల కొండపై ఎలాంటి సేవచేయాలన్నా ఆ దేవునికి సేవచేసినట్లేనని కోట్లాదిమంది భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తారు. అలాంటిది ఏకంగా తొమ్మిదిరోజులు తిరుమలలోనే బసచేసి దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో రోజుకో వాహనసేవ ముందు ఆడిపాడటం పూర్వజన్మ సుకృతంగానే కళాకారులు భావిస్తారు. ఇప్పుడు అదే రీతిలో అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు తొమ్మిదిరోజులు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు మలయప్పస్వామి వాహన సేవల ముందు తమతమ నైపుణ్యం ప్రదర్శించేలా 15రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమతమ బృందాల ప్రదర్శన ఇవ్వనున్నారు. అటు స్వామివారిని ఇటు భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు ప్రదర్శనివ్వనున్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి భక్తులు వాహన సేవలు వీక్షిస్తున్నపుడు వారికి రెండు ప్రధాన అంశాలు కనిపిస్తుంటాయి. ఏడుకొండల దేవుడు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఒక్కో అలంకారంలో వివిధ రూపాల్లో దర్శనం ఇస్తూ కనిపిస్తారు. రెండవది ఆ స్వామివాహానం ముందు ఉన్నటువంటి భక్తబృందం, కళాబృందాలు ప్రదర్శనాలు కన్నులవిందుగా ఉంటాయి. ప్రాచీన కాలంనుండి స్వామివారి వాహనసేవలముందు సంకీర్తనలు, కోలాటలు, నృత్యాలు చేస్తూ వస్తున్నారు.

దేవదేవుని వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారు. ఈఏడాది కూడా కళాబృందాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, మద్యప్రదేశ్, బీహార్, పంజాబ్, రాజస్థాన్, ఝార్ఖండ్, ఒరిస్సా, గుజరాత్, అస్సాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి అనేకమంది కళాకారులు అత్యద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

## సేవాసదన్ 2 ఉద్యానవనంలో కొండచిలువ - భయంతో శ్రీవారిసేవకులు పరుగులు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులకు సేవచేసుకునేందుకు వచ్చిన శ్రీవారిసేవకులు బసచేసే సేవాసదన్ 2వద్ద గురువారం సాయంత్రం 10అడుగుల కొండచిలువ ప్రత్యక్షమైంది. దాన్ని చూసిన శ్రీవారి సేవకులు భయంతో పరుగులు తీశారు. కొండల ప్రాంతంలో సేవాసదన్ ఉండటంతో, పచ్చని ఉద్యానవనంలో ఒక్కసారిగా రావడంతో ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని దాన్ని పట్టుకుని అటవీప్రాంతంలో వదలిపెట్టాడు.

## అన్ని వర్గాలకు నచ్చేలా చిత్రం -35చిన్నకథకాదు నటీనటులు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాలను నచ్చేరీతిలో చిత్రం నిర్మించామని, ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుందని 35చిన్నకథకాదు చిత్రం దర్శకుడు నందకిషోర్ ఈమని, నటి నివేదా థామస్, విశ్వదేవ్ కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ ప్రజలకు అంతా మంచిజరగాలి : ఎమ్మెల్యే బాలునాయక్



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం బాగాజరిగిందని, ఇక్కడ ఆలయంలో భక్తులకు ఏర్పాట్లు బావున్నాయని తెలంగాణ ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామినిగురువారం ఉదయం ఆయన దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విజయవాడలో 72 అడుగుల ఎత్తయిన విజయ మహా గణపతి విగ్రహాన్ని దర్శించిన మంత్రి టిజి భరత్



**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాత వార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో ఈ పర్యాయం అత్యంత ఎత్తయిన వినాయకుని మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. నగరం ప్రజలను ఈ మట్టి వినాయక విగ్రహాన్ని భక్తులు విశేషంగా దర్శిస్తు న్నారు. విద్యాధరపురంలోని 72 అడుగుల ఎత్తయిన విజయ మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. భక్తులతో పాటు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్. మంత్రి టి.జి భరత్ దర్శించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ నిర్వహకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు . విజయ మహా గణపతికి మంత్రి. ప్రత్యేక పూజలు చేసారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే పూజించాలని ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ వ్యాఖ్యానించారు. పర్యావరణం కాలుష్యం కాకుండా మట్టి విగ్రహాలను పూజించడం మంచిదన్నారు. వినాయకుని ఆశీస్సులు అందరికి ఉండాలన్నారు.

# 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత ఆరోగ్య బీమా ఉదాత్తమమైన పథకం :డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## ఆరు కోట్లమంది వయోధికులకు ప్రయోజనకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** పేద దనిక అనే తారతమ్యంలేకుండా 70 సంవత్సరాలు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచితంగా ఆరోగ్య బీమా కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదిస్తూ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తారని ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం విస్తరిస్తూ 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షలు ఉచిత ఆరోగ్య బీమాను ఇవ్వడం ద్వారా ఆరు కోట్ల మంది వయోధికులకు ప్రయోజనం కలుగుతుంది. వృద్ధాప్యం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించడానికి ఖర్చులు పెరుగుతున్నాయనే ఆందోళన చాలా కుటుంబాలలో ఉంటుంది. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పథకం ద్వారా అధిగమించవచ్చు. 4.5 కోట్ల కుటుంబాలకు ఊరటను ఇస్తుంది. సామాజిక, ఆర్థిక తారతమ్యాలకు తావు లేకుండా ఉచిత ఆరోగ్య బీమా ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి ఇవ్వాలనే ఉదాత్తమైన పథకాన్ని ప్రవేశపెడుతున్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి మనస్ఫూర్తిగా దన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకం ద్వారా కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం దేశ ప్రజల క్షేమాన్ని, అభివృద్ధినీ ఎల్లవేళలా ఆకాంక్షిస్తుందని మరోమారు వెల్లడైంది.



# దళితులపై పోలీసుల దాడి దారుణం

## దళిత సంఘాలు

**వెంకటాచలం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** దళితలపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేసి కేసు నమోదు చేయడం దారుణమని దళిత సంఘాలు నాయకులు, దళితులు వాపోయారు. మండల పరిదిలోని గూడల్లూరువారిపాళెం గ్రామానికి చెందిన వేణుపై ముత్తుకూరు గ్రామానికి చెందిన హరిష్, సందీప్, మనోజ్, జిత్తు, చక్రి, తేజ, గొడవ పడ్డారు. దీంతో వేణు వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ముత్తుకూరు చెందిన యువకులు ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసేందుకు స్టేషన్ వద్దకు వెళ్లగానే ముత్తుకూరు ఎస్ఐ ఆరు మంది దళిత యువకులపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారని దళిత మహిళలువాపోయారు. అక్కడ నుండి యువకులను వెంకటాచలం పోలీసు స్టేషన్‌కు తరలించి స్టేషన్‌లో మళ్లీ వెంకటాచలం పోలీసులు దాడి చేయడం ఏమిటిన్ని ప్రశ్నం చారు. .వైద్య పరీక్షలు నిమిత్తం వెంకటాచలం ఆరోగ్య కేంద్ర వద్దకు తీసుకోని వెళ్లిన యువకులను చూసి తల్లితండ్రులు వంటి మీద ఉన్న గాయాలు చూసి బోరున విలపించారు. దళితులము కాబట్టి పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించారని వాపోయారు. కనీసం విచారించకుండా ఏకదాటిపై ముత్తుకూరు ఎస్ఐ, దాడి చేసి గాయ పరిచారని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకోని వెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

# జోగులాంబ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

## - పలురైలు సర్వీసులకు నో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్- గుంతకల్లు-సికింద్రాబాద్ సెక్షన్‌లోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ బాలా బ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల కారణంగా ఈస్టేషన్‌లో నిలిచే తుంగభద్ర హంద్రీ ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్‌లతో పాటు మరికొన్ని రైలు సర్వీసుల హాల్టింగ్/స్టాంపింగ్‌ను ఈ నెల 12 గురువారం నుంచి 18 బుధవారం వరకు వారం రోజులపాటు హాల్టింగ్/స్టాండింగ్‌ను ఎత్తివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ-గుంటూరు- కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్, కర్నూలు- హైదరాబాద్-కర్నూలు మధ్య తిరిగే నెంబర్ 17028/27 హంద్రీ ఎక్స్‌ప్రెస్, గుంతకల్లు-కాచిగూడ-బోధన్ నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, ఔరంగబాద్- గుంటూరు-ఔరంగాబాద్ మధ్య తిరిగే నెంబర్ 17254/53 ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-కర్నూ-సికింద్రాబాద్ మధ్య తిరిగే నెంబర్ 17023/24 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు నేటి నుంచి వారం రోజుల పాటు హాల్టింగ్/స్టాంపింగ్‌లను ఎత్తివేశామన్నారు.

13-9Pg6exHMNWJQE.qxd:13-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1





పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్దిరాజు, కాణిపాకం ఆలయ ఈఓ గురుప్రసాద్ తదితరులు

# గణపయ్యకు 'శ్రీశైలం' మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ డి.పెద్దిరాజు, ఆలయ అధికారులు, అర్చకులు గురువారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్,అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అధజకారులకు స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ పెద్దిరాజు, ఆలయ అధికారులు, సిబ్బందిని కాణిపాకం దేవస్థానం తరపున సత్కరించగా,

శ్రీశైలం దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఈఓ గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు మల్లిఖార్జున,కోదండపాణి, శ్రీధర్‌బాబు, రంగస్వామి, సిబ్బందిని సత్కరించారు.

ఈకార్యక్రమంలో కాణిపాకం, శ్రీశైలం దేవస్థానం ఏఈఓలు మోహన్,హరిదాసు అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# ఆదిమూలం కేసులో వీడనున్న ట్విస్ట్ !

## బాధితురాలి స్కానింగ్, రక్తనమూనాల పరీక్షలే కీలకం!

**తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఆ ప్రాంతానికి చెందిన ఓ టిడిపి మహిళ నేత చేసిన ఆరోపణలకు ఎట్టకేలకు ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆమె తిరుపతి ఈస్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనపై లైంగిక వేధింపులు, బలవంతపు అత్యాచారం చేశాడని ఆరోపణలపై ఫిర్యాదు చేసిన తరువాత ఐదురోజుల తరువాత పోలీసుల ఒత్తిడితో ఆలస్యంగా ఆమె తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో చేరారు. బుధవారం మధ్యాహ్నం ఆస్పత్రిలో అడ్మిట్‌అయిన ఆమెకు అక్కడ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధిరెడ్డితో బాటు ఆరు విభాగాలకు చెందిన ఆరుగురు వైద్యులు పోలీసుల ఆధ్వర్యంలో ఆమెకు పరీక్షలు చేశారు. గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ పరీక్షలు నిర్వహించారు. స్కానింగ్‌తో బాటు రక్తనమూనాలు, విడిఆర్‌ఎల్ , గోళ్ళు, వెంట్రుకల నమూనాల శాంపిల్స్ తీసుకున్నారు. ఈ వైద్యపరీక్షల ఫలితాలు నమూనాలను ఫోరెన్సిల్ ల్యాబ్‌కు పంపినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఎమ్మెల్యేపై ఆమె చేసిన ఆరోపణలు నిజమో కాదో తేలాలంటే ఈ వైద్యపరీక్షల ఫలితాలు ఇప్పుడు కీలకంగా మారాయి. ఆమె ఫిర్యాదు చేసిన రోజునుండి ఇప్పటివరకు ఐదురోజులుగా వైద్యపరీక్షలకు రాకపోవడం, పోలీసుల బలవంతంతో రెండుసార్లు నిరాకరించడం, బాధితురాలు మూడవసారి గురువారం పరీక్షలకు హాజరైంది. ఇప్పుడు బాధితురాలి వైద్యఫలితాలకు అంత ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రంలో ఎమ్మెల్యే ఆదిమూలం రాసలీలల వ్యవహారంలో ఇప్పటికే టిడిపి అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసిన విషయం విదితమే. తాజాగా గురువారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఆదిమూలంపై టిడిపి పార్టీకి చెందిన కొందరు నేతలే పనిగట్టుకుని ఆధిపత్యపోరుతో అనవసరంగా హనీట్రాఫ్ చేసి ఇరికించారనే ఆరోపణలు లేకపోలేదు. మరీ ఈ వైద్యపరీక్షల ఫలితాలు వస్తే ఏం తేలనుందనేది మాత్రం పెద్ద ట్విస్ట్‌నెలకొంది. కాగా వైద్యపరీక్షలు అనంతరం వైద్యులు ఆమెను డిశ్చార్జిచేశారు.

# బిగ్‌బాస్ షోపై ముగిసిన వాదనలు, తీర్పు రిజర్వు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** బిగ్‌బాస్ రియాల్టి షోపై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ రియాల్టీ షోలో అశ్లీలత, అసభ్యతను నిలువరించాలని దానిపై పరిమితులు విధించి రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటలలోపు మాత్రమే ప్రసారం చేయలాంటూ తెలుగు యువశక్తి అధ్యక్షుడు ,నిర్మాత, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. పిటిషనర్ తరపున న్యాయవాది గుండాల శివప్రసాద్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పాల్గొన్న వారు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారు. షోను నిర్వహిస్తున్న సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటి వరకు వకాలత్ దాఖలు చేయలేదు అని తెలిపారు. హైదరాబాద్‌లో నాగార్జునకు చెందిన భవనాన్ని ఇటీవల హైడ్రా కూల్చేసిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. అశ్లీలత గురించి వివరించే క్రమంలో న్యాయవాది వినియోగించిన పదప్రయోగంపై ధర్మాసనం స్పందిస్తూ విచారణ ప్రత్యక్ష ప్రసారం అవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది.

హైడ్రా కూల్చివేతకు ప్రస్తుత కేసుకు ఏమి సంబంధం అని ప్రశ్నించింది.

స్టార్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ నిబంధనలు మేరకే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# ఎర్రమట్టి దిబ్బలపై విచారణకు స్పందించిన ప్రభుత్వం

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి :**విశాఖ ఎర్రమట్టి దిబ్బలను ఆనుకుని ఉన్న నేరెళ్ళ వలస గ్రామం లోని భీమునిపట్నం మ్యుచరువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి ఇచ్చిన భూములను రద్దు చేయాలంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఇచ్చిన పిటీషన్‌పై ఎపి ప్రభుత్వం స్పందించింది. భీమిలీ మండలంలో ఉన్న ఎర్రమట్టి దిబ్బలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. సర్వే నెంబరు 118/5ఎలో 250 ఎకరాలకు పైగా భూములను ఈ హౌసింగ్ సొసైటీకి కేటాయించారు. ఇవన్నీ ఎర్రమట్టి దిబ్బల ప్రాంతం లోనే ఉన్నాయని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రభుత్వానికి ఆధారలతో ఫిర్యాదు చేశారు. వారసత్వ సంపదగా ఎర్రమట్టి దిబ్బల పరిరక్షణ చేయాలని మూర్తి యాదవ్ కోరారు.

దీనిపై జిల్లా కలెక్టర్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

# 277 ప్రభుత్వ పాఠశాలల్లో బిఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ స్థాపన

**విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాత'వార్త' :** 277 ప్రభుత్వ పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌ను బిఐఎస్ స్థాపించారు. విద్యార్థులకు అందించే 52లెసన్ ప్లాన్‌ల ద్వారా నాణ్యత, ప్రమాణాల పై శాస్త్రీయ జ్ఞానం, అవగాహన ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బిఐఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు వెల్లడించారు. సంస్థ విజయవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సెప్టెంబర్ 12న తిరుపతి, చిత్తూరు జిల్లాల బిఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్‌లను కలిగివున్న పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు బిఐఎస్ ఈ శిక్షణ నిర్వహించింది. ఈ సందర్భంగా బిఐఎస్ సైంటిస్ట్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బిఐఎస్ అభివృద్ధి చేసిన ఈ కార్యక్రమంవల్ల విద్యార్థులకు తెలిసిన సైన్స్ కాన్సెప్ట్‌ల పరిజ్ఞానం ద్వారా వారు రోజువారీ జీవితంలో ఉపయోగించే వివిధ ఉత్పత్తుల భారతీయ ప్రమాణాలను




బోధించేలా ఉపాధ్యాయులకు శిక్షణనందించామన్నారు. తిరుపతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ నెహ్రూ కోలా, తిరుపతి జిల్లా డివై ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె బాలాజీ, బిఐఎస్ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీమలో మొదలైన రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ

## - ఎన్నికల కోఆర్డినేటర్‌ల నియామకం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖలో రానున్న కార్మిక సంఘాల గుర్తింపుకై రహస్య బ్యాలెట్ ఎన్నికలు- 3-2024 ఎన్నికలను పురస్కరించుకొని రాయల సీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఎన్నికల నిర్వహణకై ప్రత్యేక సెల్‌ను, ప్రత్యేక కంట్రోల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల ఇన్‌చార్జ్ అధికారిగా జెఎస్ చౌహాన్‌ను నియమించగ, కో-ఆర్డినేటర్లుగా రంజిత్ కుమార్, జగదీష్ కుమార్‌లను నియమించారు. డివిజనల్ ప్రధాన కేంద్రంలోని వివిధ కార్యాలయాలతో పాటు డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్లలో 42 మంది సిబ్బంది ఎన్నికల ప్రత్యేక సెల్‌లో విధులను నిర్వర్తిస్తారని, ఎన్నికల నిర్వ హణకై 150 బ్యాలెట్ బాక్సులు అవసరమౌ తాయని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.

# కన్నతండ్రినే హతమార్చిన కసాయి

**సైదాపురం,(నెల్లూరు) సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న తండ్రినే ఓ కొడుకు అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. రాపూరు సీఐ విజయకృష్ణ వివరాల మేరకు మండల పరిధిలో మొలకలపూండ్ల గ్రామం అరుంధతీయవాడకు చెందిన పాలేపు వెంకటేశ్వర్లు(55)ను అతని కుమారుడు అయిన శివాజి అలియాస్ శివ అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో తన తండ్రి అయిన వెంకటేశ్వర్లు నిద్రపోతుండగా బండరాయితీతో తలమీద విచక్షణ రహితంగా హతమార్చాడని సమాచారం తెలిసిందని తెలిపారు. దీంతో మృతుని తమ్ముడు అయిన శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడైన శివని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ విజయకృష్ణ తెలిపారు. ఆయన వెంట ఎస్సై ఎన్.క్రాంతికుమార్, కానిస్టేబుళ్లు రమణ తదితరులు ఉన్నారు.

# అనధికారిక హోర్డింగులు, బ్యానర్లు తొలగించాల్సిందే - హైకోర్టు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అనధికారికంగా ఏర్పాటుచేసిన హోర్డింగులు ప్లాస్టిక్ ప్లెక్సీ బ్యానర్లు, కటౌట్లను తొలగించాల్సిన బాధ్యత అధికారులదేనని హైకోర్టు తేల్చిచెప్పింది. నగరాలు, పట్టణాలు ఉన్నది హోర్డింగుల ఏర్పాటుకు కాదని వ్యాఖ్యానించింది. కరెంటు స్తంభాలకూ ప్లెక్సీలను వేలాడదీసి రాకపోకలకు అసౌకర్యం కల్పిస్తున్నారని తెలిపింది. వీటి విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో హోర్డింగులు బ్యానర్ల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్ని అనుమతులిచ్చారు. చట్టవిరుద్ధంగా ఏర్పాటుచేసిన వాటిలో ఎన్ని తొలగించారు,ఏర్పాటు చేసినవారిపై ఏం చర్యలు తీసుకున్నారో వివరణ కోరతామంది. ఈ వ్యాజ్యంలో అమికస్ క్యూరీగా న్యాయవాది వివేక్ చంద్రశేఖర్‌ను నియమించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధార్మసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయంపై డాక్టర్ ఎ.ఈశ్వర్‌రెడ్డి 2018 లో దాఖలు చేసిన పిల్‌పై విచారణ జరిపింది.

# వరద బాధితులకు విరాళాలు

## వరద బాధితుల సహాయార్థం సిఎం చంద్రబాబుకు విరాళం అందించిన నందమూరి బాలకృష్ణ




వరద బాధితుల సహాయం కోసం విరాళాన్ని సిఎం చంద్రబాబుకు అందిస్తున్న నందమూరి బాలకృష్ణ, హీరోచైతన్య జొన్నలగడ్డ, హీరో విశ్వక్సేన

**విజయవాడ, సెప్టెంబరు12, ప్రభాతవార్త ప్రతినిధి:**వరద బాధితుల సహాయం కోసం రూ.50లక్షల విరాళం అందించిన హిందుపురం శాసనసభ్యుడు,హీరో నందమూరి బాలకృష్ణ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి అందించారు.గురువారం మధ్యాహ్నం తరువాత ఆయన సీఎం చంద్రబాబును సచివాలయంలో కలుసుకుని రూ.50లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు.వరద బాధితులకు వితరణను చూపిన బాలకృష్ణను సీఎం చంద్రబాబు అభినందించారు.బాలకృష్ణతో పాటు వర్ధమాన కథానాయకుడు చైతన్య జొన్నలగడ్డ( డీజే టిల్లు) రూ.జ15 లక్షల విరాళాన్ని చంద్రబాబుకు చెక్‌రూపంలో అందించారు.మరో హీరో విష్వక్సేన రూ.అయిదు లక్షల విరాళాన్ని చంద్రబాబుకు చెక్కు రూపంలో అందజేసారు.రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణరెడ్డి రూ.అయిదు కోట్లు, పత్తికొండ ఎంఎల్‌ఏ కెఈ శ్యాంబాబు రూ.2.30కోట్లు టీడీపీ నియోజకవర్గ కార్యకర్తల భాగస్వామ్యంతో విరాళం చంద్రబాబుకు అందజేసారు.ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ నుంచి పెండ్యాల అచ్చుత రామయ్య రూ.రెండు కోట్లు,విక్రం నారాయణరావు రూ.రెండు కోట్లు, వసుధా ఫార్మా నుంచి ఎం,వెంకట్రామరాజు, ఎంఆర్ గ్రూప్ మహేశ్వరరెడ్డి రూ.1కోటి వైవి రామారావు(క్రెడాయ్ ఎపీ) రూ.50లక్షలు,వెంకట్ అక్కినేని రూ.50లక్షలు,శివశక్తి అగ్రోటెక్ చైర్మన్,వినుకొండ ఎంఎల్‌ఏ జీవీ ఆంజనేయులు రూ.50లక్షలు విరాళంగా సీఎం చంద్రబాబుకు అందించారు.

# జలదిగ్బంధంలో లక్ష్మీతోక లంక

## - మర పడవలపై రాకపోకలు సాగిస్తున్న గ్రామస్తులు - సహాయక చర్యల్లో అధికారులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గోదావరి నది ఈ ఏడాది మూడోసారి ఉదృతంగా ప్రవహిస్తూ లంక గ్రామాల ప్రజలను బెంబేలెత్తిస్తుంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద బుధవారం సాయంత్రం వరకు నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి ప్రవహించింది. 15.30 అడుగులకు చేరిన నీటిమట్టం గురువారం ఉదయం నుంచి క్రమేపి తగ్గుతుంది.అయితే రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో వరద కష్టాలు కొనసాగుతున్నాయి. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని రావులపాలెం మండలం ఊబలంక శివారు ప్రాంతమైన తోకలంకకు వెళ్లే మార్గం నీట మునగడంతో గత రెండు రోజులుగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అధికారులు ఈ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించేందుకు నాలుగు మర పడవలు ఏర్పాటు చేశారు. ఈ లంక గ్రామంలో సుమారు వంద కుటుంబాల ప్రజలు జీవిస్తుండగా వీరంతా ఆలమూరు మండలం మూలస్థానం వైపు రాకపోకలు సాగిస్తుంటారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరడంతో ఈ మార్గం నీట మునిగి ఈ ప్రాంత వాసులకు వరద కష్టాలు ప్రారంభమయ్యాయి.



గ్రామంలో ఉద్యాన పంటలు, కూరగాయల తోటలు నీట మునిగి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో రావులపాలెం ఎంపీడో సాయిబాబు, ఈఓపీఆర్డీ గంగుల కృష్ణ, గ్రామ కార్యదర్శి బూసి వరప్రసాద్‌తో పాటు పోలీసు సిబ్బంది తోకలంకను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ముందు జాగ్రత్తగా గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. మూలస్థానం, ఊబలంక గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని వరద మరింత పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప పడవ ప్రయాణం చేయవద్దని సూచించారు. తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి పడవ ప్రయాణం చేయాలని సూచించారు.

# ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ

## - ఇండియా-సి జట్టు భారీ స్కోరు 3755 - అర్ధ సెంచరీలతో రాణించిన సామ్స్ ములానీ, తనుష్

**అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 12 ప్రబాతవార్త** దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా-బి టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-సి జట్టు క్రీడాకారుడు ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కాడు. దీని ఫలితంగా ఇండియా-సి జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మరో మ్యాచ్‌లో ఇండియా-ఏ,డి జట్లు పోటీ పడ్డాయి. ఇండియి-ఏ జట్టులో సామ్స్ ములానీ, తనుష్‌లు అర్ధసెంచరీలు సాధించగా ఏ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. గురువారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ మ్యాచ్ ఇండియా-ఏ,డి మధ్య ఇండియా బి,సి జట్ల మధ్య నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్ మొదలయ్యాయి. ఇషాన్ కిషన్ మెరుపులు ఇండియా-సి 375/5 : టాస్ గెలిచి ఇండియా బి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇండియా బీ తో జరిగిని మ్యాచ్‌లో మెరిశాడు. రెండో డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ 126 బంతుల్లో 14 ఫోర్లు,3 సిక్సర్లతో 111 సెంచరీతో అదరగొట్టాడు. ఇతనికి తోడుగా బాబా ఇంద్రజిత్ 136 బంతుల్లో 9 బౌండరీలతో 78 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ 46, సాయిసుదర్శన్ 43, రజట్ పటిదార్ 40 పరుగులు చేశారు. ఆటముగిసే సమయానికి ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 375 పరుగులు చేసింది. ఇండియా బి జట్టు బౌలర్లలో ముకేష్‌కుమార్ 3, నవదీప్ శైనీ,రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.




# వ్యర్థాలను సత్వరమే తీసివేయాలి మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

## ఆకస్మిక తనిఖీలను నిర్వహించిన వైనం

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెం బరు 12,ప్రభాత వార్త** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, వ్యర్థాలను త్వరి తగతిన తీసి వేయా లని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర



వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. గురువారం ఆయన విన్నూత్నంగా తన సెక్రటరీలతో పాటు బైకుపై ప్రయాణించి, పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన వరద ప్రభావిత ప్రాంతాలైన గుణదల,సింగ్‌నగర్, శాంతినగర్, సన్‌రైజ్ కాలని, పాత రాజరాజేశ్వరీపేట,కొత్త రాజరాజేశ్వరీపేట ,పైపుల రోడ్,ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్, రామవరప్పాడు,కండ్రిక,వాంబే కాలని, ఉడాకాలనీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా పారిశుధ్య కార్మికులు, వ్యర్థాలను సరిగా తీస్తున్నారా లేదా,వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతోంది లాంటి విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇతర పురపాలక సంస్థల నుండి వచ్చిన పారిశుధ్య కార్మికులతో మాట్లాడి,వాళ్ళకు విజయవాడ నగరపాలక సంస్థలో కల్పిస్తున్న వసతులు,భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయని,సమయానికి అందుతున్నాయా లేదా అన్న వాటి గురించి కనుక్కున్నారు. ఈ పర్యటనలో కండ్రికలో ప్రజలు నీటి సరఫరాపై తమ సమస్యను కమీషనర్‌కు తెలుపగా వెంటనే తగు చర్యలు తీసుకొని వాళ్ళకి నీటి సరఫరా చేయాలన్నారు.

### జోగి రాజీవ్ బెయిల్ రద్దు చేయాలని హైకోర్టులో ఎసిబి పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి :** అగ్రిగోల్డ్ భూముల కేసులో మాజీ మంత్రి వైకాపా నేత జోగి రమేష్ కుమారుడు రాజీవ్ బెయిల్‌ను రద్దు చేయాలని ఏసీబి అధికారులు హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేశారు. ఈ మేరకు ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయస్థానం మరో వారం రోజులకు వాయిదా వేసింది.

# ఏలేరు వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## - నీట మునిగిన పంటకు ఎకరాకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలి : ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గ్రండేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి పెదాద్దపురం మండలం పెదాద్దపురం కాండ్రకోట మధ్య పంట పొలాలను పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా షర్మిళారెడ్డి మాట్లాడారు. ఏలేరు వరద బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. తక్షణమే నీట మునిగిన పంట భూములన్నింటికీ ఎకరాకు రూ.30వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. వరద ప్రభావానికి నీట మునిగిన కాలనీల్లో కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. భూపాలపట్నం గ్రామంలో గల్ల ంతైన వ్యక్తి కుటుంబానికి 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి సంబంధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే 1000 కోట్ల రూపాయలతో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి, ఎపిసిసి ఉపాధ్యక్షులు మట్టా శివ ప్రసాద్, జగ్గంపేట, పెదాద్దపురం, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు మరోతి శివ గణేష్, తుమ్మల దొరబాబు, నీరుకొండ సత్యనారాయణ, మాదేపల్లి సత్యానందరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు, అనే బాబు, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, జగ్గంపేట బ్లాక్ అధ్యక్షులు చంద్రమౌళి , చిన్నారి తదితరులు పాల్గొన్నారు.



13-9Pg5.qxd OK:13-9Pg5.qxd 1/1/02 5:56 AM Page 1



# భారత్-చైనా సరిహద్దుల్లో
# దళాల ఉపసంహారణ 75 శాతం పూర్తి



## జెనీవాలో విదేశాంగమంత్రి జైశంకర్

**జెనీవా, సెప్టెంబరు 12:** భారత్‌చైనా సరిహద్దుల్లో సైనికదళాల ఉపసంహరణ కార్యక్రమం 75శాతంవరకూ పూర్తయిందని విదేశాంగమంత్రి జైశంకర్ వెల్లడించారు. స్విట్జర్లాండ్‌తో ద్వైపాక్షిక సమావేశాలకోసం జెనీవాకు వచ్చిన జైశంకర్ భద్రతా విధానాల గ్లోబల్‌సెంటర్‌లో మాట్లాడుతూ ఇరుదేశాలమధ్య దళాల ఉపసంహరణ పూర్తికావస్తోందన్నారు. అయితే భారత్‌చైనాల మధ్య సంబంధాలు గతంలో కంటే ఆల్‌టైమ్ తక్కువస్థాయిలో ఉన్నాయని, రెండుదేశాల మిలిటరీలు 2020లో లడక్‌లో ప్రతిష్ఠంభన సమయం నుంచీ కూడా రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అయితే 2021 ఫిబ్రవరినుంచి సరిహద్దుల్లో భద్రతా దళాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం అయిందని అన్నారు.

దళాల ఉపసంహారణలో ఉన్న సమస్యలు కూడా 75శాతం పరిష్కారం అయ్యాయని చైనాతో కలిసి వీటిని పరిష్కరించినట్లు జైశంకర్ చెప్పారు. అలాగే స్విట్జర్లాండ్ పర్యటనలో జైశంకర్ చైనా విదేశాంగమంత్రి వాంగ్‌యీని కూడా కలిసే అవకాశంఉంది. రెండుదేశాలమధ్య సుదీర్ఘకాలంగా ఉన్న దౌత్యపరమైన, మిలిటరీ స్థాయి సంబంధాలు చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. గాల్వాన్, హాట్‌స్ప్రింగ్స్, గోగ్రా ప్రాంతాల్లో పాక్షికంగా సైనికదళాల ఉపసంహారణ జరిగిందని అన్నారు. పాంగాంగ్ సరస్సు ఉత్తరం వైపు, దక్షిణ తీరాల్లో కూడా 2021 ఫిబ్రవరిలోనే ప్రారంభించి పూర్తిచేసినట్లు తెలిపారు. దేశ్‌పాంగ్ మైదాన ప్రాంతాలకు చైనా సైనికులు చొచ్చుకురావడంతోనే ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. భారత్‌చైనాలమధ్య వాస్తవాధీన రేఖ 3500 కిలోమీటర్ల వరకూ ఉంది. చైనా ఆక్రమిత టిబెట్ మీదుగా కూడా ఈ ఎల్‌ఎసి వెళుతుంది. లడక్‌లోని డోక్లాం ట్రైజంక్షన్‌లో ఏర్పడిన ప్రతిష్టంభన సమయంనుంచి రెండుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. రెండుదేశాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాల్లోను సమతుల్యత దెబ్బతిన్నది. వాణిజ్యపరంగా కూడా జైశంకర్ మాట్లాడుతూ చైనాతో ఆర్థిక సంబంధం సహేతుకంగా లేదని, సమతుల్యతలేదని అన్నారు. అయితే చైనాతో వాణిజ్యానికి భారత్ మరీ అంత తొందర పడటంలేదని అన్నారు. జర్మనీ పర్యటన సందర్భంగా కూడా రెండు రెఓజుల క్రితం జైశంకర్ మాట్లాడుతూ చైనాతో భారత్‌కు సన్నిహిత వాణిజ్యం ఏమిలేదని అన్నారు. లడక్‌లో ప్రతిష్టంభన సమయంనుంచి కూడా భారత్ రక్షణరంగంలో చైనా పెటుబడులను కట్టడిచేసింది.

అన్ని మేజర్‌ప్రాజెక్టుల్లోను నిధులు నిలిపివేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా చైనా పెట్టుబడులకు సముఖత వ్యక్తంచేయలేదు. 2020నుంచి చైనా దేశస్తులకు వర్చువల్ వీసాలను స్తంభింపచేసింది. పెట్టుబడు లను కూడా నిశితంగా పరిశీలనచేస్తోంది. ఇపుడుచైనా సాంకేతికవేత్తలకు సంబంధించి కూడా చర్యలు చేపట్టింది.

# రాష్ట్ర ప్రజలకోసం రాజీనామాకైనా సిద్ధమే!



విద్యార్థి నాయకులు హాజరు కాకపోవడంతో సమావేశంలో ఒంటరిగా బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

## ప్రజాసంక్షేమంకంటే నాకు ఏదీ ఎక్కువ కాదు: బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా,సెప్టెంబరు 12:** బెంగాల్ రాష్ట్రప్రజల ప్రయోజనాలు,సంక్షేమం శ్రేయస్సు కోసం తానురాజీనామాకు కూడా సిద్ధమేనని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. నిరవధిక సమ్మెచేస్తున్న వైద్యుల ప్రతినిధిబృందంతో చర్చలకు వేదికను ఏర్పాటుచేసి వారిని ఆహ్వానించిన తర్వాత రెండుగంటలు గడిచినా వారు రాకపోవడంతో మమతా బెనర్జీ ఉద్వేగభరితం అయ్యారు. తాను బాధితురాలు తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుకుంటున్నానని చెపుతూ తమ ప్రభుత్వం ఎప్పుడూ కూడా చర్చలకు సిద్ధమేనని అన్నారు. వైద్యుల నిరసనల ప్రభావంప్రజలపై పడుతోందని ఇప్పటివరకూ 23 మందికిపైగా చనిపోయిన అంశాన్ని గుర్తుచేసిన మమతా ఈ నిరసనల వెనుక మాస్టర్‌మైండ్ ఎవరన్నది తనకు తెలుసునని ప్రకటించారు. సంకుచిత స్వార్థప్రయోజనాలకోసం వారు ఈ కుట్రలుచేస్తున్నారని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకంటే తనకు ముఖ్యమంత్రి కుర్చీ ముఖ్యంకాదని ప్రకటించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక సందేశాలను వ్యాప్తిచేస్తున్నారని, మా ప్రభుత్వాన్ని అవమానిస్తున్నారని, సామాన్య ప్రజలకు ఈ ఆందోళనలో రాజకీయ కోణం ఉందన్నది ఎలా తెలుస్తుందని, ఖచ్చితంగా దొడ్డిదారిన అధికారం పొందాలనుకుంటున్న వారి కుట్రలో వైద్యులు పావులుగా మారుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. ప్రజాశ్రేయస్సు కోసం తాను సిఎం కుర్చీనుంచి దిగిపోయేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుతున్నానని, సామాన్య ప్రజలకు వైద్యం అందాలన్నదే తన అభిమతమని అన్నారు. రెండుగంటలపాటు చర్చలకోసం వేచి ఉన్నామని సాయంత్రం ఐదు గంటలకుప్రారంభం కావాల్సిన సమావేశానికి వారు వచ్చేందుకు తిరస్కరించారని ఆమె గుర్తుచేసారు. తెరవెనుక వ్యక్తుల మార్గదర్శకాలను పాటిస్తున్నారని, ఈ ప్రతినిధి బృందంలో ఎక్కువమంది చర్చలకు మద్దతిస్తున్నారని ఆమె అన్నారు. అయితే ముగ్గురిలో ఇద్దరికి బయటినుంచి మార్గదర్శకాలు వస్తున్నాయని, తమ వద్ద మొత్తం సమాచారం ఉందని అన్నారు. వైద్యులను చర్చలకు వెళ్లవద్దనే వారికి సూచనలు అందుతున్నాయని తనకు అంతా తెలుసునని ఆమె చెప్పారు. సమావేశంలో ఖాళీ కుర్చీలమధ్య ఆమెఒక్కరేకూర్చుని రెండు గంటల పాటు వేచిచూసిన తర్వాత ఆమె వేదిక హాలును వీడి వెళ్లారు. అనంతరం మీడియాతో మాటాడారు.

కాగా చర్చలకోసం 32 మంది వస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం 15 మంది మాత్రమే రావాలని, అలాగే సమావేశం వివరాలను లైవ్‌స్ట్రీమింగ్ అంటేప్రత్యక్షప్రసారం వీలుకాదని ప్రభుత్వం స్పష్టంచేసింది. ప్రత్యక్ష ప్రసారం కావాలని డిమాండ్‌చేస్తూ వైద్యుల ప్రతినిధిబృందం సమావేశపు హాలులోకి రాలేదు. సమావేశం హాలులో రెండుగంటలపాటు వేచిచూసినా వైద్యుల బృందం ఎంతకూ రాకపోవడంతో ఆమె నిష్క్రమించారు.



## బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతి భద్రతలు దారుణం

### మోడీపై ప్రియాంక, రాహుల్ ఆగ్రహం

**భోపాల్, సెప్టెంబరు 12:** మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీతోపాటు అధికార బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ఈ భయంకరమైన సంఘటన మొత్తం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న నేరాల పట్ల బిజెపి ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నదని రాహుల్‌గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. నేరస్థులు వరుస దారుణాలతో ప్రభుత్వంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఆ ఫలితమే ఈ దారుణాలు అని వ్యాఖ్యానించారు. ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన దారుణం నా హృదయాన్ని ద్రవించి వేస్తుంది. మహిళల భద్రత గురించి ప్రధాని మోడీ ప్రసంగాలు చేస్తారు. మహిళలు మాత్రం రక్షణ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నిరీక్షణ ఎప్పటికీ ముగుస్తుంది? అని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు. దేశంలో ప్రతిరోజు 86 మంది మహిళలపై నిత్యం ఎక్కడో చోట దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆర్మీ అధికారులపై దాడి, గర్ల్‌ఫ్రెండ్‌పై అత్యాచారం

## నిందితుల్లో ఇద్దరు అరెస్టు, మరో నలుగురికోసం వేట

**భోపాల్, సెప్టెంబరు 12:** రాష్ట్రంలోని ఇండోర్ నగరం సరిహద్దుల్లో ఇద్దరు యువ ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులపై ఆరేడుగురు సాయుధ దుండగులు దాడిచేసి వారిని దోపిడీచేసారు. ఇండోర్ జిల్లా సరిహద్దుల్లోని ఒక సుందర ప్రాంతానికి వీరంతా కలిసి వచ్చారు. వారిని దోపిడీ చేయడంతోపాటు మహిళల్లో ఒకరిపై సామూహిక అత్యాచారంచేసి సమీప అడవుల్లో వదిలివేసి వెళ్లిపోయారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఇండోర్ సరిహద్దుల్లోని జామ్‌గేట్ అనే పిక్నిక్ స్పాట్ వద్ద ఈ దుస్సంఘటన జరిగింది. బడ్‌గోండా పోలీస్ స్టేషన్‌పరిధిలోని ఎంహౌ సబ్ డివిజన్ పరిధిలోకి ఈప్రాంతం వస్తుంది. ఇండోర్ జిల్లాకేంద్రానికి 50 కిలో మీటర్ల దూరంలో ఈస్పాట్ ఉంది. ఇద్దరు ఆర్మీ యువ అధికారులు ఎంహౌ కంటోన్మెంట్ ప్రాంతంలో శిక్షణ పొందుతున్నారు. మంగళ వారం రాత్రిపొద్దుపోయిన తర్వాత వారిద్దరి గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి తిరిగి వస్తున్నారు. ఈసమయంలోనే ఆరేడుగురు సాయుధ దుండగులు వారిని చుట్టుముట్టారు. ఆ ప్రాంతంలోని గిరిజన గ్రూపునకు చెందినవారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఈబృందం ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులను గుర్తించి చుట్టుముట్టి వారిని తీవ్రంగా కొట్టారు. మొత్తం అందరిలో ఒక ఆర్మీ అధికారి, మహిళను ఈ దుండగులు వదిలివేసారు. భారీ సొమ్ముతో తిరిగి రావాలని లేనిపక్షంలో మరో ఇద్దరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. గంటగడిచినా వారు తిరిగి రాకపోవడంతో సాయుధులు వారి వెంట ఉన్న మహిళను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహికంగా అత్యాచారంచేసారు.

ఆర్మీ హెడ్‌క్వార్టర్లలో ఈ సమాచారం ఫిర్యాదు చేయడంతో వెంటనే స్థానిక పోలీసులను అలర్ట్ చేసారు. పోలీసుల రాకను గుర్తించిన దండగులు ఆర్మీ అధికారి ఆతనితో ఉన్న మహిళను వదిలేసి పరారయ్యారు. అయితే పోలీసులు వారిలో ఇద్దరిని అరెస్టుచేసారు. దాడి,అత్యాచారం, లైంగిక హింస, దోపిడీ వంటి నేరాలపై కేసునమోదు చేసామని, భారతీయ న్యాయసంహిత సెక్షన్ల ప్రకారం వీరిపై కేసులునమోదుచేసినట్లు తెలిపారు. అరెస్టుఅయిన ఇద్దరుకూడా తరచూ నేరాలకు పాల్పడుతున్నవారుగానే గుర్తించారు.

# రూ.2వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు

**గౌహతి, సెప్టెంబర్ 12:** అసోంలో కలకలం సృష్టించిన ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ స్కామ్‌లో ఒక నటిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నటి సుమిబోరా, ఆమె భర్త తార్కిక్ బోరాను అదుపులోకి తీసుకుందని పోలీసులు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కేసులో వీరిపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో తాజాగా వారి అరెస్టు చోటుచేసుకుంది. అసోం పోలీసులు ఇటీవల రూ.2 వేల కోట్ల కుంభకోణం గుట్టు రట్టు చేశారు. పెట్టుబడిని రెట్టింపు చేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట ప్రజల నుంచి మోసగాళ్లు సొమ్మును సమీకరించారు. ఈ కేసులో ఇప్పటికే విశాల్ ఫుకాన్‌ను అరెస్టు చేశారు. 60 రోజుల్లో పెట్టుబడులపై 30 శాతం రాబడి వస్తుందని విశాల్ నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి, అసోం చిత్ర పరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తుల్ని కూడబెట్టాడు. ఈ కుంభకోణంలో బోరా దంపతులతో పాటు మరికొందరిపైనా ఆరోపణలు వచ్చాయి. అతడి అరెస్టు తర్వాతే వీరిని పోలీసులు విచారణకు పిలిచారు.


అయితే వీరు హాజరు కాకపోవడంతో లుకౌట్ నోటీసులు జారీ చేసి, తాజాగా అదుపులోకి తీసుకున్నారు. సదరు నటి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'పరువుకు నష్టం కలిగించేలా నా కుటుంబంపై వార్తలు వస్తోన్న నేపథ్యంలో నేను పోలీసుల ముందు లొంగిపోవాలని, విచారణకు సహకరించాలని నిర్ణయించుకున్నాను. నేను ఎక్కడికి పారిపోలేదు. మీడియాలో వస్తోన్న కథనాలతో మాకు ఎదురైన వేధింపుల వల్ల మేం పబ్లిక్‌కు దూరంగా ఉన్నాం. ఆ వార్తల్లో 10 శాతం కూడా వాస్తవం లేదు' అని వెల్లడించారు. ఆమె లొంగిపోతానని చెప్పిన మరుసటి రోజే పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఇదిలా ఉంటే తొలుత మీడియా కథనాల్లో ఈ స్కామ్‌విలువ రూ.22 వేల కోట్లు అని రాగా తర్వాత ఆ మొత్తం రూ.2 వేల కోట్లుగా పేర్కొన్నాయి.

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఆమోదయోగ్యం కాదు

## దాడిలో ఐక్యరాజ్యసమితి సిబ్బంది ఆరురురు మృతి

**జెరూసలేం, సెప్టెంబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అటు గాజా ప్రజలు, ఇటు వారి సహాయార్థం సేవలందిస్తోన్న సిబ్బంది ప్రాణాల మీదకు తెస్తోంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు పాఠశాల, కొన్ని ఇళ్లపై జరిపిన వైమానిక దాడిలో 34 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆస్పత్రితెలిపింది. వారిలో తమ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి (యుఎన్) వెల్లడించింది. ఈ మేరకు యుఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'గాజాలో జరుగుతున్నది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అంతర్జాతీయ మానవతాచట్టం ఉల్లంఘనలను వెంటనేఆపాలి. యుఎన్ పాలస్తీనియన్ రిఫ్యూజీ ఏజెన్సీకి చెందిన ఆరుగురు సభ్యులు ప్రాణాలు కోల్పోయారు' అని ఆందోళన వ్యక్తం చేఉశారు. దీనిపై యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ విడిగా పోస్టు పెట్టింది. 'నుసీరత్‌లోని పలు ప్రాంతాలు, ఒక పాఠశాలపై జరిగిన వైమానిక దాడుల్లో ఆరుగురు మా సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ స్థాయిలో నష్టం జరగడం ఇదే తొలిసారి. వారంతా శరణార్థులకు సాయంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ పాఠశాలపై ఇప్పటికి ఐదుసార్లు దాడి జరిగింది. ఇక్కడ 12వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. గాజాలో ఎవరూ సురక్షితంగా లేరు. ఎవరినీ వదిలిపెట్టడం లేదు. పాఠశాలలు, పౌరులకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దాడులు జరగకూడదు. పాఠశాలలు, వాటి పక్కన ఉన్న ప్రాంతాలను ఘర్షణపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని కోరుతున్నాం' అని అభ్యర్థించింది.

ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఇటు గాజాలో.. ఇటు వెస్ట్‌బ్యాంకులో రక్తపాతం కొనసాగుతోంది. పాఠశాల నుంచి హమాస్ మిలిటెంట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని, అందుకే దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎస్ ప్రకటించింది. వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ కొనసాగుతోంది. ట్యూబస్ నగరంలో మిలిటెంట్లు లక్ష్యంగా నిర్వహించిన వైమానిక దాడిలో ఐదుగురిని హతమార్చినట్లు నెతన్యాహు సైన్యం తెలిపింది.



**అలాగైతే కాల్పుల విరమణకు మేం సిద్ధం : హమాస్**

కొత్త షరతులేవీ లేకుంటే యుఎస్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం తమకు ఆమోదయోగ్యమేనని హమాస్ వెల్లడించింది. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌తాని, ఈజిప్టు ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్బాస్ కమెల్‌తో దోహాలో జరిగిన సమావేశంలో హమాసన సీనియర్ అధికారి ఖలీల్ అల్ హయ్యా పాల్గొన్నారని, షరతులు లేని సంధికి అంగీకరించాలని తెలిపింది.



## రాహుల్‌కు రాజ్యాంగంపై కనీస అవగాహన మృగ్యం

### ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌ఖడ్ మండిపాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పరోక్షంగా రాహుల్‌పై మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. 'రాజ్యాంగం, జాతీయ ప్రయోజనాల గురించి ఆ వ్యక్తికి కనీస ఆలోచన కూడా లేదు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి శత్రువులతో చేతులు కలపడం కన్నా జుగుప్సాకరమైన అంశం మరొకటి ఉండదు. దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి. కానీ, అతడు వ్యవహరించిన తీరు బాధాకరం. దేశ స్వాతంత్ర్యం, రక్షణ కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారు. ఎందరో మహిళలు తమ భర్త, పిల్లలను కోల్పోయారు. మన జాతీయవాదాన్ని అపహాస్యం చేయలేము. దేశానికి 5 వేల యేళ్ల నాగరికత ఉందనే విషయం ఆ వ్యక్తికి అర్థకం కావడం లేదు' అని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

**ఇది ఆయన అజ్ఞానం..**

'మహనీయుల కృషి ఫలితంగా పవిత్రమైన రాజ్యాంగం అవతరించింది. కానీ, కొందరు మాత్రం దేశాన్ని విభజించాలనుకుంటున్నారు. ఇది వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోంది' అంటూ నిప్పులు చెరిగారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ అక్కడ ఆయా సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లు సహా ఇతర అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అమిత్‌షా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రిజర్వేషన్లపై తాను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తామని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధన్‌ఖడ్ కాంగ్రెస్ నేతపై ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు ప్రభుత్వం తీపి కబురు

**భువనేశ్వర్, సెప్టెంబర్ 12:** ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రూప్ సి,డి ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. వీరిని యూనిఫామ్ సర్వీసుల్లోకి నేరుగా నియమించుకొంటామని పేర్కొంది. ఇది ప్రస్తుతం అమల్లో ఉన్న ఎక్స్ సర్వీస్‌మెన్ రిజర్వేషన్‌కు అదనంగా దీనిని అమలు చేయనున్నారు. గురువారం ముఖ్యమంత్రి మోహన్ మాఝి నేతృత్వంలో కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా ఎక్స్ అగ్నివీర్ రూల్స్ 2024కు ఆమోదం తెలిపింది. పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖ, అగ్నిమాపకదళం లేదా ఇతర శాఖల్లో వీరికి అవకాశాలు లభించనున్నాయి. నియామకాల సందర్భంగా మాజీ అగ్నివీర్‌లు ఖచ్చితంగా అర్హతలను పూర్తి చేయాల్సి ఉంటుంది. వీరికి ఫిజికల్ టెస్ట్ నుంచి మినహాయింపుతోపాటు వయస్సులో మూడేళ్ల వెసులుబాటు లభించనుంది. ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వంకూడా అగ్నివీర్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలను తీసుకొంది. వీరికి కేంద్ర పారామిలిటరీ బలగాల్లో నియామకాలకు సంబంధించి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, బిఎస్‌ఎఫ్, ఆర్‌పిఎఫ్‌లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో 10 శాతం మాజీ అగ్నివీర్‌లకు రిజర్వ్ చేస్తున్నట్లు జులైలో ప్రకటించింది. త్రివిధ దళాల్లో అగ్నిపథ్ పథకాన్ని జూన్ 2022న కేంద్రం ప్రవేశపెట్టింది.

17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువత మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రంపేర్కొంది. నాలుగేళ్ల ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకొన్న అగ్నివీర్‌లకు పింఛను సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 ఏళ్ల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రిజర్వేషన్లు ప్రకటించడం మొదలుపెట్టాయి.

## మద్యంపాలసీ కేసులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** మద్యం విధానానికి సంబంధించిన సిబిఐకేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇప్పటికీ ఊరట లభించలేదు. ఈ కేసులో ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పురిజర్వుచేసింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై తీర్పును వెలువరించనున్నది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో తేదీని కూడా ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేరువేరు పిటిషన్లు దాఖలు చేసారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. కేజ్రీవాల్‌తరపున అభిషేక్ మనుసింఘ్వి వాదిస్తూ సిబిఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. మద్యం విధానంపై కేసు నమోదుచేసిన తర్వాత రెండేళ్లవరకూ సిఎంను అరెస్టుచేయలేదని, ఎప్పుడైతే ఇడి కేసులో బెయిల్ వచ్చిందో వెంటనే సిబిఐ ఇన్స్యూరెన్స్ అరెస్టుకు పాల్పడిందని, అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదని కోర్టుకు వివరించారు. మరోవైపు కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సిబిఐ వ్యతిరేకించింది. ఈకేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకువెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వుచేసింది. ఇక మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21నఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ మంజూరయింది. అయితే సిబిఐకేసులోనూ కేజ్రీవాల్ అరెస్టు అయ్యారు. గతజూన్ 27 నుంచి సిబిఐ జ్యుడిషియల్ కస్టడీలో తీహార్‌జైలులోనే ఉన్నారు.

## నమాజ్ వేళల్లో హిందూ ప్రార్థనలు ఆపేయాలి

### బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం కొత్త ఆదేశాలు



**ఢాకా, సెప్టెంబరు 12:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం హిందూ మతస్తులను దుర్గాపూజ వేడుకల్లో పెద్దఎత్తున గీతాలాపనలు, మైకులు పెట్టవద్దని ఆదేశాలు జారీచేసింది. నమాజ్, అజన్ సమయాల్లో హిందూమత ప్రార్థనలను పెద్దశబ్దంతో కొనసాగించవద్దంటూ యూనస్ తాత్కాలికప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ ఎండి జహంగీర్ ఆలమ్ చౌదరి మాట్లాడుతూ పూజా కమిటీలకు ఇప్పటికే ఆదేశాలిచ్చామని, వారి ఆవరణల్లో ఉన్న సౌండ్ వ్యవస్థలను నిలిపివేయాలని కోరామని, అజన్; నమాజ్ సమయాల్లో ఈ ప్రార్థనలు, భక్తిగీతాలాపనలు వద్దని చెప్పామన్నారు. శాంతిభద్రతలను కట్టుదిట్టంగా కొనసాగిస్తామని, ఢాకా సచివాలయం వద్ద దుర్గాపూజకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొత్తం 32,666 పూజామండపాలను బంగ్లాదేశ్ మొత్తంగా ఈ ఏడాది ఏర్పాటు చేసారని, గత ఏడాది 33,431 ఏర్పాటయితే ఈ ఏడాది మరింతగాపెరిగాయన్నారు. మైనార్టీ హిందూ మత స్తులపై బంగ్లాలో దాడులు పెరుగు తున్న తరుణంలోప్రభుత్వ ఆదేశాలు ఇపుడు మరింత హింసకు ఆజ్యం పోసేవిగా మారాయి. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ఆవామీలీగ్ పార్టీ ప్రభుత్వం పతనం అయిన తర్వాత హసీనా రాజీనామా అనంతరం మైనార్టీ హిందువులపై దాడులు విపరీతంగాపెరిగాయి. ఇటీవలే షాపోరన్ ప్రాంతంలో హిందూ ప్రార్థనా మందిరం పైనా దాడులు చేసారు. అయితే హిందూ మతస్తుల పైనా, హిందూ మందిరాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మాదేనని ఇందుకు సంబంధించి కఠిన మార్గదర్శకాలుకూడా జారీచేసినట్లు చెప్పారు.

పూజా మండపాలకు నిరంతర బందోబస్తును కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు తావులేకుండా దుర్గా పూజలను నిరాఘాటంగా చేసుకునేవీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆరిలోవలో వరుస దొంగతనాలు

**తాళాలు వేసిన ఇళ్ళులే వారి టార్గెట్ - సుమారు 12 తులాలు బంగారం, నగదు చోరీ - సంఘటన స్థలాన్ని పరిశీలించిన క్రైమ్ ఏసీపీ వెంకటరావు, సీఐ బంగారుపాప**

ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఆరిలోవలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుస చోరీలతో ప్రజలను హడలెత్తిస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ దొంగతనానికి పాల్పడతారో అని ప్రజలు భయపడుతున్నారు. గడచిన నెల రోజుల్లో ఆరిలోవలో విపరీతంగా దొంగతనాలు జరిగాయి. తాళాలు వేసిన ఇళ్ళులే వారు టార్గెట్ గా చేసుకొని చోరీలు చేస్తున్నారు. అంతేకాక రాత్రివేళల్లో వినాయకుని పందిరిలో ఉన్న హుండీలో నగదు, సెల్ ఫోన్లు దొంగిలిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఆరిలోవలో వరుస దొంగతనాలు జరగడంతో జనాలు భయబ్రాంతులకు గురవుతున్నారు. సంజయ్‌గాంధీకాలనీలో బుధవారం మధ్యాహ్నం తాళాలు వేసిన ఓ ఇంట్లో దొంగలు చొరబడి బీరువాలో ఉన్న 10 తులాల బంగారం, 10వేల నగదు అపహరించారు. ఇంటి యజమాని ఇంట్లోకి ప్రవేశించేసరికి ఇంటిలో ఉన్న సామాన్లను చిందరవందర చేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. అదే రోజున ఆరిలోవ టిబిసి పాయింట్‌లో తాళాలు వేసిన మరో ఇంట్లోకి ప్రవేశించి సుమారు 2 తులాలు బంగారం, 3వేల రూపాయలను నగదు అపహరించారు. బాధితులు ఆరిలోవ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. క్రైం ఏసీపీ ఏ. వెంకటరావు, క్రైం సీఐ బంగారుపాప ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దొంగల స్వైర విహారంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దొంగలు వరుస చోరీలకు పాల్పడి పోలీసులకు సవాళ్లు విసురుతున్నారు. ఇప్పటికైనా దొంగలను త్వరగా పట్టుకొని పోలీసులు దొంగతనాలను అరికట్టాలని ఆరిలోవప్రాంతప్రజలు కోరుకుంటున్నారు.

## వినాయచవితి వేడుకల్లో వెలగపూడి ప్రతాప్

ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ఆరిలోవ భగత్‌సింగ్‌నగర్‌లో నిర్వహిస్తున్న వినాయచవితి వేడుకల్లో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్‌బాబు పాల్గొన్నారు. ప్రతి పందిరి వద్దకు వెళ్లి వినాయకున్ని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి యల్లపల్లి సురేష్, మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి, గ్రామ ప్రెసిడెంట్ కాకర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అంశంమీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటీషన్

**విశాఖ డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ పిటిషన్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ అంశం మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై విశాఖ డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ వేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీం కోర్టు ఆమోదించిన నేపథ్యంలో తీర్పు వ్యతిరేకంగా వేదికమీదనుండి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ అధ్యక్షుడు బయ్యే మల్లయ్య విజ్ఞప్తి చేసారు. గురువారం పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు లాయర్ దిశ వడేకర్ నేతృత్వంలో డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ వేసిన రివ్యూపిటిషన్‌కు ఈ నెల వడోకిదెన డైరీ నెంబర్ 41717 కేటాయించి ఉందని తెలిపారు ఆగస్టు 21న తాము చేపట్టిన భారత్ బంద్ విజయవంతమయిందని తెలిపారు. గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన బీజేపీ కూటమికి మద్దతుగా విజయానికి కారకులయ్యారని తెలిపారు. ముందుగా ఎస్సీలలో ఉన్న కులాలలో కులగణన చేపట్టాలని మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. గత తొంభై ఏళ్ళుగా శాస్త్రీయ కులగణన జరుగలేదని ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయంగా కులగణనజరిపి అందరికీ న్యాయం చేయాలని కోరారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఇచ్చిన తీర్పును రద్దు చేసేంతవరకు తాము పోరాడతామని మల్లయ్య తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ ప్రధాన కార్యదర్శి దాకే సువర్ణరాజు, ఉపాధ్యక్షుడు దాసరి పుల్లారావు, కార్యదర్శి ఎస్.మోహన్‌బాబు, సిటీ కన్వీనర్ బొత్స రామసూర్య అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎం ఏ రాజు కో కన్వీనర్ రేబాక మధు షిప్‌యార్డ్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి కె అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధురవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

గొల్లపల్లివానిపాలెం ఫీడర్ నిర్వాహణ, చెట్లనరికివేత పనినిమిత్తంలాని ప్రతిపాదించబడింది. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 11కెవి ప్రాంతాల్లోని పాయ్యాపాలెం, గొల్లపల్లివానిపాలెం, సూర్యానగర్, భవాని నగర్, సాయి సౌదానగర్, 1, 2, 3, ఆర్‌టిసి లే అవుట్ ఏరియా శివగాయత్రి నగర్ వంటి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు అని, పరదేశిపాలెం ఫీడర్, మారికవలస సబ్‌స్టేషన్ నుండి గల 11కెవి జెకె రేవుట్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఈక్రింది ప్రాంతాలు పరదేశిపాలెం, కొత్తవలస శివలపాత పరదేశిపాలెం, దండెంగ్ యార్డ్ ఇండస్ట్రీస్ చిలుకారు లేఅవుట్, శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా వుండదు అని, మధురవాడ సబ్‌స్టేషన్ 11కెవి నగరంపాలెం ఫీడర్‌పై మరమ్మత్తులు దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును అని ఈ ప్రాంతాలు గణేష్‌నగర్, పోర్టు కోలనీ, కనకనగర్, బొట్లవానిపాలెం,స్వతంత్రనగర్ డాక్‌యార్డ్ కోలనీ,వాంబే కాలనీ, శ్రీనివాస్‌నగర్, నగరంపాలెం మొదలగు ప్రాంతాలలో విద్యుత్ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా నిలుపుదల చేయబడును అని ఆపరేషన్ ఏఈ జోన్ 3,విశాఖపట్నం, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వుంటాయని ప్రజలు ఇది గమనించాలని కోరారు.

## డ్రైడాక్ ఇండియా సదస్సుకు రామునాయుడుకు ఆహ్వానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



భారతదేశంలో అతిపెద్ద సంస్థ డీఏవీపీ యొక్క ఎగ్జిబిషన్, కాన్ఫరెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ సెక్టార్. డ్రైడాక్ ఇండియా సదస్సుకు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ రాము నాయుడుకు ఆహ్వానం అందింది. న్యూ ఢిల్లీలో జరిగే ఈ సదస్సు ఈ నెల 18 నుండి 20 వరకు యశోభూమిలో జరుగుతుంది. రామునాయుడు యొక్క విధానాలు, జేజీ స్టెప్ యులో ఎటువంటి పుస్తకాలు లేకుండా పాఠశాలలో పెంపొందించే ఉత్తమ అభ్యాసం లతో భారతీయ విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలని సిద్ధంగా ఉన్నారు. భారతదేశ తంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర విద్యావేత్తలు, విద్యా మంత్రులతో కూడా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు.

## జీవిఎంసీలోకి 64 పంచాయతీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం లోని 64పంచాయతీలు ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాలు జీవీఎంసీలో విలీనానికి ప్రతిపాదించినట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జీవీఎంసీ లో విలీనానికి ప్రతిపాదించినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జీవీఎంసీ పరిధిలోకి రానుందని వెల్లడించారు గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం మండలంలోని 26, పద్మనాభం మండలంలో 22, భీమిలి రూరల్ 16పంచాయతీలు జీవీఎంసీలో కలపడంపై ఆయా ప్రాంతాల నాయకులు ప్రజా ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలు కూడా తీసుకున్నామని వివరించారు. విలీనానికి వీరందరూ మద్దతు ప్రకటించిన తర్వాతే మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణకు లేఖ రాశానని చెప్పారు. 1.25లక్షల ఓటర్లు, 2లక్షల జనాభా గల ఈ ప్రాంతాలు విలీనం తర్వాత పట్టణీకరణ పన్నులు పెరుగుతాయని, మౌలికవసతులు మెరుగుపడతాయని ప్రకటించారు 2017లో తమ ప్రభుత్వ హయంలోనే పాల్పడి, వేపాడ, తదితర పంచాయతీల విలీనపై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని వివరించారు. మధురవాడ, భీమిలి పట్టణ ప్రాంతాలు జీవీఎంసీలో ఉండగా వీటి మధ్యలో ఉన్న ప్రాంతాలు పంచాయతీలలోఉండడం వల్ల పాలనాపరమైన ఇబ్బందులు రాకుండా విలీన ప్రతిపాదన చేశామన్నారు. విలీనం తర్వాత ఎన్‌ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకం పనులు ఆగిపోవని పేర్కొన్నారు. 2026 మార్చి నాటికి ప్రారంభమయ్యే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు తగ్గ మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు సమాంతరంగా ఎలివేటెడ్ కారిడార్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు మెట్రో పనుల ప్రణాళిక కూడా రూపొందించాలని చెప్పారు. అభివృద్ధిలో భాగంగానే భీమిలి మెయిన్‌రోడ్డు బీచ్ రోడ్డు లక్ష్మీనరసింహ స్వామి ఆలయం రోడ్డులను విస్తరిస్తున్నామని తెలిపారు.

### వైసీపీని బ్యాన్ చెయ్యాలి

వరదల్లో ప్రజలను ఆదుకోకపోగా, సహాయక చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీపై బ్యాన్ విధించాలని గంటా డిమాండ్ చేశారు జగన్ ఆరోపించిన మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ పదం మొదటిసారి వింటున్నానని ప్రకృతి విలయాలు వస్తే ఎలా నియంత్రించగలరని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇంటిని కాపాడుకోవడానికి వరద నీటిని మళ్లించడం వల్ల విజయవాడకు వరదలు వచ్చాయనడం బుడమేరు వాగును నదిగా ప్రస్తావించిన జగన్మోహన్‌రెడ్డి అవగాహనపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వేలాదిమంది ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోకుండా బెంగళూరులో ఉన్న జగన్ ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడంపై విమర్శలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సినిమా ఇమేజ్ గల పవన్‌కళ్యాణ్ పాల్గొంటే వరద సహాయ కార్యక్రమాల్లో తొక్కిసలాట జరిగే అవకాశం ఉందనే వరద ఏర్పాట్లను పరోక్షంగా పర్యవేక్షించారని దాన్ని కూడా రాజకీయం చేసిన కుసంస్కారి జగన్ అని దుయ్యబట్టారు.

### రోల్‌మోడల్ సీఎం చంద్రబాబు

ప్రకృతి విపత్తు నుంచి ప్రజలను త్వరితగతిన తేరుకునేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచానికే రోల్ మోడల్ గా నిలిచారని గంటా శ్రీనివాస్ ప్రసంశించారు. 11రోజుల పాటు కలెక్టరేట్ లోనే ఉండిడ్రోన్లు సీసీ కెమెరాల వంటి టెక్నాలజీ సహకారంతో వరద సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించారన్నారు. వరదల్లో ఎన్టీఆర్ఎఫ్ బృందాలు ప్రాణాలు తెగించి చేసిన సేవలను శ్లాఘించారు. వైసీపీ మునిగిపోయిన నావ అని పేర్కొంటూ టిడిపి గేట్లు తెరిస్తే ఆ పార్టీలో జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే మిగులుతారని చెప్పారు.

### సాయిరెడ్డి ఎపిసోడ్‌లో ఇది ఆరంభమే

భీమిలి తీరంలో విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బీచ్‌లో నిర్మించిన ప్రహరీ కూల్చివేతపై మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని వ్యాఖ్యానించారు. వైసీపీ పెద్దలు బెదరించి భూములు రాయించుకున్నారని అవన్నీ వైజాగ్ ఫైల్స పేరిట బహిర్గతం చేస్తామని గంటా చెప్పారు. వైసీపీ అరాచకాలపై ఫిర్యాదు కౌంటర్ పెడితే వేలాది ఫిర్యాదులు వెల్లువెత్తుతాయన్నారు. కొండలు, వాగులు, నదీ పరీవాహక ప్రాంతాల్లో భూకబ్జాలు చేసిన వారిని కట్టడి చేయడానికి హైదారాబాద్‌లో హైడ్రా తరహా కఠిన మైన విధానం రాష్ట్రంలో కూడా ఉండాలని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు జనసేన నాయకులు పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లోడగల అప్పారావు పాల్గొన్నారు.

## బీసీజి వ్యాక్సినేషన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సచివాలయంలో యాన్మస్ వ్యాక్సినేషన్

మధురవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



60సంవత్సరాలు దాటిన వృద్ధులకు 18సంవత్సరం దాటిన పొగతతాగే వారికి షుగర్ వ్యాధిగ్రస్తులకి అలాగే లాస్ట్ ఫైవ్ ఇయర్స్ టీబీ పేషెంట్లు ఫ్యామిలీ మెంబర్స్‌కి గత ఐదు సంవత్సరాలలో టీడీ మందులు వాటి టీడీ వ్యాధితగ్గిన పెషంట్లకి బీసీజి వ్యాక్సినేషన్ వేస్తారు. పై ఏవ అర్హత ఉన్నా ప్రతి గవర్నమెంట్ సచివాలయంలో బీసీజీ వ్యాక్సిన్ వేయబడును అని మధురవాడ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ప్రశాంతి చెప్పారు. ఈకార్యక్రమంలో మధురవాడ టీబి యూనిట్ సీనియర్ టీడీ ల్యాబ్ సూపర్వైజర్ వి వీరబ్రహ్మం హాజరవ్వడం జరిగింది.

## కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ఎన్నికపై బిసి సంఘం హర్షం

జగదాంబ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర టైగర్ స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు ముద్దుబిడ్డ, బిసి నాయకులు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆసియా పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా ఎన్నికవ్వడం ఉత్తరాంధ్రకే గర్వకారణమని విశాఖ జిల్లా బిసి సమైక్య సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి, విశాఖజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు హర్షం వ్యక్తం చేసారు. భవిష్యత్‌లో యువతకు ఆదర్శంగా నిలిచి మరిన్న పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని నరవపైడిరాజు అభిలషించారు.

## వెనుకబడిన కులాల సంక్షేమానికి కృషి చేస్తా

**జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అస్లింఖాన్**

జగదాంబ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మైనార్టీలంటే ముస్లింలు మాత్రమే కాదని వెనుకబడిన కులాల సంక్షేమానికి కృషిచేస్తామని రాష్ట్ర మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అస్లంఖాన్ స్పష్టంచేసారు.గురువారం ఉదయం చినవాల్తేరు తమిళ్‌స్ట్రీట్‌లోని 21వ వార్డు సమితి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అస్లింఖాన్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. ప్రముఖ సంఘసేవకులు, సమితి జిల్లా ప్రధానకార్యదర్శి మహ్మద్‌గౌష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తామని, విజయవాడలో భారీ వరద భాధితులకు సమితి ద్వారా భోజనాలు, నిత్యావసర సామాగ్రి అందచేసామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సలీం, కళాసంస్థల ప్రతినిధి చెన్నాతిరుమలరావు, దళిత సంఘాల నాయకులు నీలాపు వెంకటరావు,రైల్వేప్రసాద్‌లతోపాటు ఇతర కులాల నాయకులు పాల్గొన్నారు.

## జేసిఐ వైజాగ్ అచీవర్స్ ఆధ్వర్యంలో జేసిఐవీక్

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త




జేసిఐ వైజాగ్ అచీవర్స్ ప్రెసిడెంట్ బి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జేసిఐ వీక్‌లో భాగంగా 4వరోజు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. దానిలో భాగంగా భాగస్వామ్యం నాయకత్వం లక్షణాలు అనే అంశంలో వ్యక్తిత్వ పోటీలలో ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్ధులుకు సత్కరించారు. రోసరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థి మాస్టర్ వి సందీప్ ఉత్తమ విద్యార్ధి అవార్డును సొంతం చేసుకున్నాడు. ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో వాయిస్‌ఆఫ్ యూత్ అంశంలో యువతలో విద్య ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతూకం చేయడం విద్యావేత్తలకు మించిన జ్ఞానాన్ని పొందడంపై అంశంపై పోటీ చేపట్టారు. ఈకార్యక్రమంలో జేసిఐవీక్ చైర్మన్ డా.ఆర్ఎస్ వి సోమశేఖర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్ సభ్యులు, నాగభూషణ్ డాక్టర్ పర్వీన్ పలువురు విద్యార్ధులు సిబ్బంది జెసిఐ వైజాగ్ అచీవర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఇన్ క్రిస్టియన్ క్రికెట్ లీగ్ సీజన్4 విజేతగా గుడ్‌షెపర్డ్ లూథరన్ చర్చ్

**రన్నర్స్‌గా ట్రూలైట్స్ చర్చ్**

జగదాంబ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



స్థానిక విడిసిఎ క్రికెట్ మైదానంలో గత మూడు రోజులుగా యునైటెడ్ ఇన్ క్రైస్ట్ క్రిస్టియన్ క్రికెట్ లీగ్ సీజన్4 ఆధ్వర్యంలో జరిగిన ఫైనల్ మ్యాచ్లో గుడ్‌షెపర్డ్ లూథరన్‌చర్చి విన్నర్స్‌గా నిలిచారు. రన్నర్స్‌గా ట్రూలైట్స్ చర్చ్ నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు బొల్లవరపు జాన్‌వెస్లీ విజేతలకు బహుమతులు అందచేసారు. విన్నర్స్‌గా నలిచిన జట్టులోని సభ్యులంతా సమిష్టిగా పోరాడినందుకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, ఓడిన జట్టు కూడా సమానమేనని భావన క్రీడాకారుల్లో ఉన్నప్పుడే అత్యున్నత స్థానాలకు చేరుతారన్నారు. రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు బడియా జగన్నాధరావు బహుమతి ప్రదానం చేసారు. మేన్ ఆఫ్ ది సిరీస్ టోర్నమెంట్ కు ఆక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి,వండర్ కిడ్ మండపాక నేతన్ ఐజక్ బహుమతి ప్రదానంచేసారు.అదేవిధంగా ఫైనల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు శ్రావణ్‌కు, ఎం ప్రసాద్ అందచేసారు. మొత్తం 21 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో విశాఖలోని ప్రముఖ క్రిస్టియన్ చర్చిల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సునీల్ ఐజక్ కరుణాకర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులను అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు.ఈ టోర్నీకి కామెంటేటర్లుగా శిరోప్రతిభ, దయానాస్మిత్ వ్యవహరించారు. అంపైర్లుగా గుడివాడ సునీల్, శిరోమణిరావు వ్యవహరించారు.

## వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి వివిధ శాఖలు ఆన్లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

**జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు**

మధురవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



విశాఖ పట్టణ గ్రామీణ ప్రాంతములనందు నడుపబడుచున్న ఆసుపత్రులు క్లినిక్లు, ల్యాబ్‌లు స్కానింగ్ కేంద్రములు ఫెర్టిలిటీ కేంద్రములు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆన్లైన్ నందు రిజిస్టర్ చేసకోవాలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు క్లినిక్లు ల్యాబ్‌లు స్కానింగ్ కేంద్రములు ఫెర్టిలిటీ కేంద్రములు మొదలగువాటిపై, కినిక్లు ల్యాబ్ వాళ్ళందరూ ఆన్లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://క్లినికల్‌ఎస్‌టియాక్ట్.ఏపి.జీవోవి.ఇన్/స్కానింగ్ కేంద్రములు కొరకు ఆన్లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://పిసిపిఎన్‌డిటి. ఏపి. జీవోవి.ఇన్ రిజిస్టర్ చేసుకోవాలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీస్ జీపును ఢీకొన్న కారు

ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలోవ గ్రేహౌండ్ సిబ్బంది వెళ్తున్న జీపును కారుఢీకొంది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమంతవాక బీఆర్‌టీఎస్ రోడ్డులో గురువారం మద్యాహ్నం గ్రేహౌండ్స్ జీపును అదే రోడ్డు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పోలీసు జీపులో ఉన్న డ్రైవరుకు స్వల్పగాయాలు అయ్యాయి. దీంతో దగ్గరలో ఉన్న ఆసుపత్రికు డ్రైవరును తరలించారు. కారులో అదే విధంగా జీపులో ఉన్న పోలీసులు స్వల్పగాయాలుతో బయటపడ్డారు.


వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ నేను, అనిల్ కుమార్ నెవటియా S/o దివంగత సీతారాం నెవటియా 19-05-1968న జన్మించిన డోర్ నెం. 7-5-172(7) 401, బీచ్ రోడ్, పాండురంగాపురం, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్ భారతదేశం, నా పేరు మార్చుకున్నాము **అనిల్ నెవాటియాకు** 11-09-2024 తేదీ నాటి అఫిడవిట్‌ను విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. **(Ro.No.23501)**

★ **I, Anil Kumar Nevatia** S/o late Sitaram Nevatia born on 19-05-1968 residing at Door No. 7-5-172(7) 401, beach Road, Pandurangapuram, Visakhapatnam-530003, Andhra Pradesh India, have changed my name to Anil Nevatia vide affidavit dated 11-09-2024 at Visakhapatnam, Andhra Pradesh. **(Ro.No.23505)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## శ్రీభరత్‌తో ముస్లిం పెద్దల ముఖాముఖి

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖలోని స్ధానిక జగదాంబ సమీపంలో గల మక్కా మసీదు ఆవరణలో ముస్లిం పెద్దల ముఖాముఖి సమావేశంలో ఎంపి ఎమ్ శ్రీభరత్ గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా మక్కామసీదు కమిటీ సభ్యులు వివిధ అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంగటి దిబ్బ వక్ఫ్‌బోర్డు భూముల ఆక్రమణ మధురవాడ వద్ద స్థల కేటాంయుంపు వంటి అంశా లతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వక్ఫబోర్డు సవరణలపై తమ అభిప్రా యాన్ని మక్కా మసీదు కమిటీ సభ్యులు ఆయనకు వినతిపత్రంగా సమర్పించారు. సభ్యులు లెవనె త్తిన అంశాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి రాష్ట్ర మహాసచివు నజీర్, దక్షిణ ఇన్‌చార్జి శీతారామరాజు సుధాకర్, మక్కామసీదు అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముజీర్ కార్యదర్శి సయ్యద్ అమీర్జాన్ కోశాధికారి మహ్మద్ మొహియుద్దీన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో ఆదివారం హంగామా

ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

జీ తెలుగు ఈ ఆదివారం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైందని థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమా భోళా శంకర్‌ను వరల్డ్ ప్రీమియర్‌గా ఆదివారం అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. అంతేకాదు చిన్న పిల్లల్లోని టాలెంట్ని ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 తుది అంకానికి చేరుకుందని ఆలోచింపజేసే స్కిట్స్, చిచ్చర పిడుగుల ప్రదర్శనతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన డ్రామా జూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలే రెండు భాగాలుగా ప్రసారం కానుందన్నారు. మెగాస్టార్ చిరంజీవి, తమన్నా, కీర్తి సురేష్ నటించిన భోళా శంకర్ సెప్టెంబర్ 15, ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు, డ్రామా జూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలేపార్ట్ 1 రాత్రి 9గంటలకు, ప్రసారమవుతాయని, జీ తెలుగు అందిస్తున్న ఆదివారం హంగామా మెగామూవీ భోళా శంకర్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్తో ప్రారంభం కానుందన్నారు. అంతేకాదు సీరియల్స్ మేఘసందేశం, పడమటిసంధ్యారాగం ప్రత్యేక ఎపిసోడ్ మహాసంగమం ఈ నెల 14,15 తేదీల్లో రాత్రి 7:30 గంటలకు ప్రసారం కానుందన్నారు.

## ఆన్‌లైన్ షాపింగ్ గమ్యస్థానంగా అమెజాన్‌కి ఆదరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భారతదేశం పండుగల వార్షిక సీజన్ కోసం సిద్ధమవుడంతో కస్టమర్లు ఈ ఏడాది పండుగ షాపింగ్ కోసం ఉత్సుక్త చూపిస్తున్నారని అమెజాన్ ఇండియా ప్రారంభించిన ఐపీఎస్ఓఎస రీసెర్చ్ ప్రైవేటు లిమిటెడ్ అధ్యయనం వెల్లడించింది.సర్వే చేయబడిన ప్రజలలో రాబోయే పండగల కోసం 89శాతం తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేసారు. ఈ పండుగ సీజన్‌లో ఆన్ లైన్‌లో షాపింగ్ చేయడానికి 71శాతం మంది తమ ఉద్దేశ్యాన్ని సూచించారు. వినియెగదారు ఆత్మవిశ్వాసం షాపింగ్ చేయడంలో సంసిద్ధతలో పెంపుదలను చూపిస్తూ పాల్గొన్న ప్రజలలో సుమారు 50శాతం మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలని ఉద్దేశ్యాన్ని వ్యక్తం చేశారు. గత ఏడాదితో పోల్చినప్పుడు ఆన్‌లైన్ పండుగ షాపింగ్ పై మరింత ఖర్చు చేయాలని కోరుకుంటున్నామని వెల్లడించారు. అమెజాన్ షాపింగ్‌లో ప్రాధాన్యత ఇవ్వబడిన గమ్యస్థానంగా ఉందని కూడా ఈ అధ్యయనం వెల్లడించింది. తమ పండుగ అవసరాల కోసం 73శాతంకి పైగా ప్రజలు అమెజాన్‌ను విశ్వవిస్తున్నామని చెప్పారు. దీనిని అత్యంత నమ్మకమైన, విశ్వసించదగిన ఆన్‌లైన్ షాపింగ్ గమ్యస్థానాలలో ఒకటిగా భావించారు.

## సరికొత్త టాలీ ప్రైమ్ 5.0 ఆవిష్కరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎంఎస్ఎంఈ రంగ సాధికారత కోసం చేస్తున్న నిరంతర కృషితో టాలీ కనెక్ట్ చేయబడిన సేవల సూట్‌ను మరింత మెరుగుపరుస్తూ టాలీ సొల్యూషన్స్ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా సరికొత్త టాలీ ప్రైమ్ 5.0ని విడుదల చేసినట్లు వెల్లడించింది. వ్యాపార నిర్వహణ సాఫ్ట్‌వేర్‌ను అందించే ప్రముఖ సాంకేతిక సంస్థ లాలీ ఇప్పుడు ఏపిఐ ఆధారిత పన్ను ఫైలింగ్‌లో కనెక్ట్ చేయబడిన సేవల్లో కొత్త నామూనాను తీసుకువస్తుంది. ఈవిడుదల ఇ ఇన్‌వాయిసింగ్, ఇ-వే బిల్లు ఉత్పత్తి సామర్థ్యం వాట్సాప్ ఇంటిగ్రేషన్ మొదలైనవాటిని కలిగి ఉన్న టాలి కనెక్ట్ చేయబడిని అనుభవాన్ని మరింత బలపరుస్తుంది. అదనంగా మధ్యప్రాచ్యం బంగ్లాదేశ్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరిస్తూటాలీ ప్రైమ్ 5.0 అధునాతన బహుళ భాషా సామర్థ్యాలను జోడిస్తుంది ఫొనెటిక్ మద్దతుతో అరబిక్ బంగ్లా భాషా ఇంటర్‌ఫేస్‌లకు ఇది విస్తరించింది కొత్త సొల్యూషన్ జిఎస్‌టి పోర్టల్ కి డైరెక్ట్ కనెక్ట్‌తో సహా అనేక ప్రత్యేక ఫీచర్‌లను కలిగి వుంది. వీటిలో వేగంగా డేటా డౌన్ లోడ్, అప్‌లోడ్ చేయటం జిఎస్‌టిఆర్ 1 రిటర్న్ ఫైలింగ్ నూతన రికాన్ ఫ్లెక్సిబిలిటీస్ జిఎస్‌టిఆర్ 1రికాన్ జిఎస్‌టిఆర్ 3బి రికాన్ ఫీచర్స్ టాలీకి వినూత్నమైన ఫీచర్స్ లెడ్జర్ సృష్టిలో రిస్క్ ఐడెంటిఫికేషన్ వద్ద పన్ను క్రెడిట్ వంటివి వున్నాయ.

## బుద్ధగయ విముక్తి ఆందోళనను టివి ఛానెళ్ళు ప్రసారం చేయాలి

**రాష్ట్ర కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్**

జగదాంబ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భారత జాతీయ టివి ఛానళ్ళు బుద్ధ గయ విముక్తి ఆందోళనను బహిర్గతం చేయకూడదంటున్నాయని,టివి చానెళ్ళు తప్పనిసరిగా ఈ విషయాన్ని ప్రసారం చేయాలని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ విజ్ఞప్తిచేసారు. దేవాలయాలకు చిన్న నష్టం జరిగినా, ఒక సంఘటన జరిగినా స్పందించే ఈ టివి ఛానెళ్ళు బుద్ధగయ విముక్తి ఆందోళనను కూడా బహిర్గతం చేయాలని డిమాండ్ చేసారు. బుద్ధ గయ ఆక్రమణ, రపపంచమే కాదు భారతీయ బౌద్దులమైన మనకు కూడా తెలియని విషయం, ఎప్పుడు వెల్లడించలేదు ఈ రోజున ఆలిండియా బౌద్ధ వేదిక ఈ విషయాన్ని వెల్లడించిందన్నారు. బౌద్ధ గయా విముక్తి కోసం చారిత్రక ఉద్యమం యొక్క స్వరం అని బౌద్ధ సంఘ సంస్థల ప్రతినిధుల ఇల్ళు నుండి పెరగడం ప్రారంభ మయ్యింది. అన్ని బౌద్ధ సంఘ సంస్థలు బౌద్ధ గయాను విముక్తిచేయడం తమ కర్తవ్యంగా భావిస్తాయన్నారు. మరుగున పడిన మా ఉద్యమంను జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ స్వరం ఎత్తాలని రాష్ట్ర కార్యదర్శి బోరవేణుగోపాల్ గౌతమ్ పిలుపునిచ్చారు. పురస్కరించుకుని ఈనెల 14న సాయంత్రం 5.30 గంటలకు ఎంవిపి కాలనీ అప్పుఘర బుద్ధ విగ్రహం వద్ద నుండి జరగనున్న 'శాంతియుత కొవ్వొత్తుల ప్రదర్శన'లో ప్రతి ఒక్క బుద్దిస్టులు పాల్గొని విజయవంతంచేయాలని బోర వేణుగోపాల్ గౌతమ్ కోరారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

టు
(1) **మెసర్స్ గాయత్రి సీ ఫుడ్స్**, ప్లాట్ నెం. 52, ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఏరియా, సర్పవరం, కాకినాడ-533003 (2) **శ్రీ వెలగ వెంకట రమణ**, తండ్రి వెంకటేశ్వర రావు, డి.నెం. 3-302, రోడ్ నెం.5, గంగరాజునగర్, రమణయ్యపేట, కాకినాడ-533005 మరియు సహ (3) **శ్రీ పోలోజు మదన మోహన్‌రావు**, తండ్రి లేటు వీరాచారి, డి.నెం. 50-48-7, మొదటి అంతస్తు, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (4) **శ్రీ పోలోజు విక్రమ్**, తండ్రి మదన్ మోహన్‌రావు, డి.నెం. 50-48-7, మొదటి అంతస్తు, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013

**డియర్ సార్/మేడమ్**

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ పోలోజు మదన మోహన్‌రావు మరియు శ్రీ పోలోజు విక్రమ్ గారికి చెందిన ఆస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. **03-04-2021**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి వారు **29-11-2021** న స్వాధీన పరుచుకున్నారు.

2. సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు** :హనుమాన్ టెక్డి, హైదరాబాద్ వద్ద ఇంటి నెం. 4-1-23/ఎ కలిగిన మొత్తం 376 చ॥గ॥లలో 75 చ॥గ॥లు అవిభాజ్యపు భాగంతో సెల్లార్, గ్రౌండ్ మరియు మూడు అప్పర్ ఫ్లోర్‌లతో "ఎమ్ఎమ్ఆర్ టవర్స్" కమర్షియల్ భవనం నందలి 2400 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో కూడిన రెండవ అంతస్తు మొత్తం శ్రీ పోలోజు మదన్ మోహనరావు మరియు శ్రీ పోలోజు విక్రమ్‌ల గారికి చెందినది. **భవనమునకు హద్దులు** : తూర్పు : 60 అ॥ల వెడల్పు రోడ్, పడమర : అస్కర్ యార్ జంగ్ అపార్ట్‌మెంట్స్, ఉత్తరం : ఇంటి నెం. 4-1-22, దక్షిణం : ఇంటి నెం. 4-1-24. **2వ అంతస్తుకు హద్దులు** : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, లిఫ్టు మరియు మెట్లు, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, **(గిఫ్టుడీడ్ నెం. 612/2007, తేది. 02-03-2007)**

తేది. 02-09-2024, ప్రదేశం : విశాఖపట్నం — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

టు
మెసర్స్ ఎమ్.ఎస్.కన్‌స్ట్రక్షన్స్, డి.నెం. 5-5-17/1, ముస్తఫానగర్, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507001.
**పార్టనర్స్ చిరునామా : 1) శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్**, డి.నెం. 10-51-12-7, ఫ్లాట్ నెం. 1సి, ప్రగతి రాయల్ అపార్ట్‌మెంట్, లతా హాస్పిటల్ దగ్గర, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. (2) **శ్రీమతి ముక్తియార్ బేగం**, భర్త ఇస్మాయిల్ ఖాన్, డి.నెం.1-165, వుయ్యూరు, కృష్ణా జిల్లా-521165.

**డియర్ సార్/మేడమ్**

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్ మరియు శ్రీమతి ముక్తియా బేగం గార్లకు చెందిన ఆస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డాబాగార్డెన్స్ బ్రాంచి, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. **30-01-2023**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి వారు **17-08-2023 & 19-08-2023**న స్వాధీన పరుచుకున్నారు.

2. సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**ఆస్థి నెం. 1 (క్రయదస్తావేజు నెం. 4833/2004) షెడ్యూలు - ఎ** : విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వాల్తేర్ వార్డు, టి.యస్ నెం. 78, బ్లాక్ నెం.9, ప్లాట్ నెంబర్లు 5,6 & 7 కలిగిన ఎకరా 1999.98 చ॥గ॥ల భూమి. **హద్దులు** : తూర్పు : లతా హాస్పిటల్ రోడ్, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం. 4, ఉత్తరం : ఇతరుల భవనం.
**షెడ్యూలు -బి** : మొత్తం 1999.98చ॥గ॥లు లేదా 1672.243 చ॥మీ॥లలో 45 చ॥గ॥లు లేదా 37.625 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు భాగంతో "రాయల్" గ్రౌండ్ ఫ్లోర్ (లెవల్ -1)లో 1325 చ॥అ॥ల ఫ్లాట్ నెం. 1సి (బాల్కానీలు, కారిడార్లు మరియు ఇతర కామన్ ఏరియాలతో కలిపి) **హద్దులు** : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్ ఫేసింగ్ రోడ్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఎంట్రన్స్ మరియు కామన్ కారిడార్.
**ఆస్థి నెం. 2 (దస్తావేజు నెం.1137/1978, తేది. 27-03-1978)**: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్ రిజిస్ట్రార్ లిమిట్స్, రఘు గార్డెన్ రోడ్, ఫరూఖ్‌నగర్, ఆర్.యస్ నెం. 229/2, ప్రస్తుత డోర్ నెం. 74-31/3-10 వద్ద 302.58 చ॥గ॥లు లేదా 6230.00 చ॥లింకులు లేదా 0.0253 హెక్టార్లలలో 2092 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి భవనం (గ్రౌండ్ ఫ్లోర్ -777 చ॥అ॥లు + మొదటి అంతస్తు-777 చ॥అ॥లు + రెండవ అంతస్తు-538 చ॥అ॥లు).
**దస్తావేజు నెం.1137/1978, తేది. 27-03-1978 ప్రకారం హద్దులు** : తూర్పు : ధనేకుల విమలమ్మ ప్రక్కన ఉన్న ఉమ్మడి బోదె కాలువ, దక్షిణం : అమ్మకందారుని యొక్క మిగిలిన భూమి, పడమర : రజియాబి గారికి అమ్మిన భూమి, ఉత్తరం : షేక్ ఆలీ యొక్క భూమి.
**అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం ప్రస్తుత హద్దులు** : తూర్పు : ధనేకుల విమలమ్మ యొక్క ఆస్థి, దక్షిణం : ఇతరుల ఆస్థి, పడమర : 20.0 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : షేక్ ఆలీ యొక్క ఆస్థి.
**ఆస్థి నెం. 3 (దస్తావేజు నెం.2480/2010, తేది. 07-06-2010)**: కృష్ణా జిల్లా, ఉయ్యూరు నగర పంచాయితీ మరియు మండలం, వల్లూరు రోడ్, ఆర్.యస్ నెం. 1026/3, అసెస్‌మెంట్ నెం. 1144009044, రెవెన్యూ వార్డు నెం. 17, డోర్ నెం. 7-164 వద్ద 672.60 చ॥గ॥లు లేదా 562.30 చ॥మీ॥ల స్థలంలో ఏసి షీట్ షెడ్. హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్ - 78.60 అ॥లు, దక్షిణం : మేరుగ కోదండరామ కోటేశ్వరరావు యొక్క స్థలం-75.60 అ॥లు, పడమర : గెడ్డం సుబ్బారావు వగైరాల స్థలం-85.60 అ॥లు, ఉత్తరం : గట్టా లక్ష్మీ సుజాత యొక్క స్థలం- 72.20 అ॥లు.

తేది. 31-08-2024, ప్రదేశం : విశాఖపట్నం — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## తండ్రికి నివాళి అర్పించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, సెప్టెంబర్12, ప్రభాతవార్త : రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి తండ్రి చింతకాయల వరహాలదొర 51వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అయ్యన్నతో పాటు ఆయన సతీమణి పద్మావతి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని వరహాల దొర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

## శ్రీభరత్‌తో ముస్లింపెద్దల ముఖాముఖి

- పలు సమస్యలను విన్నవించిన మక్కా మసీదు కమిటీ సభ్యులు
- పరిష్కరిస్తానని ఎంపి హామీ



6లో

## జివిఎంసిలోకి 64 పంచాయతీలు



- ఎయిర్‌పోర్టు పనులతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన మొదలు కావాలి
- భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

6లో

## విద్యాగణపతిగా సంపత్ వినాయకుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

శ్రీవిద్యాగణపతిగా శ్రీ సంపత్ వినాయగర్ స్వామి గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తుల వచ్చి దర్శించుకున్నారు. గణపతి హోమం నాదస్వర కచేరి ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణసేవ 2500 మందికి చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి. తదుపరి విద్యాగణపతి అవతారంలో విశేష అలంకరణ స్వామి వారికి నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కే. శిరీష, ఫ్యామిలీ ఫౌండర్ నెంబర్ టి ఆర్ చోలాన్, దేవాలయ సిబ్బంది, జి. గోవిందరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వరద బాధితులకు సరుకులు

- అందజేసిన హోంమంత్రి వంగలపూడి అనిత



8లో

# ధైర్యంగా ఉండండి

- అల్లూరి కలెక్టర్ దినేష్‌కుమార్
- చత్రాపల్లిలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతం సందర్శన
- ప్రభుత్వం తరపున అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని భరోసా



9లో

## విజయవాడలో ముమ్మరంగా పూడికతీత పనులు



9లో

- జివిఎంపి కమిషనర్ సంపత్ కుమార్
- యుద్ధప్రాతిపదికన తొలగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారని తెలిపిన కమిషనర్

## ఇండియన్ నేవీ ,డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో క్షిపణి ప్రయోగం విజయవంతం

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఇండియన్ నేవీ, డీఆర్‌డీఓ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన క్షిపణి ప్రయోగం విజయవంతం అయ్యింది. గురువారం ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ విమాన పరీక్షను నిర్వహించారు. తక్కువ ఎత్తులో ఎగురుతున్న హైస్పీడ్ వైమానిక లక్ష్యాన్ని చేరుకుని భూమి ఆధారిత నిలువు లాంచర్ నుంచి విమాన పరీక్ష జరిగింది. క్షిపణి వ్యవస్థ లక్ష్యాన్ని ట్రాక్ చేయడంలో విజయం సాధించారు. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ డీఆర్‌డీఓ, నౌకాదళాన్ని ప్రశంసించారు. ఇందులో పలువురు రక్షణ శాఖ అధికారులు ఉన్నారు.

## 2,970 మంది డ్రైవింగ్ లైసెన్సులు 3 నెలలపాటు సస్పెండ్



9లో

- ఉప రవాణా కమిషనర్ రాజారత్నం
- పలుచోట్ల ముమ్మరంగా తనిఖీలు

## రేపటి నుంచి ఉపమాకలో అందుబాటులోకి టిటిడి లడ్డూలు



8లో

## సీతారాం ఏచూరి మృతిపై.. ముత్తంశెట్టి శ్రీనివాస్ సంతాపం

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు, కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల వైసిపి నేత, మాజీమంత్రి, భీమిలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపోరాట యోధులకు మరణం ఉండదని, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడని, నేను మంచి మిత్రుడుని కోల్పోయానని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు.

## నేడు మూడు మండలాలకు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి, సెప్టెంబరు13 తేదీ శుక్రవారం నేషనల్ హైవే రోడ్ల విస్తరణ లో భాగంగా మరియు లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్ ) ,వై.రామవరం, అడ్డతీగల మరియు రాజవొమ్మంగి మండలము పరిధిలోని అన్ని గ్రామాలకు ఉ.08.00 గం. నుండి మ.02.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరంచ వలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.డి యూసఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. దివాకర్ తెలిపారు

## తోట నగేష్‌ను సత్కరించిన కూటమి నాయకులు..



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతదేశ రాజధాని ఢిల్లీలో అదిలీ ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ అందుకున్న సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ అవార్డును పురస్కరించుకొని పాయకరావుపేట నియోజకవర్గం చెందిన కూటమి నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, మీగడ సత్యనారాయణమూర్తి ,పోలనాటి నానాజీ ,కర్రీ వెంకట సత్యనారాయణ ,దిలీప్ తదితరులు ఉన్నారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన పేట టిడిపి నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం సాయంత్రం కలిశారు. పార్టీకి సంబంధించిన పలు విషయాలు ఆయనతో మాట్లాడారు. కలసిన వారిలో టిడిపి నాయకులు గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), నరిసే దిలీప్ తో పాటు పలువురు ఉన్నారు.

## మంచినీటి సరఫరాలో పాల్గొన్న జనసేన నాయకులు..

### సంతృప్తి చెందిన గ్రామస్తులు.. ప్రజావాణి విశేష స్పందన..

నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య జనసేన పార్టీ దృష్టికి రావడంతో స్పందించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు తక్షణమే ఆ గ్రామంలో ట్రాక్టర్ల ద్వారా తాగునీటిని గురువారం సరఫరా చేశారు , స్పందించి త్రాగునీటిని సరఫరా చేసిన శివ దత్త తో పాటు జనసేన పార్టీ నాయకులను గ్రామస్తులు అభినందించారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నజనవాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. నక్కపల్లి పార్టీ కార్యాలయం కేంద్రంగా ఇప్పటివరకు 50 సమస్యలపై ఫిర్యాదులు అందని 30 సమస్యలు ఆయా శాఖల అధికారులకు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని శివ దత్తు తెలిపారు. మండలంలోని నెల్లిపూడి కి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ లో చేరగా వారికి శివ దత్తు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, దావరాసింగ్ రాజా, బంగారి రాజు, చిన్న, సుంకర సాయి, లోవరాజు, శ్రీను, సాయి, బాబ్జి, పాల్గొన్నారు.

## కేఎన్ఆర్ ఆధ్వర్యాన చురుకుగా బిజెపి సభ్యత్వ నమోదు

గాజువాక, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలు నాయకులు సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేస్తున్నామని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. పార్టీ పెద్దల సూచనల మేరకు ఇప్పటికే ఇరవై వార్డుల్లో ఐదు వేలకు పైగా సభ్యత్వం చేసామని అన్నారు. గురువారం సందరయ్యకోలనీ వడ్లపూడి అక్కిరెడ్డిపాలెం గంగవరం చినగంట్యాడలో జరిగిన సభ్యత్వ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలిస్తూ ఆయా మండల వార్డు అధ్యక్షులకు పలు సలహాలు సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులు కృష్ణంరాజు , బాటా శ్రీనులను నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంకి కన్వీనర్ ,సహకన్వీనర్లుగా మండల అధ్యక్షులను , వార్డు అధ్యక్షులను శక్తి కేంద్ర ప్రముఖులను ఆయా మండల , వార్డుల కన్వీనర్లు, సహకన్వీనర్లుగా నియమించినట్లు తెలిపారు.కార్యక్రమంలో జగదీష్, మనోహర్, నాయుడు, రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యకర్తలకు సభ్యత్వం కాపీలను అందజేసారు.

## 74వ వార్డ్‌లో ఘనంగా అన్నసమారాధన



గాజువాక, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు దయాల్ నగర్ లో బిజెపి అధ్యక్షులు పేర్ల సత్యారావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన బారీ అన్న ప్రసాధం పంపిణీలో ముఖ్య అతిధిగా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కేఎన్ఆర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో బాగంగా కమిటీ ప్రతినిధులు పలు సేవా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్న ప్రసాధం పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లా రమణ,సత్యనారాయణ,కస్తూరాబు,సురేష్, బొత్స దిలీప్ ,చిన్నారావు,అప్పారావు,బాబు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 84వ వార్డులో జీవీఎంసీ జోనల్ కమిషనర్ పర్యటన

అనకాపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



ఇటీవల తుపాను వల్ల కురిసిన వర్షాలు కారణంగా గ్రామాల్లో కాలువలు పూడిక పోవడంతో గురువారం జీవీఎంసీ కమిషనర్ 84 వ వార్డులో పర్యటించారు. రోడ్లపై వర్షం నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అలాగే కొత్తూరు నరసింహారావు పేట నుండి కొప్పాక వరకు డ్రైనేజ్ సిస్టమ్ లేకపోవడంతో రోడ్లపై నీరు నిలకడగా ఉండిపోవడంతో వాహనాలతో పాటు ప్రజలు ఇబ్బంది పడ్డారని84 వార్డ్ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు అన్నారు. ఈ విషయాలపై జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సాలాపువానిపాలెం, సిరసపల్లి, కొత్తూరు నరసింహారావు పేట, కొప్పాక గ్రామాల్లో పర్యటించి పరిస్థితులు సమీక్షించారు. జోనల్ కమిషనర్ కి ఇంజనీరింగ్ అధికారులకు ఇటువంటి రోడ్ల గురించి కాలువల గురించి నీలబాబు వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ తక్షణం సదరు సమస్యలపై ఈ ఈ, ఏఈ ఎస్టిమేట్స్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్, సిరసపల్లి సన్యాసిరావు, ఎస్ రాజు, జి సురేష్, కొరుప్రోలు సత్యనారాయణ, సిహెచ్ దుర్గాప్రసాద్, వానపల్లి బాబురావు, గొర్ల పాల్గొన్నారు.


## ఘనంగా అన్న సంతర్పణ



భీమునిపట్నం సెప్టెంబర్, 12 ప్రభాతవార్త

భీమిలి జోన్ జీవీఎంసీ ఒకటవ వార్డు సంతపేటలో వినాయక చవితి మహోత్సవ సందర్భంగా ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం భీమిలి టిడిపి యూత్ సెక్రెటరీ దండి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అన్నసంతర్పణ కార్యక్రమానికి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు,వినాయకుడుని భక్తులు అధిక సంఖ్యలో భాగం తీశారు.వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి లోటుపాట్లు కలగకుండా ఎస్ కే హెచ్ సంతపేట యూత్ జాగ్రత్తలు తీసుకున్నారు.టిడిపి సెంట్రల్ పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు ,టీడీపీ సీనియర్ నాయకులు కొర్లాన రమేష్,ప్రభావతి, తమ్మిన శివ,తమ్మిన శివ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభాతవార్తకు స్పందన.. ప్రత్యేక నిఘా



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

అక్రమ ఇసుక వ్యాపారం పాయకరావుపేట బహుదాతీరే ఆధారం రుసుమే కదా అనే శీర్షిక సెప్టెంబర్ 10వ తేదీన "ప్రభాత వార్త" లో ప్రచురితమైంది. ఈ వార్తపై స్పందించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఫ్రొఫెషనల్ లో పరిశీలించి మైనింగ్ అధికారు లతోపాటు మండల స్థాయిలు పోలీస్ అధికారులకు చర్యలపై ఆదేశించారు. భవిష్యత్తులో జరిగితే చర్యలు తప్పవని సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని నోటీసులు జారీ చేశారు.

## సిహెచ్ నాగాపురంలో పారిశుద్ధ్య పనులు



గొలుగొండ సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

సిహెచ్ నాగపురం గ్రామంలో పారిశుధ్యం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వీధి కాలువల్లో పేరుకుపోయిన ఆవారిపుట్టను జెసిబి సహాయంతో తొలగిస్తున్నారు. పనులను జి రమణ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కాలువల్లో మురుగునీరు ప్రవాహానికి ఆటంకం కలగకుండా పూర్తి స్థాయిలో నీటి ప్రవాహానికి జరిగేలా చర్యలు చేపట్టారు. వర్షాలకు పేరుకుపోయిన వ్యర్థాలను గ్రామం మొత్తం శుభ్రం చేస్తున్నారు. గ్రామాలు ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా పారిశుద్ధ్యం పల్లి నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, స్వచ్ఛ కోఆర్డినేటర్ మాధవ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు : లోతా రామారావు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ గత కొన్ని రోజులుగా అసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీ నాయకులు సభ్యులు అభిమానులు సంతాపం తెలిపారు,.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కొండ్ల సూరిబాబు మాట్లాడుతూ ,గొప్ప మానవతావాది, మనసున్న వ్యక్తి, ఏచూరి సీతారాం, తెలుగువాడు, మార్క్సిస్ట్ మేధావి గ్రేట్ పార్లమెంటేరియన్ ఆర్థిక వేత్త, సిద్ధాంతవేత్త, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు, విప్లవ వందనాలతో విప్లవ జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో లోతా రామారావు, కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, పుట్టా రామారావు, టి.శ్రీను, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## శ్రీ మోదమాంబ హైస్కూల్ విద్యార్థులు రూ.లక్ష విరాళం

పాడేరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



స్థానిక శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష 5 రూపాయలు విరాళాన్ని అందజేశారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి విద్యార్థులు సేకరించిన లక్ష రూపాయల నగదును జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులశాల కాదు సుమీ... పాఠశాల..!

### పూర్తి శిథిలావస్థలో నూకరాయితోట ఎలిమెంటరీ స్కూల్



కొయ్యూరు, ప్రభాతవార్త

పై కప్పు రేకులు ఎగిరిపోయి, గోడ పెచ్చులు ఊడిపోయి, రేపో,మాపో కూలేందుకు సిద్ధంగా, అచ్చం పశువుల శాలలా ఉన్న పాఠశాల భవనం దుస్థితి చూసి మండలంలోని, బూదరాళ్ల పంచాయతీ, నూక రాయి తోట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయాలంటూ ఉన్నతాధికారులను ఎన్నిసార్లు కోరినా, ఎన్ని పత్రికా ప్రకటనలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పాఠశాల గోడలు తడిసి, కూలిపోతుందేమోనన్న భయంతో పిల్లలను బడికి పంపడానికి ఆందోళనగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పాఠశాల భవనం మంజూరు చేయాలని నూకరాయితోట గ్రామ గిరిజనులు కోరుతున్నారు.

## రైతులతో సంఘాలు ఏర్పాటు చేయండి : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



రైతులతో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారులు గ్రూపులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమాశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేత మవ్వాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నాబార్డు జిల్లా వికాస అధికారి రావూరి చక్రధర్ మాట్లాడుతూ జిల్లాలో 50 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఉన్నాయని రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్ .నంద్, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి, కాఫీ బోర్డు అధికారి పి.దుర్గా భవాని, పలువురు మండల ఉద్యానవన అధికారులు, గిరిజన వికాస్, స్మైల్, ఎస్.వి.డి.ఎస్, వికాస, మన్యతోరణం, సుసాగు చిరుధాన్యాల చెల్లెళ్లు సంఘం ప్రతినిధులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అవమానించిన పెదబయలు ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి



మహిళలు మాజీ మంత్రి కిడారి వినతిపత్రం:

పాడేరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు మండలం సీతగుంట పంచాయతీ పెదబయలు మండల కేంద్రంలో ఉన్న మహిళలు తమ వీధిలో డ్రైనేజ్, సీసీ రోడ్డు,వాటర్ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ దగ్గర వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన మహిళలపై ఎంపీడీఓ దురుసుగా ప్రవర్తించి గట్టిగా కేకలు వేస్తూ ఆఫీస్ నుండి బయటికి వెళ్తారా లేకపోతే పోలీసులకు పిలిపించాలా అంటూ గిరిజన మహిళలు అయినా మా పై దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో తిట్టిన పెదబయలు ఎంపీడీఓపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే వీధిలో డ్రైనేజ్లు, సీసీ రోడ్డు, వాటర్ సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు పాడేరులో తన క్యాంప్ కార్యాలయంలో మహిళలు వినతిపత్రం గురువారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్ మహిళలు పాల్గొన్నారు..

## వరసిద్ధి వినాయకుడికి ఘనంగా గరికతో ప్రత్యేక పూజలు

భీమునిపట్నం సెప్టెంబర్, 12 ప్రభాతవార్త





భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ ఎస్సీ కాలనీలో టొ%శీ%పల వారి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రుల మహోత్సవ సందర్భంగా స్వామివారికి భక్తులు గరిక తో పూజ కార్యక్రమం వైభవంగా జరిపించారు. దీనికి గ్రామ ప్రజలు భక్తులు అందరూ కలిసి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వర సిద్ధి వినాయకుడిని ఆశీస్సులు గ్రామ ప్రజలు ,భక్తులు పొందేలా పూజలు చేశారు.

## విజయవాడ వరద బాధితులకు సరుకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

వరదల్లో నష్టపోయిన విజయవాడ వరద బాధితులు ఆదుకునేందుకు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితమ్మ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం చెందిన నాలుగు మండలాల టిడిపి నాయకులు సహాయ సహకారాలను గురువారం అందించారు. టిడిపి నాయకులు విరాళాలు సేకరించి విజయవాడ వరద బాధితులకు బట్టలు చీరలు నిత్యావసర సరుకులు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ భారీ వరదలతో బుడమేరు వద్ద గండి కొట్టి విజయవాడలో పలు ప్రాంతాల ప్రజలు ముంపుకి గురై నిరాశ్రయులైనారని,హెూం మంత్రి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం నుండి విజయవాడలో ఉన్న రాజరాజేశ్వరి నగర్లో ఉన్న వరద బాధితులకి నెల రోజులకు సరిపడు నిత్యావసర వస్తువులు,బట్టలు దుప్పట్లు మొదలుకు సామాగ్రి పంపిణీ చేసామన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సాటి మనిషిగా సాయపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం,దేవర సత్యనారాయణ,గొనగాల రామకృష్ణ,దార్ల కృష్ణ,గింజాల శ్రీను, యాళ్ల చిరంజీవి,పైల సత్తిబాబు, అల్లు నరసింహమూర్తి,సుంకర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ పంచాయతీలో రెండు తాగునీటి బోర్లు నిర్మాణం

గొలుగొండ సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ గొలుగొండ లో రెండు తాగునీటి బోర్లు నిర్మాణం చేసినట్లు సర్పంచ్ కసిపెల్లి అప్పారావు తెలిపారు. జడ్పిటీసి సుర్ల వెంకటగిరి బాబు జిల్లా పరిషత్ నిధులనుండి పంచాయతీకి రెండు బోర్లు మంజూరు చేశారని అన్నారు. మంజూరైన రెండు బోర్లను గొలుగొండ గ్రామం లో కాపు వీధిలో ఒకటి శివారు గ్రామమైన శ్రీరాంపురంలో మరొక బోరు నిర్మాణం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చేపల చినపాప, మాజీ ఎంపీటీసీ గండెం ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కుంత్సం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, టీడిపి నాయకులు గండేపల్లి రాము, కొల్లేటికుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గ్రంథాలయం ప్రారంభోత్సవం



భీమునిపట్నం సెప్టెంబర్, 12 ప్రభాతవార్త

కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా తేదీ. 12-09-24 గురువారం , తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గ్రంథాలయమును ప్రారంభం చేయడం జరిగింది. ఈ గ్రంథాలయంలో ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం 23000/- రూ. ఇవ్వటం జరిగిందని ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు , ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె .మురళీ, తాటితూరు సర్పంచ్ సిరిగుడి సంతోషి ఈశ్వరరావు , తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బుడుమూరి సోమేశ్వరరావు , మాజీ వైస్ సర్పంచ్ పతివాడ రాంబాబు, ఉపాధ్యాయులు, టి వి యస్ ప్రసాద్ రావు ,శ్రీనివాసరావు, జె.అప్పలనాయుడు , శేఖర్ . శ్రీమతి ప్రభావతి మేడమ్ , జె వి అగ్రహారం మాస్టర్ రాంబాబు , ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్నిగ్ధ శ్రీ దేవీ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తాటితూరు హైస్కూల్ నకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం 350మంది పిల్లలకు ఎంతో మేలు చేస్తుందని, విద్యార్థులలో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలుగజేస్తుందని,విద్యార్థులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని, శ్రీరామ్ లో మన పాఠశాలకు అనేక సేవా కార్యక్రమాల ద్వారా విరివిగా విరాళాలు ఇచ్చియున్నారని వారి సేవా భావాన్ని కొనియాడుతూ వారికి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలయపరిచారు.

## హెూంమంత్రిని కలిసిన నక్కపల్లి టీడీపీ నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడలో హెూంమంత్రి అనితను కలిశారు. విజయవాడలో వరద బాధితులకు కోసం నక్కపల్లి మండలంలో వివిధ గ్రామాల నుంచి సేకరించిన సరకులను ముంపునకు గురైన ప్రాంతాల్లో హెూంమంత్రి అనిత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను హెూంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం,దేవర సత్యనారాయణ, గోసల శ్రీకాంత్, గొనగాల రామకృష్ణ,దార్ల కృష్ణ,గింజాల శ్రీను, యాళ్ల చిరంజీవి,పైల సత్తిబాబు, అల్లు నరసింహమూర్తి,సుంకర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పి.ఒ అపూర్వ భరత్ ద్వారా కిట్లు అందజేత



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని వివిధ ప్రదేశాల్లో గుడారాలు వేసుకొని ఆశ్రయం పొందుతున్న, మండలంలోని వడ్డిగూడెం కాలని, ధర్మతాళ్లగూడెం గ్రామాల వరద బాధితులకు గురువారం స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి, చింతూరు ఐ.టి.డి.ఎ పి.ఒ అపూర్వ భరత్, రంపచోడవరం ఐ.టి.డి.ఎ పి.ఒ కల్పశ్రీ ల చేతుల మీదుగా నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. స్థానిక ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, సంభందిత ప్రదేశాల్లో గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్న 125. కుటుంభాల వారికి ఈ కిట్లను అందజేశారు. ప్రతీ కిట్టులో 10.కేజీల బియ్యం, 3.కేజీల కందిపప్పు, 2.కండువాలు, 2.దుప్పట్లు, 2.దిండ్లు,2.సంచుల చొప్పున వస్తువులు ఉన్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారావు, ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీ బాబు, సి.ఐ కన్నపురాజు, ఎస్.ఐ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ అవగాహనతో ఎయిడ్స్ నివారణ సాధ్యం

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. గురువారం ఆమె కలెక్టరు కార్యాలయంలో సురక్షితమైన సెక్స్ ప్రాక్టీస్ గురించి సాధారణ జనాభా మరియు యువతలో అవగాహనను పెంపొందించడానికి, సామాజిక కళంకాన్ని తగ్గించడానికి, దిశా ద్వారా HIV & AIDS వ్యాప్తిని తగ్గించడానికి ఆరోగ్యకరమైన ఎంపికలను ప్రోత్సహించడానికి IEC ప్రచారం 2024 యొక్క గోడపత్రికను (పోస్టర్) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో DMHO & DLATO Dr.బాలజీ, CSO APSACS Dr.స్పందన, CPM APSACS రామచంద్ర, ICTS మరియు PPTC సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ( కేర్ అండ్ సపోర్ట్ ఎస్వీడీఎస్) తదితరులు పాల్గొన్నారు.

## డీడీ కొండలరావు బదిలీ పరిపాలనా పరమైన బదిలీ మాత్రమే..

కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి

పాడేరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకుల బదిలీ పాలనా పరమైన (అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్) బదిలీ మాత్రమే అని జిల్లా కలెక్టరు దినేష్ కుమార్ స్పష్టం చేసారు. ఒక దిన పత్రికలో "కూటమి సర్కారులో వై సి పీ నేతల హవా?" శీర్షికన వచ్చిన వార్తపై జిల్లా కలెక్టర్ గురువారం స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలనలో భాగంగా బదిలీ జరిగిందని చెప్పారు. గిరిజన సంక్షేమ సంస్థలపై పలుమార్లు సమీక్షలు చేసిన అనంతరం మరియు వాటిపై విచారణ నిమిత్తం చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఈ బదిలీ ఎటువంటి సిఫార్సులతో జరగలేదని, ఎటువంటి సిఫార్సు లేఖలు కలెక్టరు కు అందలేదని వివరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూలులో ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ ను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, మండలవిద్యాశాఖాధికారి వేమగిరి నూకరాజు, గ్రామ సర్పంచ్ పాతిమున్నీషా బేగం ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ,విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీపాద సత్యదేవ శర్మ ,ప్రముఖ విద్యావేత్త ఎం.ఏ. రజాక్ లు హాజరయ్యారు.ముందుగా సర్వేపల్లి విగ్రహానికి జ్యోతి వెలిగించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చోడిశెట్టి సత్యనారాయణ సేవలను కొనియాడారు.సమాజంలో ఉపాధ్యాయుని స్థానం విశిష్టమైనదని, కష్టపడి పనిచేస్తే విద్యార్థుల మనస్సులో స్థానం ఉంటుందని, అటువంటి వారికి సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని వారు పేర్కొన్నారు.అనంతరం వేదమంత్రోచ్ఛారణల నడుమ చోడిశెట్టి సత్యనారాయణ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, పెద్దలు, కమిటీ సభ్యులు, విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంపీటీసీ గొర్ల గోవిందు, మదీనావలి, బషీర్,నానాజీ, ఇమామ్ హుస్సేన్, పాఠశాల చైర్మన్ మహబూబ్ నిషా, కమిడి రమణ,బి.లక్ష్మణరావు,ఖాళీగా, అల్లు నరశింహమూర్తి, ఈశ్వరరావు,యాదల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు జననేత మూర్తికి పారిశ్రామిక ప్రాంత విలేకర్ల సంఘం



గాజువాక, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

జననేత దిన పత్రిక మూర్తి కి పారిశ్రామిక ప్రాంత విలేకర్ల సంఘం అండగా నిలిచింది. ఆయనకు రూ.10వేలతోపాటు పండ్లు ను అందజేసి ఆర్థిక చేయూతనందించింది. ఇటీవల కుర్మన్నపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ఎడమ చేతికి తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అనంతరం శ్రీహరిపురంలోని తన నివాసానికి చేరుకున్న ఆయనను పారిశ్రామిక ప్రాంత విలేకర్ల సంఘం ప్రతినిధులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిదని,పాత్రికేయులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. చేయూతను అందించిన వారిలో సంఘం కార్యదర్శి సాక్షి రాజు,కోశాధికారి వార్త రాజు,ఉపాధ్యక్షులు జ్యోతి గుప్తా,సంఘం సభ్యులు విజన్ రమేష్,పబ్లిక్ శ్రీను, నేషనల్ న్యూస్ మనోహర్, అక్షర సంచలనం రాజు,న్యూస్ 99 గోవిందరాజు తదితరులు ఉన్నారు.

## అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

అనకాపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



అబద్ధాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నువ్వు రాజశేఖర్ రెడ్డి కుమారుడు అయితే నిజాయితీపరుడు అయితే విశ్వసనీయత గురించి మాట్లాడే నువ్వు రాష్ట్రంలో 36 మంది వైసిపి కార్యకర్తలు చనిపోయారని ప్రచారం చేస్తున్న దానిపై పేర్లు చిరునామాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నందిగామ సురేష్ ను గుంటూరు జైల్లో పరామర్శించడానికి వెళ్ళిన సందర్భంగా బుడమేరు వరదల్లో 60 మంది చనిపోయారని దీనికి ప్రభుత్వం వైఫల్యమే కారణమని ఆరోపించిన ఈ వ్యాఖ్యలపై కూడా 60 మంది పేర్లు చిరునామాలు ఇవ్వాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఫేక్ తో బతుకుతున్నారని, ప్రజలు కష్టాలతో ఉంటే వారిని పట్టించుకోకుండా నెల్లూరు జైలు, గుంటూరు జైలు యాత్రలు చేస్తున్నారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. విజయవాడలో ఆరు లక్షల మంది ప్రజలు వరదల్లో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణమని,అతను నిర్వాహక%శీ% వల్లే బుడమేరు వరద గట్టులపై మట్టిని అమ్ముకోవడంతో గండ్లు పడి వరద విజయవాడ పై పడిందని ప్రజలు ఒక రాజకీయ పార్టీగా ప్రజలకు అండగా ఉండవలసిన ప్రతిపక్ష పార్టీ ప్రజలను గాలికి వదిలేసి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అర్థిక నేరస్తుడు, క్రిమినల్ కేసులు ఉన్న జగన్ కు ప్రజలు కష్టాలు పట్టించుకునే తీరిక లేదని, కానీ జైల్లో ఉన్న నేరస్తులను మాత్రం పరామర్శించడానికి తీరిక ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి కి వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు రాదని, 5 సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి,అప్పులు చేసి, ప్రజలపై పన్ను భారం వేసి ప్రజల సొమ్ముతో జల్సాలను చేయడాన్ని ప్రజలు గమనించి చిత్తుగా ఓడించారని, భవిష్యత్తులో కూడా మీ పార్టీకి భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ విగ్రహాలకు ప్రోత్సాహక బహుమతులు

అనకాపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



సంప్రదాయ విగ్రహాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి తెలిపారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదాయ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాలకు వెళ్లి మట్టితో చేసిన విగ్రహాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గణపతిని గణపతి లాగే చూపిస్తూ మండపాల్లో తొమ్మిది రోజులు ఆధ్యాత్మిక సంప్రదాయ కార్యక్రమాలు చేపట్టి గణపతి నవరాత్రులు ఎంతో భక్తి భావంతో చేసే మండపాలను. ఎంపిక చేసి వాళ్లకి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి తో పాటు 10 ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్టు కమిటీ చైర్మెన్ ఆడారి.కుమారస్వామి తెలిపారు. మట్టి విగ్రహాలు మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లో పరిగణలోకి తీసుకోమని. అదే విధంగా సాంప్రదాయ విగ్రహ సెట్టింగ్లు కూడా ప్రోత్సహ బహుమతులు ఉంటాయని తెలిపారు. గణపతిని వివిధ రూపాలలో చూపిస్తూ మానవ రూపంలో చూపించిన విగ్రహాలను పరిగణలోకి తీసుకోమని అలాంటి విగ్రహాలు అరికట్టడానికి 2006లో ఈ సంస్థ ప్రారంభమైందని అన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు పి సోమశేఖర్, బొడ్డేడ నాగేశ్వరరావు, కర్రీ. భరత్, ఆడారి రవి , పి రాజు, భీమర శెట్టి శ్రీనివాసరావు., న్యాయ నిర్ణీతలు. ఎస్ ఎస్ రామకుమార్, హెచ్. నేతాజీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తోట నగేష్‌ను సత్కరించిన మేధావులు ..



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతదేశ రాజధాని ఢిల్లీలో అదిలీ ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ అందుకున్న సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ అవార్డును పురస్కరించుకొని పాయకరావుపేట నియోజకవర్గం గురువారం ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు సమత గ్యాస్ ఏజెన్సీ డైరెక్టర్ రాయి రమేష్ బాబు, ఐఓసీ గ్యాస్ ఏజెన్సీ డైరెక్టర్ ,పాయకరావుపేట సర్పంచ్ గారా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రేపటి నుంచి ఉపమాకలో అందుబాటులో టీటీడీ లడ్డూలు



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 14వ తేదీ నుంచి తిరుపతి లడ్డూ ప్రసాదాల విక్రయం జరుగుతుందని ఆలయ అధికారులు గురువారం చెప్పారు. చాలా కా లం నుంచి వెంకన్న భక్తులు స్థానికంగా వున్న ఆలయంలో తిరుపతి లడ్డూలు విక్రయించాలని కోరు తున్నారు. ఈ మేరకు ప్రతీ శనివారం ఉపమాక క్షేత్రంలో ఈ ప్రసాద విక్రయాలు జరిగేలా టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉపమాక ఆలయం టీటీడీ ఆలయ పరిధిలో వుంది.

## దివీస్ ఆర్థికసాయంతో పంచాయితీలకు బ్లీచింగ్ పంపిణీ

భీమునిపట్నం సెప్టెంబర్, 12 ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం చెప్పాడ దివీస్ లేబోరేటరీ యాజమాన్యం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులకు దివీస్ ప్రతినిధులు మొత్తం నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు విలువగల 270 బస్తాలు బ్లీచింగ్ , 270 బస్తాల సున్నం పౌడర్ ను అందజేశారు. ఈ సందర్భంగా దివీస్ సి.ఎస్.ఆర్ . అధికారి డి.సురేష్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుద్ధ్యం మెరుగుపరుసుటకు తమ సంస్థ కృషి చేస్తుందని మాట్లాడారు. గ్రామాలలో ఉండే మురుగు కాలవలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్, సున్నం కలిపి చల్లడం వలన దోమలను అరికట్టవచ్చని అన్నారు. అలాచేయటం వలన మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు ఇ.ఓ.ఆర్.డి .అప్పలరాజు, గ్రామ సచివాలయ సెక్రటరీలు, దివీస్ ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి'యంత్రం' కాదిది...జేసీబి వాహనం...!



వంతెన కొట్టుకుపోవడంతో మనుషులను ఒడ్డుకు తరలింపు

కొయ్యూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

అది జెసిబి యంత్రం కాదు, అత్యవసర పరిస్థితులలో అది మనుషులను తరలించే వాహనంగా మారక తప్పలేదు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెదమాకరం దరి కాలువపై నిర్మించిన వంతెన ఇటీవల వర్షాలకు కొట్టుకుపోవడంతో, మనుషుల రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. దీనితో అత్యవసర రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే గురువారం ఆ వంతెన వద్ద ఉన్న జెసిబి యంత్రం మట్టి తవ్వకం పనికి కాసేపు స్వస్తి చెప్పి, మనుషులను జెసిబి ద్వారా యువతల ఒడ్డు నుంచి అవతలికి, అవతల ఒడ్డు నుంచి ఇవతలకి తరలించే వాహనంగా మార్చక తప్పలేదు. దీనితో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తూ, కాంట్రాక్టర్ సేవా తత్పరతకు ధన్యవాదాలు తెలిపారు.

## సామాజిక సేవకుడు.. అర్జున్ రెడ్డిని పరామర్శించిన మండల బిజెపి నేతలు

కొయ్యూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



అనారోగ్యం పాలైన సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డిని మండల బిజెపి నేతలు మురుకుర్తి అప్పలరాజు, అరిమెల రాజు, రీమల చంద్రరావు గురువారం పరామర్శించారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న అర్జున్ రెడ్డి ని బిజెపి మండలనేతలు పరామర్శించి ఆరోగ్య విషయాలు, చికిత్స తీసుకున్న తీరును ఆరా తీశారు. వైద్యుల సూచనల మేరకు నడుచుకోవాలని, ఆహార నియమాలు పాటించాలని బిజెపి నేతలు అర్జున్ రెడ్డి కి సూచించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు..

## వైద్య సిబ్బంది నిరసన



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ఏపిఎంఎం నుంచి జీవిఎస్ ఇంటెన్సిఫైడ్ వారికి స్టాఫ్ నర్స్ ల ఉద్యోగాలను ఇవ్వాలన్న ప్రభుత్వ వ్యతిరేకిస్తూ గురువారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి ఎదుట విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నాయకులు ఇమామ్, కోటేశ్వరరావు, చిన్ని, ప్రసాద్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వీస్ లో ఉన్న ఏఎన్ఎం లకు ఇంటెన్సిఫైడ్ ద్వారా జీఎన్ఎమ్ లు పేరుతో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని చెప్పి 18 నెలలపాటు దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం జరిగిందని. దీనివల్ల నర్సింగ్ వ్యవస్థకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ గతంలోనే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించడం అందించామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హైకోర్టు నందు నర్సింగ్ వ్యవస్థకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ పిటిషన్ దాఖలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇంటెన్సిఫైడ్ ఆరోకి కేవలం నైపుణ్య శిక్షణ మాత్రమే ఇస్తున్నామని వారికి స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇవ్వడం లేదని తప్పుడు సమాచారం అందించారని అన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 115 విడుదల చేసి ఇంటెన్సిఫైడ్ శిక్షణ తీసుకున్న వారికి స్టాఫ్ నర్సులు ఉద్యోగాలు ఇవ్వాలన్న పూర్తిగా వ్యతిరేకిస్తూ అత్యవసర విధుల కొనసాగిస్తూ దశలవారీ నిరసనకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని, ఈ ఆందోళన న్యాయం జరిగేంత వరకు కొనసాగిస్తామని చెప్పారు. ఆందోళన కార్యక్రమంలో విజయ, రత్నం, వరలక్ష్మి, కృష్ణవేణి, జ్యోతి తదితరులు ఉన్నారు.

## నేడు జడ్డంగి ఫీడర్ పై విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

శుక్రవారం 11 కే.వి.జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా రాజవొమ్మంగి మండలాలకు సంబంధించిన పంచాయితీలు అమీనాబాద్, చేరుకుంచపాలెం , చికిలింత ,దూసరిపాము ,జడ్డంగి ,కింద్ర ,లబ్బర్తి ,లాగరాయి%×% , లోదొడ్డి ,మారేడుబాక ,తంటికొండ ,వాతంగి ,వంచంగి సంబంధించిన గ్రామాలకు ఉ.08.00 గం. నుండి ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకర రావు తెలిపారు

## విజయవాడలో ముమ్మరంగా పూడికతీత పనులు

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

విశాఖపట్నం,సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

విజయవాడ వరద సహాయక చర్యల్లో భాగంగా వరద ముంపు ప్రాంతంలోని కాలువలలో పూడికలను యుద్ధ ప్రాతిపదికన తొలగించేలా పనులను చేపట్టాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ సహాయక చర్యలు చేపడుతున్న జీవీఎంసీ అధికారులను ఆదేశించారని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ విజయవాడ నుండి గురువారం తెలిపారు. విజయవాడ 64వ వార్డు కండ్రిక, ఎస్.ఎస్.బి. బోస్ నగర్, ప్రజాశక్తి నగర్, మధురానగర్ తదితర ప్రాంతాలలో కాలువలలోని పూడికలు తొలగింపు, రోడ్లపై, వీధులలో నిల్వవున్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండా స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయు విధానాన్ని పరిశీలించి చర్యలను మంత్రి ఆదేశాల మేరకు పర్యవేక్షించామని కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి ఆదేశాల మేరకు వరద నీరు తగ్గినందున కాలువలలో పూడికలు తొలగింపు చర్యలు చేపట్టామని, సీవరేజ్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టే కార్యక్రమాలను పరిశీలించడమైనదని కమిషనర్ తెలిపారు. అలాగే ఆయా ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందుతున్నాయా అని మంత్రి ఆరా తీశారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, సహాయక వైద్యాధికారులు డాక్టర్ కిరణకుమార్, డాక్టర్ ఎస్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో నేడు స్థాయి సంఘ సమావేశం నిర్వహణ.

విశాఖపట్నం,సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం సెప్టెంబర్ 13వ తేదీ ఉదయం 10 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించబడునని జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీన జరుగవలసిన స్థాయి సంఘ సమావేశం అనివార్య కారణాల వలన వాయిదా పడినందున ఈ సమావేశం మరల తిరిగి సెప్టెంబర్ 13వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగునని కార్యదర్శి తెలియజేశారు.

## చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించిన సిపిఎం జిల్లా నాయకులు

**యుద్ధ ప్రాతిపదికన చట్రాపల్లి బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్స**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





కొండ చరియలు విరిగి తీవ్ర విషాదంలోనున్న చట్రాపల్లి గ్రామ ప్రజలకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని అల్లూరి జిల్లా సిపిఎం కార్యదర్శి అప్పలనర్స అన్నారు. గురువారం చట్రాపల్లి గ్రామంలో జిల్లా బృందంతో కలిసి పర్యటించారు. గ్రామంలో జరిగినటువంటి విషాదాన్ని చూసి భావోద్వేగానికి గురయ్యారు. ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో మృగజీవులు అనేకం మృత్యువాత పడ్డాయని వ్యర్ధాలను తొలగించేందుకు అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు.ఇంత ఘోర విపత్తు జరిగిన అధికారులు నిర్లక్ష్యం తూతూ మంత్రంగా సహాయం సరికాదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుమారి కుటుంబానికి 25 లక్షలు,గాయాలు పాలైన వారికి 10 లక్షలు గృహాలు కోల్పోయిన వారికి 10 లక్షలు చొప్పున ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బాధితులు తమను తక్షణమే సురక్షిత కట్టడాలలో ఉయటకు వచ్చేసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. గంటల వ్యవధిలోనే రెండు మూడుసార్లు కొండ చరియలు విరిగిపడటంతో ప్రమాదం నుండి తప్పించుకోలేకపోయామని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు హామీలిస్తున్నారే తప్ప ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని సహాయక చర్యలను వేగవంతం చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామని అందించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుజ్జి బాబు, ఎంపీటీసీ అపురూప బుజ్జిబాబు, స్థానిక గిరిజన సంఘం నాయకులు జిల్లా సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## గోధుమలంకకు తరలివెళ్లిన అధికార యంత్రాంగం..!

**గిరిజనబాలిక మృతిపై గ్రామంలో పంచనామా**

కొయ్యూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





మండల అధికార యంత్రాంగంతా గురువారం మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, మారుమూల గోధుమ లంక గ్రామానికి తరలి వెళ్లింది. గ్రామానికి చెందిన పాంగి హిందూజ (11) రెండు రోజుల క్రితం కొండ వాగులో పడి మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న ఎంపిపి బడుగు రమేష్ సూచనతో, ఉన్నతాధికారుల ఆదేశంతో మండల అధికార యంత్రాంగం గురువారం గ్రామానికి చేరుకొని శవపంచనామా నిర్వహించారు. ఇదిలా ఉండగా గోధుమలంక గ్రామం వెళ్లాలంటే తప్పనిసరిగా ఆ వాగు దాటాల్సిందేనని, గతంలో కూడా వర్షాకాల సమయంలో ఆ వాగులో పడి ఇదే కుటుంబానికి చెందిన బాలుడు మృతి చెందాడని, ఆ వాగు పై వంతెన ఉండి ఉంటే, ఈ మరణాలు సంభవించి ఉండేవి కావని గ్రామ గిరిజనులు వాపోయారు. కాగా మృతురాలు తండ్రి పాంగి సన్యాసిరావు కి గల ఏడుగురు పిల్లల సంతానంలో ముగ్గురు వికలాంగులు కావడం, వారికి ఎటువంటి పెన్షన్ అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ పంచనామాలో ఎంపీడీవో మేరీ రోజ్, డిటి సీతారాం, ఆర్ఐ దొర, వీఆర్వో పండయ్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, వైద్యాధికారి సిబ్బంది, సచివాలయ, పోలీస్ శాఖ సిబ్బంది తోపాటు వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వైసిపి నేత కృపా పాల్గొన్నారు.

## 2,970 మందికి డ్రైవింగ్ లైసెన్సులు 3 నెలలు పాటు సస్పెండ్

మధురవాడ, సెప్టెంబర్, 12,ప్రభాతవార్త



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా మరియు వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించకుండా తిరుగుతున్న వాహనదారుల పై పోలీసు శాఖ వారు కేసులు నమోదు చేసిన వాటిలో 2970 మంది డ్రైవింగ్ లైసెన్సులు 3 నెలలు సస్పెండ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం అన్నారు.02.09.2024 నుంచి 06.09.2024 వరకు 3027 మంది వారి పై కేసులు నమోదు చేయడం జరిగిందని వాటిలో 2970 మంది డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని అన్నారు.ఇక పై కూడా ఈ తనిఖీలు నిర్వహించబడతాయని,ద్వి చక్ర వాహనం నడిపిన వారు మరియు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించాలి,లేని ధరించక పోతే వారిపైన కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.

## నెల్లి పాక లో ఘనంగా వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం...

ఎటపాక, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





నెల్లి పాక గ్రామంలో బ్రీజ్ బాయ్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక చవితి మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని అనిల్ మాగంటి సాయి గురువారం ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణేష్ ని దివ్యమైన ఆశీస్సులు అందరి పై ఉండాలి అని ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలి అని అన్నారు.అలాగే నెల్లి పాక గ్రామ అభివృద్ధికి విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలి అని కోరారు.అలయ కమిటీ ఎంతో శ్రమ కోర్చి అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు.అందరి కలిసి వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుండం ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో గుడిమల్ల భద్రరావు, రాము, పార్థసారథి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐనేత అల్లం నూకరాజు వర్ధంతి

కొయ్యూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



మండలంలోని కొమ్మిక పంచాయతీ మాజీ సర్పంచ్, సిపిఐ నేత అల్లం నూకరాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం కర్రిక పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ – అల్లం నూకరాజు ఆశయాలను, ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరంలో వర్షిపాతంవంటి వరద ప్రభావిత ప్రాంతాల నష్టపోయినటువంటి రైతులను, ప్రజలను ఆదుకోవాలని కోరారు. మన్యంలో పునర్నిర్మించాలని గిరిజన ప్రాంతాల్లో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సిపిఐ అభిమానులు పార్టీ అభిమానులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కి నివాళులు

కసింకోట సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి కసింకోటలో గురువారం నివాళులర్పించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ఉన్నత విద్యాభ్యాసం చేశారని, ఉన్నతమైన విలువలు కలవారని, తన జీవితమంతా పేద బడుగు కార్మిక జీవితాలకే అంకితం చేసి విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కసింకోట మండల కమిటీ సభ్యులు దాకారపు శ్రీనివాసరావు, డి.డి. వరలక్ష్మి, ఆర్.అమ్మాజీ తదితరులు పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధించడమే ఆయన ఇచ్చిన ఘనమైన నివాళి అన్నారు.

## అధికారులు మా ప్రాంతాన్ని పట్టించుకోండి - సమస్యలపై దృష్టి సారించండి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారే శ్రీనివాస్**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



తుఫాను పోయి నాలుగు రోజులైనా మా ప్రాంతాన్ని పట్టించుకునే అధికారులు కనిపించడం లేదని మా ప్రాంత సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారే శ్రీనివాస్ అన్నారు. అధిక వర్షాల కారణంగా ప్రకృతి విలయతాండవంతో అనేక గ్రామాలలో పంట పొలాలు నాశనమయ్యాయని, రహదారుల వెంట రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతమంతా ఆతాలా కూతలమే ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయని ఇప్పటివరకు అధికారులు ప్రత్యామ్న ఏర్పాట్లు చేయలేదన్నారు. అంతర్రాష్ట్ర రహదారి తుపాను కారణంగా పూర్తిగా ధ్వంసం అయిందని పలుమార్లు పత్రికల రూపంలో అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడం నేటి విపత్తుకు కారణమన్నారు. చాలా ప్రాంతాలలో పూర్తిగా రహదారులు అస్తవ్యస్తమై విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తుతం నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. మైదాన ప్రాంతాలలో ప్రమాదం సంభవిస్తే ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు వివిధ రకరకాల స్వచ్ఛంద సంస్థలతో తక్షణ చర్యలు చేపడతారని గిరిజన ప్రాంతాలలో సమస్యలు వస్తే కనీసం కనికరించే వారే కరువయ్యారని తోటి మనషులుగా గుర్తించాలని అభ్యర్థించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణమే స్పందించి అన్ని విధాల సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## సీతారాం ఏచూరి మరణం విచారకరం

**పాడేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు:**

పాడేరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



పేదల పాలిట గొంతుకగా నిజాయతీగా నిఖార్సైన రాజకీయ నాయకునిగా వెలుగొందిన సీ. పీ. ఎం పార్టీ సీనియర్ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ మరణం విచారకరమని ఆయన లేని లోటు తీరనిదనిపాడేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యలపై స్పష్టంగా కనపడబోతుందని అయన అన్నారు. సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తెలియజేశారు.

## సీతారాం ఏచూరి మృతి తీరనిలోటు .



నక్కపల్లి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఏం అప్పలరాజు అన్నారు మండలంలోని రాజయ్యపేటలో ఏచూరి చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.కాశీ, బి.అప్పలరాజు, ఎం.బైరాగిరాజు, ఎం.బాపూజీ,కె.భూలోక , అంజి, తాతాజీ తదితరులు పాల్గొన్నారు

## వీఎమ్మార్డీయే ప్రతిపాదిత బృహత్ప్రణాళికా రహదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మెట్రోపాలిటన్ కమీషనర్

విశాఖపట్నం,సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





వీఎమ్మార్డీయే క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గురువారం మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ నాతయ్యపాలెం నుండి చుక్కవానిపాలెం వరకు వీఎమ్మార్డీయే ప్రతిపాదిత 100 అడుగుల బృహత్ప్రణాళికా రహదారిని, వికెపిసిపిఐఆర్– యుడిఏ ప్రతిపాదిత జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీ నుంచి అచ్యుతాపురం 200 అడుగుల బృహత్ప్రణాళిక రహదారిని, అదేవిధముగా అప్పన్నపాలెం జంక్షన్ నుండి ఏపి సెజ్ గేట్ వరకు 100 అడుగుల బృహత్ప్రణాళిక రహదారిని గ్రౌండ్ మీద పరిశీలించారు. అనంతరం అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి లోఉన్న పరిశ్రమల సౌలభ్యం మేరకు రద్దీనియంత్రణలో భాగంగా విస్తరణ చేపట్టవలసిన పలు రహదారులను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా అచ్యుతాపురం జంక్షన్ అభివృద్ధి పనుల విషయంలో రహదారులు భవనముల శాఖ అధికారులతో కలిసి చర్చించారు. సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదిత బృహత్ప్రణాళికా రహదారులకు ఆర్డిపి (రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ )లను, అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్న కుమార్, వికెపిసిపిఐఆర్– యుడిఏ జాయింట్ డైరెక్టర్ శిల్పా, ప్లానింగ్ ఆఫీసర్ చైతన్య, ఫైర్ రవిశంకర్, ఆర్ అండ్ బి డిఈ విద్యాసాగర్, ఏఈఈ ఆంజనేయ రాజు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నక్క సరోజిని ని అభినందించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.



నర్సీపట్నం సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ఇటీవల విజయవాడలో వర్షాల కారణంగా జలమయమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నక్క సరోజిని గారిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అభినందించారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, వరదలలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా అభినందిస్తున్నానని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలు పూర్వ వైభవం పొందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని 1420 పొదుపు సంఘాల 15,060 మంది సభ్యులు, ఎలమంచిలి మున్సిపాలిటీ పురపాలక సంఘం పరిధిలోని 12,194 మంది సభ్యులు కలిపి మొత్తం 27,254 మంది సభ్యులు ఒక్కొక్కరు పది రూపాయలు చెప్పున రూ. 2,72,540/– సీఎం రిలీఫ్ ఫండ్కు అందించారని తెలిపారు. వారందరిని పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ప్రతి ఒక్కరు అవకాశం మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కి సహాయంగా అందించాలన్నారు.

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి వినతిపత్రం అందజేసిన ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు...

నర్సీపట్నం సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి వినతిపత్రం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 115 ను రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సానుకూలంగా స్పందించి, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబుతో ఫోన్లో మాట్లాడారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల సమస్యలపై యూనియన్ ప్రెసిడెంట్ ను కృష్ణ బాబు గారిని కలవాలని సూచించారు. ఈ పరిణామంపై కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం సీహెచ్ఎస్సీ, పిహెచ్సీ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## చింతకాయల వరహాలదొర గారి 51వ వర్ధంతి కార్యక్రమం.



నర్సీపట్నం సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి తండ్రి చింతకాయల వరహాలదొర గారి 51వ వర్ధంతి గురువారం బీసీ కాలనీలో లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ కాలనీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వరహాలదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, రాజకీయ పదవులు చేపట్టకపోయినా ప్రజాసేవలో ఆయనకు సాటివారే లేరని కొనియాడారు. వరహాలదొర అడుగుజాడల్లోనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు, విజయ్, రాజేష్లు ప్రజాసేవలో ఉన్నారని చెప్పారు.వరహాలదొర గారి విగ్రహం శిథిలావస్థలో ఉండడం వలన పాత విగ్రహం స్థానంలో కొత్త విగ్రహం ప్రతిష్టించనున్నట్లు గతంలోనే తెలిపారని, ప్రస్తుతం విగ్రహం పూర్తయిందని, త్వరలోనే ప్రతిష్టించనున్నట్లు పేర్కొన్నారు. విగ్రహం చుట్టూ పూల మొక్కలతో అందంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లాలం మురళీకృష్ణ, బీసీ కాలనీ యూత్, పినారిపాలెం యూత్, అయ్యన్నపాత్రుడు అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి తీరని లోటు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

నర్సీపట్నం సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



సీనియర్ సీపీఎం నేత సీతారాం ఏచూరి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశ ప్రజలకు సుపరిచితులయ్యారని అన్నారు. “నేను ఎంపీగా ఉన్నప్పుడు ఆయన నాతో సాన్నిహితంగా ఉండేవారని” అన్నారు. “దేశంలో నీతివంతమైన పరిపాలన జరగాలని, అట్టడుగు వర్గాలలో జీవన ప్రమాణాలు పెరగాలని, దేశ అభివృద్ధి కోసం ఆలోచించే నాయకులు రాజకీయాలలోకి రావాలని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారని” అయ్యన్నపాత్రుడు గారు గుర్తు చేసుకున్నారు. “ఆయన లేని లోటు పూడ్చలేనిదని” స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## త్రీ టౌన్ సీఐగా రమణయ్య బాధ్యతలు స్వీకరణ



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐగా పల్లా రమణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు . శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, మత్తుపదార్థాలకు బానిసకావొద్దని ఆయన సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలని అక్రమంగా తరలించిన, వినియోగించిన తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని, స్నేహపూర్వకమైన పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తామని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా ఇక్కడ పనిచేసిన పార్థసారథి గాజువాక పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా నిర్మల బాధ్యతలు స్వీకరణ

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



విశాఖ నగర మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా నిర్మల గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ స్టేషన్ లో నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.అధికారుల ఆదేశాల మేరకు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు .

## జాతీయస్థాయి యోగా పోటీలలో సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థి ప్రతిభ



కసింకోట సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ఇటీవల బి కే ఎస్ అయ్యంగార్ మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగిన ఎనిమిదవ జాతీయ యోగా పోటీలలో స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో చదువుతున్న మూడో తరగతి విద్యార్థి ఎం. దేవజ్ఞ అండర్ ఏజ్ 8వ క్యాటగిరీలో యోగా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకుందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థి దేవజ్ఞను ప్రిన్సిపాల్ రూపనంది, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న జోలాపుట్టు జలాశయం దిగున హై లెవెల్ బ్రిడ్జి పరిశీలన

**పరిశీలించిన జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర , ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం , వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



భారీ వర్షాలకు దెబ్బతిన్న జోలాపుట్టు జలాశయం దిగుబ హై లెవెల్ బ్రిడ్జిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర , శాసనసభ్యులు రేగం. మత్స్యలింగం, వైఎస్ఆర్సిపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గురువారం పరిశీలించారు. తాత్కాలిక ప్రాతిపదిన దెబ్బతిన్నచోట గ్రావెల వేసి వంతనపై రాకపోకలు సాగించేలా పనులు చేసేందుకు గాను జిల్లా పరిషత్తు నుంచి రూ.10 లక్షల నిధులను జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర మంజూరు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న హై లెవెల్ బ్రిడ్జి మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. త్వరతగతిన ఈ బ్రిడ్జి మరమ్మతు పనులు ప్రారంభించేలా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తామన్నారు. 17 ఇల్లు నేలమట్టం అయ్యాయని తెలిపారు. అధికారులు వెంటనే బాధితులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి అంచనాల సిద్ధం చేసి మరమ్మతు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం , అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్సీపి జిల్లా ఇన్చార్జి, పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల ప్రజలు సరిహద్దు వంతెన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు చొరవ తీసుకొని వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించి వంతెనను నిర్మాణాన్ని వేగవంతంగా నిర్మించాలన్నారు. ప్రభుత్వంతో చర్చించి తక్షణమే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపడతామని వారన్నారు. అంతకుముందు జోలపుట్టు ప్రధాన జలాశయాలను పరిశీలించి నీటి స్థాయి నీటి విడుదల పై జలాశయాల ఈఈ ప్రధాన్ ,ఏఈ రాయ్ లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు అరబీరు జగబందు , మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అరిసెల సీతమ్మ , మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు పాంగి పద్మారావు , మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వెంగడ. రమేష్ , పెద్ద గూడ సర్పంచ్ బాబురావు, ఏనుగు రాయి సర్పంచ్ సిరగం . నరసింగరావు,జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం , జోలాపుట్టు ఎంపీటీసీ కమల, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైయస్ఆర్సీపీ నాయకులు ఎండి సులేమాన్, వారణాసి మనికేశవరావు,ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకటి రెండు రోజుల్లో వలసగెడ్డ బ్రిడ్జి పనులు పూర్తి !!

మోతూగూడెం, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం డొంకరాయి పరిధిలో గల వలసగెడ్డ బ్రిడ్జికి ఇరువైపుల ఉన్న రోడ్డు కి గడిచిన ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గండి పడి అంతరాష్ట్ర రహదారి నందు రాకపోకలు స్తంభించిన విషయం పాఠకులకు విదితమే దీని పై స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ కలెక్టర్ కు సమాచరం ఇవ్వడం జరిగింది, కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటంతొ రభశా శాఖ అధికారులు వచ్చే లోపు ఎంపీటీసీ రమణ హుటాహుటిన మంగళవారం సాయంత్రానికే ఆటో లు, ద్విచక్రవాహనాల రాకపోకలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి రహదారిని అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు . గడిచిన మూడు రోజులుగా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారి సూచనలతో స్థానిక ఎంపీటీసీ రమణ ఆద్వర్యంలో లో జేసిబి మెషినరీల సహాయం తో యుద్ధ ప్రతిపాదికన వలసగెడ్డ బ్రిడ్జి రహదారి గండి పూడ్చివేతను ఎమర్జన్సీ పనుల క్రిందా చేపట్టారు. శుక్రవారం సాయంత్రానికి మరమ్మత్తు పనులు పూర్తిచేసి ఆర్టీసీ బస్ లు తదితర వాహనాలు తిరిగేలా నిత్యావసర సామగ్రి తరలించాటానికి అనువుగా ఆర్ అండ్ బి రోడ్డు ను అందుబాటులో కి వచ్చెలా పనులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఆర్ అండ్ బి ఈఈ రంపచోడవరం డివిజన్ ఆర్ అండ్ బి డిఇ తదితర అధికారులు దగ్గర ఉండి నాణ్యత తో పనులు త్వరితగతిన పూర్తిచేసి రవాణా వ్యవస్థ ను పునఃప్రారంభమైయ్యేలా చర్యలు చేపట్టారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన.....



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల పోలిపుట్టు, బొంద్రు గూడ గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులనుండి పది లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్లకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. మండలంలో గల జోలా పుట్టు పంచాయితీ పోలిపుట్టు గ్రామంలో 100 మీటర్లు, బోంద్రు గూడ గ్రామంలో ప్రధాన రోడ్డు నుండి రామాలయం వరకు 100 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే, రేగం మత్స్యలింగం చైర్పర్సన్, జల్లిపల్లి సుభద్ర జిల్లా ఇంచార్జ్ భాగ్యలక్ష్మి లకు బోంద్రు గూడ, పోలిపుట్టు గ్రామస్తులు పూలమాలలు వేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జోలపుట్టులో గల అయ్యప్ప సన్నిధానంలో మంచినీటి బోరుకు వారు శంకుస్థాపన చేశారు.

### చింతూరు వాసుల దశాబ్దాల కలను నెరవేర్చిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.





చింతూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

చింతూరు పరిసర ప్రాంతాల ప్రజల దశాబ్దాల కలను, చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ గురువారం నెరవేర్చారు. 1973 వ సంవత్సరంలో చింతూరు వద్ద శబరి నదిపై వంతెన నిర్మాణాన్ని పూర్తి చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ వంతెన పై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు ఎంత మంది అధికారులను విన్నవించుకున్న అంధకారమే శరణ్యం అయింది తప్ప సమస్య పరిష్కారం కాలేదు.వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక యువకులు శబరి వంతెన పై లైట్లు ఏర్పాటు చేయాలని జమాల్ ఖాన్ కోరారు. వారి కోరికను మన్నించిన జమాల్ ఖాన్, నిమజ్జన సమయానికి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే, శబరి వంతెన పై లైట్స్ ఏర్పాటుకు గురువారం రాత్రి శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక యువకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, విద్యుత్ శాఖ సిబ్బంది, మీడియా బృందం మొత్తం విద్యుత్ లైట్ల ఏర్పాటు లో నిమగ్నమయ్యారు. చింతూరు వాసుల దశాబ్దాల కల నెరవేరింది. స్థానికులు శభాష్ జమాల్ ఖాన్ అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారి చేతులకు చేయూతనిచ్చే హృదయం

**?చట్రాపల్లి బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న గిరి చిన్నారులు**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త





మండలంలో గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన ఘోర విపత్తు చిన్నారి బాలబాలికలకు సైతం కదిలిస్తుంది.దీనస్థితిలో కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలకు తమ వంతు సహాయం చేయాలని సహృదయంతో విరాళాల సేకరణ బాట పట్టారు.. విరాళాలు సేకరించి బాధితులకు అందజేస్తామని భరోసానిచ్చే ఆ హృదయాలకు మానవత్వంతో వారు చేస్తున్న ప్రయత్నాలు ఫిదా అనిపిస్తున్నాయి.ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒకరికొకరు అండగా ఉంటే సమస్తం సాధ్యమేనని ఆ చిట్టి చేతులతో సహృదయంతో చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటేనే అర్థమవుతుంది.

## ధైర్యంగా ఉండండి..



గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

ప్రకృతి విలయతాండం నేపథ్యంలో ప్రాణాష్టం ఆస్తి నష్టం కలిగిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.గురువారం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయక సహకారాలు అందిస్తామని అందరూ ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆదివాసీలకు విపత్తు మదిని కల్పించిందని మదనపడ్డారు. బాధితులందరికీ మోడల్ కాలనీ ఏర్పాటుకు స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చలు జరుపుతున్నామని ప్రస్తుతం ఇల్లు కోల్పోయిన ఏడు కుటుంబాలకు 1,25,000 చొప్పున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. రహదారుల విధ్వంసం కారణంగా సంఘటన స్థలానికి వెంటనే చేరుకోలేకపోయామని బాధితులెవరు బాధపడొద్దని భరోసా కల్పించారు. సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను చేరవేయడం జరిగిందని అన్నివేళల అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారన్నారు. ఎటువంటి అపోహలకు గురికావద్దని అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబాలతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులందరికీ మరో మారు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. రెండు మూడు రోజులలో పూర్తిస్థాయిలో బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి నష్టాలను అంచనా వేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చట్రాపల్లి గ్రామంలో విపత్తు సంభవిస్తుందనే ఆలోచనతో సప్పర్ల ప్రాంతంలో పునరావాసం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## నిద్రలోనే ప్రాణాలు కోల్పోయిన లారీ క్లినర్.



చింతూరు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

దారి మధ్యలో నిద్రలోనే ప్రాణాలు కోల్పోయిన లారీ క్లీనర్ విషాద ఘటన ఇది.గోదావరి, శబరి వరదలవల్ల రహదార్లు మునిగి రవాణా నిలిచిపోయింది. విజయవాడ నుండి రాయపూర్ కు పసుపు లోడుతో వెళ్తున్న లారీ గత రెండురోజుల క్రితం గంగనమెట్ట వద్ద %అష్ట్ర% 30 పై నిలిపి వేసి అక్కడే వంటలు చేసుకొని అక్కడే పడుకుంటున్నారు. క్లినర్ లోడ్ పైన, డ్రైవర్ కాబిన్లో ఇస్తున్నారు. గురువారం ఉదయం డ్రైవర్ నిద్రలేచి, క్లినర్ ను ఎంత పిలిచినా పలకటం లేదు. దాంతో పైకి వెక్కి చుసిన డ్రైవర్ క్లినర్ ఉలుకు, పలుకు లేకపోవడంతో, భయపడి పక్కన ఉన్న మిగతా లారీలా వాళ్ళని పిలిచాడు. వాళ్ళంత చూసి క్లినర్ మృతి చెంది ఉంటాడని భావించి, ఓనర్ కు సమాచారం ఇచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. చింతూరు సి ఐ, ఎస్. ఐ లు ఘటన స్థలానికి చేరుకొని మృత దెహాన్ని పరిశీలించి, మృతుడి ఆధారలకోసం వెతికినారు. ఏ టువంటి ఆధారం, ఫోన్, ఆధార్ కార్డు కూడా లేకపోవడం విషాదకరం.లారీ ఓనర్ తో మాట్లాడి వివరాలకోసం పరిశీలిస్తున్నారు. డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం అతని పేరు కిట్టు, మహారాష్ట్ర అని మాత్రమే తెలుసు అని తేలిపాడు. పోలీసులు అనాధ శవం గా కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు. కుటుంబానికి కనీసం సమాచారం ఇచ్చే అవకాశం కూడా లేదు. చాలా బాధకరమైన అంశం.

## ఖాకీల్లో కలకలం

**పీఎంపాలెం పోలీస్ స్టేషన్ నుండి దొంగ పరారి - గాలింపు చర్యల్లో నిమగ్నమైన పోలీసులు**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని సంచలన ఘటన జరిగింది .. పీఎంపాలెం పోలీస్ స్టేషన్ నుంచి ఓ దొంగ పరారయ్యాడు . పీఎంపాలెం క్రైమ్ పోలీసులు ఎర్నంటి కృష్ణ అనే పాత నేరస్తుడిని పలు దొంగతల కేసుల్లో పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే కృష్ణ గంజాయి కేసులో కూడా అనుమానితుడు కావడంతో లా అండ్ ఆర్డర్ పోలీసులు అతనిని విచార నిమిత్తం తీసుకెళ్లారు .. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి పోలీసుల కళ్లుగప్పి దొంగ పరారయ్యాడు .. దీంతో నేరస్తుడిని పట్టుకొనేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా పోలీస్ స్టేషన్ నుండి దొంగ పరారవవడం విశాఖలో సంచలనంగా మారింది. విచారణలో ఉన్న దొంగ పరారవ్వడం ఖాకీలను కావారానికి గురిచేసింది. పీఎంపాలెం సిఐ బాలకృష్ణ ఆదేశాల మేరకు%ౌ

### జోలా పుట్టు పాఠశాల గృహాలు పరిశీలించిన ఎమ్మెల్యే, చైర్పర్సన్

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జోలా పుట్టు గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను,పాఠశాల వసతి గృహాలను అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లు గురువారం సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, అల్లూరు జిల్లా వైయస్సార్సిపి ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షణం క్షణం భయం భయం.. ఆ రహదారి..!

### - ప్రభుత్వాలు మారినా వీటి భవిత మారదా..
### - పారాది వంతెన బాగు పడదు.. ప్రయాణీకుల కష్టాలు తీరవు..



బొబ్బిలి, సెప్టెంబర్12, ప్రభాతవార్త : వందేళ్ళ చరిత్ర కలిగిన పారాది వంతన శిథిలావస్థకు చేరుకోవడంతో గత 4 సంవత్సరాలుగా అంతర్రాష్ట్ర వాహనదారులు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఆ రోడ్డున వాహనాలు వెళ్లాలంటే మరి ఇంటిదగ్గర మరి మేము మళ్ళీ జన్మలో కలుస్తామని చెప్పిరావాలి. ఈరోడ్డుపై ఎప్పుడు ఏమి జరుగుతుందో అని క్షణం క్షణం భయంతో వాహన చోదకులు ప్రబతుకుతెరువుకోసం విధులు నిర్వహించడం తప్పదు కాదా. ఒడిశా -బొబ్బిలి-పార్వతీపురం వైపు వెళ్లే వాహనాలు నిరంతరం ఈపారాది బ్రిడ్జి దాటవలసి ఉంది. రెండు రాష్ట్రాలకు ప్రధాన రహదారి పారాది బ్రిడ్జి సుమారు వంద సంవత్సరాలు చరిత్రకలిగిన వేగావతి నదిపై నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా శిదావస్థకు చేరుకుంది. దీనితో అప్పటి తెలుగుదేశం పార్టీ బ్రాడ్జి నిర్మాణానికి రూ.12 కోట్ల మంజూరి చేసి శిలా ఫలకం వేసారు. పనులుకు ఉపక్రమించారు. అంతలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి చివరిలో 10 కోట్ల మంజూరి చేసారు. అంతలో బ్రిడ్జి ఒక ప్రక్క దూలం కుంగిపోవడంతో ఆ బ్రిడ్జి మీద నుంచి వెళ్ళకూడదని సుమారు 2 కోట్ల రూపాయలతో మర్మత్తులు కాజ్‌వేకు ఖర్చు చేసారు. అయినా భారీవాహనాలకు అనుమతి ఇవ్వకపోవడంతో ఒడిశ్సా-పార్వతీపురం నుంచి వచ్చిన వాహనాలు దారి మళ్ళించి రహదారి సుమారు 25 కిలోమీటర్లు పాడైపోయింది. పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీనితో వాహనదారులు రోజులు తరబడి గోతులో పడిపోయిన వాహానాలను క్రేన్లు సహాయంతో తొగించే పరస్థితి ఏర్పడుతుంది. రోజుకు ఒక వాహనమైనా బొల్తా పడక మానదు. నిన్న కర్రల లారీ, నేడు సిమెంటు లారీ, అటువైపు నుంచి వెళ్ళిన వాహనదారులు నరక యాతన పడుచున్నారు. గత ప్రభుత్వం ఈ రహదారులకు ఆకులకట్ట రహదారికి మర్మత్తులకు రూ.1.20 కోట్లు, బొబ్బిలి-తెర్లాం రహదారికి రూ.10 కోట్లు, ప్రతిపాదనలు వెళ్లాయి. అయినా నిధులు మంజూరికాక గోతులు మిగిలాయి. అజంగి-కారాడా రోడ్లు చూపరులకు గాటీలనైనా ఎక్కగలం కాని ఈరోడ్లుపై మేము బళ్లను తోలలేమని బెంబేలెత్తిపోతున్నారు. అయిన బ్రతుకుజీవుడా అని బయలుదేరితే గోతులో పడక తప్పదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే పారాది కాజ్‌వే పూర్తిగా కొట్టుకుపొయింది. జిల్లా మంత్రి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే అర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయణ) పలు సార్లు పరిశీలించారు. అయినా నిధులు మంజూరు కావాలి కాదా, వీరు ఇరువురు ప్రత్యేక శ్రద్ద తీసుకొని ఈ రహదార్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి : ప్రత్యేకాధికారి



నెల్లిమర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గరికిపేట గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు హాజరయ్యారు. గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ది కార్యక్రమాలపై ఆయన సమీక్ష చేశారు. అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికారులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని అన్నారు. సమావేశం అనంతరం గ్రామంలో జరుగుతున్న హౌసింగ్ కాలనీ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ బి.సుదర్శనరావు, గృహ నిర్మాణ శాఖ ఎఇ రొంగలి పవన్‌కుమార్, ఇఓపిఆర్‌డి కె.సింహాద్రి, గ్రామ పెద్దలు గుంటమాని ఉమామహేశ్వరరావు, గుంటమాని రాజబాబు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నం



బొబ్బిలి, సెప్టెంబర్12, ప్రభాత వార్త : స్థానిక ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌కి చెందిన 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హేమంత్ కుమార్ 10వ తరగతి చదువుతున్నాడు. క్లాస్ రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా తోటి విద్యార్థులు అది గమనించి టీచర్స్‌కి తెలియజేశారు. వెంటనే వెళ్లి సపరియాయాలు చేసి ఎన్నారై హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ సతీష్‌కుమార్‌లు పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి బాధితుని ఆరోగ్య వివరాలు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## థ్యాంక్యూ సీఎం చంద్రబాబు సార్ : ఎక్సైజ్ శాఖ



సాలూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న ఎక్సైజ్ శాఖస్టేషన్ ఆవరణలో గురువారం ఉదయం సిఐ ఎం.వెంకటరావు, ఎస్ఐ జె.సంధ్యారాణి ఇంకా సిబ్బంది తమ మాతృశాఖ అయిన ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖగా ఏకీకరణ చేయడంతో సీఎం చంద్రబాబు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్ఈబి శాఖ ఏర్పాటు చేసిందో వాటి 12 జీవోలను ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్: 84 ప్రకారం రద్దు చేసిందని స్పష్టం చేశారు. అంతేకాకుండా మా డిపార్ట్‌మెంటు తరపున మరోసారి థ్యాంక్యూ సీఎం సార్ అలాగే థ్యాంక్యూ మంత్రిసార్ అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వారపుసంతలో హెచ్‌ఐవిపై అవగాహన




కురుపాం, సెప్టెంబర 12 ప్రభాతవార్త : కురుపాం వారపు సంతలో మీకు తెలుసా అనే అవగాహన ప్రోగ్రాం వైడివో నెట్‌వర్క్ అవుట్ రీచ్ వర్క్ ఎ.గీతారాణి ఆధ్వర్యంలో జరిగింది. గురువారం సంతలో ఈ వారంలో 1097 టోల్‌ఫ్రీ నెంబర్ కోసం అవకాశం కల్పించారు. ఈ నెంబర్ ప్రాముఖ్యత హెచ్‌ఐవి సుఖవ్యాధులుపై ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కి ఫోన చేయమని వివరించారు. ఈ వ్యాధి ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారిని చిన్నచూపు, హేళన చేయడం చేస్తే సహించేది లేదన్నారు. ఎవరైనా ఇలా చినన చూపు చూస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## 30 లీటర్ల నాటుసారా, 100 లీటర్ల బెల్లం ఊట సీజ్




బలిజిపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలో గల్లవల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా బలిజిపేట పోలీస్‌శాఖ ఎస్.ఐ సింహచలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీలో పట్టుబడ్డ 30 లీటర్ల నాటుసారా, వంద లీటర్ల బెల్లం ఊటను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని విలేకర్ల సమావేశంలో స్థానిక ఎస్.ఐ సింహచలం తెలియజేశారు. ఇకముందు ఇలాంటి అక్రమ నాటుసారా బెల్లం ఊటలను తారు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ కూడా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించింది



కొత్తవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని దేవాడ గ్రామానికి చెందిన కొత్తవలస బాపిస్ట్ చర్చి సెక్రటరీ కాకర దేవిడ్‌రాజు తన మానవత్వాన్ని చాటుకున్నారు. పెందుర్తి ఆదర్స్ డిగ్రీ కళాశాలలో చుదువుకుంటున్న ఒక నిరుపేద విద్యార్థి అయిన ఆర్.హేమంత్ కుమార్ ఎగ్జామ్ ఫీజు కట్టలేక బాధపడుతుంటే దేవిడ్‌రాజు తనకు తెలిసిన వారికి ఫోన్ చేసి విషయం చెప్పడం వారికి తోచిన సహయం అందించారు. ఈ మొత్తం అమౌంట్‌ని కలెక్ట్ చేసి విద్యార్థికి కళాశాల ఫీజు కట్టడానికి 7,500 ఇవ్వడం జరిగింది. అలాగే కెజిహెచ్‌లో చికిత్స తీసుకుంటున్న ఏ కొత్తపల్లి గ్రామం అనకాపల్లి జిల్లాకు చెందిన గురూజీకి రెండు వేల రూపాయలు ఆర్థిక సహయం చేడయం జరిగింది. సహయం ఎంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మక్కువ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : నేడు మక్కువ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33 కె.వి మావుడి, 111 కె.వి శంబర ఫీడర్‌పైన లైన్ పైన ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కవిరిపల్లి, ఎస్.ఆర్.పురం, తోటవలస, దేముడు, అంటీవలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరి కాగాన గోపాలరావు నాయుడు తెలిపారు. ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## అన్ని విఘ్నాలు తొలగి ప్రజలకు మేలు జరగాలి

### - ఎంపీపీ, జెడ్పీటీసీ



చీపురుపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : అన్ని విఘానలు తొలగి ప్రజలకు మేలు జరగాలని జడ్పీటీసీ వలిరెడ్డి శిరీషనాయుడు ఎంపిపి ఇప్పిలి వెంకట నర్సమ్మలు విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు. గురువారం స్థానిక లాబాలు రోడ్డు నందు ఏర్పాటు చేసిన వరసిద్ది వినాయక విగ్రహానికి ఎంపిపి ఇప్పిలి వెంకట్ నర్సమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష నాయుడులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక శరన్నవరాత్రి ఉత్సవాలతో భాగంగా చీపురుపల్లి పట్టణం లావేరురోడ్డు వీధిలో కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి వారి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి జడ్పీటీసీలతో పాటు విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడులు మాట్లాడుతూ వినాయకుడు ప్రదమ పూజ్యుడు ప్రమద గణాలకు అదిపతి విఘ్నాలను పొగొట్టి విశిష్ట దైం ఆయన్ను ఆరాధించేవారికి కొండంత అండ. అందేకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారన్నారు. అన్నదానంలో పాల్గొన్న మా అదృష్టంగా బావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకటనర్సమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వెస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, గివిడి కల్కి, గవిడి సురేష్, రఘుపాత్రుని, పట్నాయక్ శ్రీను పాల్గొన్నారు.

## హమ్మయ్య మళ్లీ మన మాతృశాఖకు వచ్చేశాం

### - ఎక్షైజ్ సిబ్బంది



శృంగవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : హమ్మయ్య మళ్ళీ మన మాతృ శాఖకు వచ్చేశాం ఇంకేం పరవాలేదు ఈ మాటలు అంటున్నది ఇంకెవరూ కాదు స్వయంగా ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ఉద్యోగులే అంటున్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా తదితర దందాను అరికట్టేందుకు ఇప్పుటు కొత్తగా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంటు సెట్‌ను ఏర్పాటు చేసింది. ఏర్పాటు చేసిన సెట్‌ల్ ఎక్సైజ్ ప్రొఇబిషన్ శాఖను చేర్చారు. అయితే ఇంకా ఈ సెట్‌లో ఎక్సైజ్‌శాఖతో పాటు పోలీసు, గనుల శాఖలను కూడా చేర్చారు. దీంతో సెట్‌లో ముఖ్యంగా ఇటు పోలీసు అటు గనులశాఖలకు ఎక్కువగా అధికారాలు కేటాయించారు. దీంతో ఆయా శాఖల కీలక పాత్రలు పోషించాయి. దీంతో సెట్‌లో ఎక్సైజ్ శాఖ డమ్మీగా మారిపోయింది. ఇక అప్పటి నుంచి ఎక్సైజ్‌శాఖ సిబ్బందికి పెద్దగా పని లేకుండా పోయింది. మరి అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖలో ఉన్న సుమారు 70 శాతం మంది సిబ్బంది 30 శాతం సిబ్బందిని మాత్రమే ఎక్సైజ్ శాఖలో ఉంచి మిగతా వారిని సెట్‌కు కేటాయించారు. ఎక్సైజ్‌కు కేటాయిసూ ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆమోదం చేశారు. మొత్తం మీద సెట్‌ను రద్దు చేస్తూ మళ్ళీ ఎక్సైజ్‌శాఖ వ్యవస్థను పునరుద్దరించనున్నారు. ఇక జివో విడుదలతో ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఆనందోత్సవాలతో మునిగినట్లు తెలుస్తోంది.

## గ్రామ సందర్శనలో పౌష్టికాహార మాసోత్సవాలు



గుర్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని మండల ప్రత్యేక అధికారి పెంటోజీరావు తెలిపారు. గురువారం ఎస్.ఎస్.ఆర్.పేట గ్రామంలో గ్రామ సందర్శన జరిగింది. గ్రామంఓ మండల అధికార బృందం పర్యటించి ఈ మేరకు గ్రామంలో నెలకొన్న సమస్యలు ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు, పిల్ల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువులో పాటు బయటపడుతూనే ఉన్నాయన్నారు. వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమశాఖ సెప్టెంబర్ నెలను పోషన్ మాసోత్సవంగా నిర్వహిస్తోందని తెలియజేశారు. మాసోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై గర్భిణీలు బాలింతలు ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలోపు పిల్లల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కల్యాణి, తహశీల్దార్ ఆదిలక్ష్మి, సిడిపివో ఆరుద్ర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం చూపడమే గ్రామ సందర్శన



దత్తిరాజేరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : గ్రామంఓ ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం చేయడమే గ్రామ సందర్శన ముఖ్య ఉద్దేశ్యమని మండల ప్రత్యేక అధికారి జోసఫ్ అన్నారు. గురువారం భూపాలరాజపురంలో అన్ని శాఖాధికారులతో గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టారు. ముందుగా మండల ప్రాథమిక పాఠశాలను పరిశీలించి స్కూల్ రికార్డులను తనిఖీ చేశారు. తరువాత పిల్లలు ఎలా చదువుతున్నారు బోర్డు మీద రాయమని ఉపాధ్యాయునికి తెలిపారు. మధ్యాహ్న భోజన పంటలను పరిశీలించి మెనూ ప్రకారం గుడ్లు కూరగాయలు వండి పెట్టాలని అన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడీ ప్లిలు బాగా చదువుతున్నారని కార్యకర్తను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, టీడీపీ మండల ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు హైమావతి పాల్గొన్నారు.

## నెల్లిమర్ల ప్రజలకు అండగా 'ఆనంద్ ఫౌండేషన్'

### - టిడిపి మండల కమిటీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్



నెల్లిమర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : నెల్లిమర్ల ప్రజలకు ఆనంద్ ఫౌండేషన్ అండగా ఉంటుందని టిడిపి మండల కమిటి అద్యక్షుడు, ఆనంద్ ఫౌండేషన్ ఛైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. నగర పంచాయితీలోని 13,14 వార్డుల్లో ఆయన గురువారం పర్యటించారు. వీధుల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు 13వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు ప్రహారీ గోడ కావాలని కోరారు. అలాగే 14వ వార్డులో మహిళలు తాగు నీరు కోసం బోరు ఏర్పాటు చేయాలని, డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరచాలని, కమ్యూనిటీ హాలు నిర్మించాలని ఆనంద్‌కుమార్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్టాడుతూ నెల్లిమర్ల అభివృద్ధిలో తనతో పాటు తన ఆనంద్ ఫౌండేషన్ సంస్థ భాగస్వామ్యం అవుతుందని అన్నారు. సమస్యల గురించి ఎంఎల్ఎ లోకం నాగమాధవి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పలువురు రేషన్ కార్డుల కోసం, సామాజిక పింఛనల కోసం ఆనంద్‌కుమార్‌ను కోరారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆనంద్‌కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఆ పార్టీ నాయకులు మజ్జి ఆదినారాయణ, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్‌కుమార్, జనసేన నాయకులు రవ్వా నాని, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామ సందర్శనలో పాల్గొన్న ఎంపిడిఓ



బాడంగి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని బీమవరం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం గురవుఆరం జరిగింది. మండల ప్రత్యేక అధికారి సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఆంజనేయులు కలిసి ఈ గ్రామ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం సచివాలయంతో పాటు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేపట్టారు. కేంద్రాలలో స్కూల్ పిల్లల హాజరు, ఆరోగ్యం, పౌష్టికాహార నిల్వలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకరఉ ఏర్పాటు చేసిన సీమంతం కారక్రమాలు తిలకించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ నాగమని, ఏపిఎం భాగ్యలక్ష్మి, ఏపివో విజయలక్ష్మి, సర్పంచ్ ప్రతినిధి చప్ప తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



మెరకముడిదాం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని గర్భాం కొత్తకర్ర గ్రామాల్లో విజిలెన్స్ ఎస్పీ బి.ప్రసాదరావు ఆధ్వర్యంలో సుమారు 35 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు. మండలంలో అక్రమ పిడిఎస్ బ్యిం నిల్వలు ఉన్నాయని సమాచారం మేరకు ఈ దాడులు జరిగినట్లు ఎస్పీ తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌కి తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డిఎస్పీ ఎస్.కిరణ్‌కుమార్, సిఐ బి.సింహచలం, ఎస్.ఐ బి.రామారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగమణి, డిసిఎస్‌డిటి రామారావు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## జిల్లాలో నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు



పార్వతీపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : జిల్లాలో నేత్ర దాన పక్షత్సోవాలు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా నేత్ర వైద్యాధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలను దానం చేయడానికి అంగీకరించే ప్రక్రియలో దేశవ్యాప్తంగా పదిహేను రోజులు పాటు నిర్వహించే నేత్రదాన పక్షత్సవాలు భాగంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశ్యాఖ ద్వారా నేత్ర దానంపై అవగాహన సదస్సులను ర్యాలీలు నిర్వమించి 250 మందిని చైతన్య పరిచి 185 మందించే నేత్రదానానికి అంగీకరిపజేశారు. ఈ పక్షోత్సవాలలో భాగంగా జియ్యమ్మవలస మండల పెద్ద బుడ్డిడి గ్రామానికి చెంఇన కల్లేపల్లి కూర్మయ్య వయస్సు 96 2016లో అతను నేత్రాదానికి అంగీకరించి ఉన్నందున అతను వృద్దాప్య రీత్యా చినపోయినందున అతను కుమార్తెలు తండ్రి నేత్రదానికి చేసిన విషయం గ్రహించి శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థకి అందజేశారు. విశాఖ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ద్వారా నేత్రదానం కోసం అతని కార్నియాలను సేకరించిన పిమ్మట ఇద్దరు అంధులకు అమర్చి కంటి చూపును కల్గించే అవకాశం అతను దానం చేసిన నేత్రాలు ద్వారా పొందినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద అధికారి డాక్టర్ జీ.రు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ నేత్రదాన అవగాహన చైతన్య కార్యక్రమాలు జరపడానికి జిల్లాలో పని చేస్తున్న నేత్ర వైద అధకిఆరులు, నేత్ర వైద్య సహాయకులు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## పిహెచ్‌సి పరిధిలో వైద్యాధికారులు నిరవదిక నిరసన



పాచిపెంట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పాచిపెంట, గురవునాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసిన వైద్యాధికారులు రవిచంద్ర, సురేష్ చంద్రదేవ్ ప్రభుత్వం విడుదల చేసిన జి.వో 85ను రద్దు చేయాలని నల్లబ్యాడ్జీలతో నిరసన చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర వైద్యులు సంఘం గత రెండు నెలల నుంచి జివో రద్దు చేయమని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం నిరసన చేస్తే తమ డిమాండ్లను నిరసన ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే 15వతేదీలో విజయవాడ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలు చేయక తప్పదని 16వ తేదీన 85 జివోని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## నేత్ర వైద్య శిబిరంలో 76 మందికి పరీక్షలు



గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని కొండలక్ష్మీపురంలో గురువారం మానవీయత స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 76 మంది నేత్ర రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించగా 36 మంది నేత్ర రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు గుర్తించారు. ఎంపికైన 36 మందికి పుష్పగిరి కంటి ఆసుపత్రి ద్వారా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మానవీయత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్లా గోవిందరాజులు, సర్పంచ్ పాండ్రంకి కామేశ్వరరావు, డాక్టర్ బి.కామేశ్వరరావు, ఆదినారాయణ, లక్ష్మణనాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం : ఎడిఇ శివకుమార్

గజపతినగరం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని టౌన ఫీడర్ మీద ఉన్న పురిటిపెంట గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు ఎడిఈ శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

## కామ్రేడ్ ఏచూరికి నివాళులు



మక్కువ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మక్కువ మండలం దుగ్గేరులో కామ్రేడ్ సీతారం ఏచూరికి నివాళులు సిపిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొల్లి గంగునాయుడు, మండల కన్వీనర్ బాడంగి ప్రభాకర్, దుగ్గేరు శాఖ కార్యదర్శి కె.ఆనంద్, గౌరమ్మ శ్రీను అర్పించారు. ఈ సంరద్భంగా గంగునాయుడు మాట్లాడుతూ సీతారం ఏచూరి విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలము వైపు ఆకర్షించారని తరువాత సిపిఎం పార్టీలో చేరి కీలక బాధ్యతలు నినర్వహించారన్నారు. ఏచూరి ఆశయాలను వామపక్ష వాదులు అందరూ ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.

## సెబి సిబ్బంది ఎక్సైజ్‌శాఖగా మార్పు



బొబ్బిలి, సెప్టెబంర్12, ప్రభాతవార్త : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిపార్టు మెంటును, ఎక్సైజ్ డిపార్టులో విలీనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నేడు ఎక్సైజ్ ఆపీసులో పాలబిశేకం చేసారు. గురువారం బొబ్బిలి ఎక్సైజ్‌శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి మురళీధర్ ఆద్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర, చంద్రబాబునాయుడు చిత్రపటానిక పాలాభిశేఖం నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మాపాత ఎక్సైజ్ శాఖగా మార్చలడం మాకు ఎంతో అదనపు పని భారం తగ్గించారని. సిబ్బంది పెరుగుతారని అన్నారు. మారాష్ట్ర ఎక్సైజ్ శాఖ అదికార్ల ఆదేశాలతో మేము పాలాభిశేకం చేసి ధన్యావాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైఎస్‌వి రామారావు పాల్గొన్నారు.

## జమ్మాదేవిపేటలో గ్రామ సందర్శన



లక్కవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని జమ్మాదేవిపేటలో గురువారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రూపేష్, తహశీల్దార్ ప్రసాదరావు పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వరరావు, మండల స్థాయి అధికారులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించినప్పుడు వివిధ సమస్యలను అధికారులు గుర్తించారు. ప్రధానంగా గ్రామంలో గల సుబ్రహ్మణ్యం పంతులు ఇంటి నుంచి మరిడమ్మ గుడి వీమదుగా కొత్తగా కాలువ తవ్వటకు ఊర చెరువులో రెండు మదుము రైల్వే లైన్ వేసి సమంయలో మరమ్మతులకు గురైనందున కొత్తది నిర్మాణం చేయమని రైతులు కోరనున్నారు. లెంక అప్పారావు ఇంటి నుంచి రత్నం ఇంటి వరకు కాలువ మరమ్మతు చేయమని కోరారు. ఎస్సీ కాలనీలో కాలువ నీరు పారుటకు సమస్యగా ఉన్నందున ఉపాధి హామ పథకం ద్వారా 1 సోక్ పిట్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు.

## ఆకుముడత పురుగు పట్ల అప్రమత్తత అవసరం



గజపతినగరం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : వరిలో ఆకుముడత పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ గజపతినగరం సహాయ సంచాలకుడు కె.మహరాజన్ అన్నారు. మండలంలోని కెఎస్ఆర్ పురం, పిఎస్ఆర్ పురం గ్రామాల్లో ఆయన పర్యటించి గురువారం పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఆకులు నిలువుగా ముడుచుకుని, తెల్లని గీతలతో ఆకు ముడతలు విడదీస్తే లేత పసుపు, ఆకుపచ్చ గొంగళి పురుగులు కనిపించినపుడు , పొలంలో గుంపులు,గుంపులుగా ఎగిరే రెక్కల పురుగులు కనిపించినపుడు ఆకు ముడత పురుగు ఉన్నట్లుగా రైతులు గుర్తించాలని ఆయన సూచించారు. వరి పొలంలో ఎకరాకు కనీసం 15 నుంచి 20 చోట్ల పొలంలో అక్కడక్కడ పక్షిస్థావరాలు ఏర్పాటుచేయడం ద్వారా పురుగు ఉధృతి పెరగకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

## కేంద్ర మంత్రికి పదవి పట్ల పలువురు హర్షం



**కంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కీలక పదవి లభించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిన రామారావు, తెలుగు యువత మాదిన ప్రదీప్‌లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆసియా ఫసిఫిక్ మినిస్ట్రియల్ కాన్ఫరెన్స్ చైర్మన్‌గా 40 దేశాల ప్రతినిధులు ఎన్నుకోవడం పట్ల కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు గౌరవమైన పదవి దక్కిందని వారు ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు ఇంకా ఎన్నో పదవులు అధిరోహించాలని కోరారు. మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## 74 మంది కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక



**వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారిచే గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 74 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు బడ్డుమాసింగికి చెందిన ప్రగతి సేవా సొసైటీ అధినేత పి.హరిబాబు విలేకర్లకు తెలిపారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో 124 మంది హాజరు కాగా ఇందులో 74 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వీరిని విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ రమణ, డాక్టర్ మురళి, నవజీవన్, తిరుపతి, చీఫ్ మేనేజర్ ఎస్.వి.రమణ, సత్యశ్రీతో పాటు జి.మురళి, కె.సన్యాసిరావు, వరాహ నరసింహరావు, జి.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతిన వారి వీధిలో భారీ అన్నదానం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో 15వ వార్డు పాతిన వారి వీధిలో భారీ అన్నదాన కార్యక్రమం గురువారం జరిగింది. శ్రీశ్రీ వరసిద్ధి వినాయక పంచరాత్రి మహోత్సవంలో భాగంగా పూజా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పిల్లలు, పెద్దలు, పూజా కమిటీ సభ్యులు దగ్గరుండి ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భారీ ఎత్తున వచ్చి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతి ఒక్కరూ ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తామని కమిటీ యూత్ సభ్యులు తెలిపారు. ఈ అన్న సమారాధనకు సుమారు 3వేల మంది భక్తులు వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## 34 బస్తాల రేషన్ బియ్యం సీజ్ : తహశీల్దార్



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** స్థానిక రైల్వేస్టేషన్ నుంచి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న 34 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తహశీల్దార్ ఎన్.వెంకటరావు చెప్పారు. వేకువజామున తరలించేందుకు సిద్ధంగా ఉన్న 14 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ఉప్పలవీధికి చెందిన గేదెల ధనలక్ష్మి మరో నలుగురి వద్ద ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఏఎస్‌పేట గొడౌన్‌కు తరలించినట్లు చెప్పారు. వీరిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సిఎస్‌డిటి సంతోష్, ఆర్ఐ నర్తు కృష్ణ ఈ దాడుల్లో పాల్గొన్నారని చెప్పారు. రేషన్ బియ్యం అమ్మినా, కొనినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. లబ్ధిదారులు బియ్యాన్ని వినియోగించుకుండా అధిక ధరలకు అమ్ముతున్నారని వాళ్ల రేషన్‌కార్డులు రద్దు చేస్తామని చెప్పారు. నిల్వ ఉంచిన వ్యాపారస్తులపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఆటల పోటీలకు 300 మంది విద్యార్థులు హాజరు



**వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జరిగిన మండలస్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో 300 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరైనట్లు పాఠశాల హెచ్ఎం సోంబూరు విలేకర్లకు తెలిపారు. ఇందులో 14 సంవత్సరాల్లోపు, 17 సంవత్సరాల్లోపు కలిగిన విద్యార్థులకు రెండు గ్రూపులుగా విడదీసి ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎంఈఓ 2 రోగోలు ఆనందరావు, మండల ఎంఎస్ఓ ఎస్.ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ మధుసూదన రావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రామకృష్ణ, మండలంలో గల అన్ని పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు. క్రీడాకారుల భోజన సౌకర్యాల కోసం జామి లక్ష్మీనారాయణ 5వేల రూపాయలను అందజేశారు. వారికి వ్యాయామ ఉపాధ్యాయులు సంఘం ధన్యవాదాలు తెలియజేశారు.

## మత్తు పదార్థాల అనర్థాలు గురించి తెలియజేయాలి



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజలకు తెలియజేయాలని ఐసిడిఎస్ పీఓ నాగరాణి చెప్పారు. ఫకీరుపేట అంగన్వాడీ ప్రీస్కూల్‌లో పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతి దివ్య వార్డు తెలుగుదేశం ఇన్‌చార్జ్ నాగరాజుపాత్రో, కస్తూర్బా విద్యాలయం సిబ్బంది, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలో చిన్న కేశినాయుడుపేట, సందిపేటలో గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పరిమళ, నందిని ఆధ్వర్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరాలు నిర్వహించారు. సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా నిల్వ ఉంచిన నీటిని తొలగించాలని సూచించారు. చిన్న కేశినాయుడుపేటలో 28 మంది, సందిపేటలో 40 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాలు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.సూర్యకళ, ఎంఎల్‌హెచ్ పి.శైలు, దేవి, ఎఎన్ఎం లక్ష్మీరాజ్యం తదితరులు ఉన్నారు.

## ఇసుక ర్యాంపు నిర్వహణకు ప్రజాభిప్రాయ సేకరణ



**జలుమూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని అందవరం, దొంపాకలో ఇసుక ర్యాంపు నిర్వహణకు సంబంధించి గురువారం ఆర్డీఓ రంగయ్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామంలో ర్యాంపు నిర్వహించేందుకు ప్రజల నుంచి అభిప్రాయలను తీసుకుని వాటిని రికార్డు చేశారు. కొందరు ర్యాంపు నిర్వహించడం వల్ల కలుగు నష్టాలను తెలిపారు. మరికొందరు ర్యాంపు నిర్వహిస్తే పని దొరుకుతుందని తెలిపారు. ముందుగా గ్రామానికి అవసరమైన వసతులు కల్పించి, ప్రధానంగా అందవరం బ్రిడ్జిని నిర్మించమని తెలిపారు. ర్యాంపులకు అనుమతులను ఇచ్చేందుకు అంగీకారం ఉందా లేదా అనేది తెలుసుకుని కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రాగాన శ్యామ్, గోవిందరావు, ఆర్.రాంబాబు, అధికారులు, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఈఈ రామానాయుడు, ఏజీ వంశధారరెడ్డి, హరీష్, ఎస్సై అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి




**సారవకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేద్దామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులపై శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించారు. దశల వారీగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గిరిజన గ్రామాల్లో తాగునీరు మరియు మౌళిక వసతులు, పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని ఎల్లవేళలా ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, తహశీల్దార్ ఎంపీడీఓ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న కలెక్టర్



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం సాయంత్రం స్థానిక శ్రీకొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై నిర్వహించే సమీక్ష సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు సుసరాపు గణపతి శర్మ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ ఫర్మన్ మహమ్మద్ ఖాన్, బోయిన గోవిందరాజులు, కల్లి నాగయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపాలిటీ డ్వాక్రాల సీఓ కె.వినోద్ అన్నారు. గురువారం పట్టణంలో మీసేవలో యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆర్థిక సైబర్ మోసాలపై ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 కు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు. ఏటీఎం కార్డ్స్, క్రెడిట్‌కార్డ్సుపై కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎం కె.రాజేష్, ఆర్‌పి భాగ్యలక్ష్మి, సిఎఫ్ఎల్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను), రామారావు, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు దాడులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలో దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగంపై దాడులు నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ పర్యవేక్షణలో సచివాలయం, వార్డు కార్యదర్శులతో కిరాణాదుకాణాలు, పాన్‌షాపులు, తోపుడుబళ్లు, ఫాస్ట్‌ఫుడ్ దుకాణాలు, హోటళ్లు, చాట్ దుకాణాలను తనిఖీ చేశారు. మూడు షాపుల నుంచి 8.5 కిలోల క్యారీ బ్యాగులను సీజ్ చేసి వెయ్యి రూపాయలు జరిమానా విధించినట్లు చెప్పారు.అంతకు ముందు కమిషనర్ ఎన్.రమేష్ వార్డు సెక్రటరీలతో గృహనిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అసంపూర్తి ఇళ్లు పూర్తి చేయాలని సూచించారు.

## పాడి రైతులకు అందుబాటులో వీర్య నాలికలు

### - డిఎల్‌డిఎ డాక్టర్ ఎన్.దామోదర్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** శ్రీకాకుళం డివిజన్ పరిధిలో 90 శాతం ఆడపెయ్యల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం కింద రాయితీతో వీర్య నాలికలు అందించినట్లు డిఎల్‌డిఎ డాక్టర్ దామోదర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు. గురువారం చిట్టేవలస గ్రామ పరిధిలో గర్భకోశ చికిత్స మరియు లేగదూడల ప్రదర్శన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కృత్రిమ గర్భోత్పత్తికి పశువులతో పాటు వీటి సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పశువులకు పరీక్షలు నిర్వహించి రైతులకు సూచనలు చేశారు. 1350 రూపాయల విలువ చేసే 2 వీర్య నాలుకలను 850 రూపాయల రాయితీతో 500 రూపాయలకే రైతులకు అందించినట్లు వివరించారు. అలాగే ఆడ దూడను ప్రసవించకపోతే 250 రూపాయలు తిరిగి రైతులకు జమ చేస్తామని అలాగే వీర్యనాలికలు ఉపయోగించిన తర్వాత కూడా పశువులకు చూడు కట్టకపోతే 500 రూపాయలు కూడా తిరిగి చెల్లిస్తామన్నారు. లేగదూడల ప్రదర్శనలో మొదటి మూడు వరుసలలో ఉన్న వారికి బహుమతులు అందించారు. పాడి రైతులు అందిస్తున్న పథకాన్ని వినియోగించుకుని రైతుల పాల ఉత్పత్తిని పెంపొందించాలని ఏడి డాక్టర్ రోలింగ్ ఆనందరావు తెలిపారు. డాక్టర్ హేమలత, ఓంకార్‌లు పశువులను పరిశీలించి వ్యాధులపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శరత్చంద్ర రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** మెళియాపుట్టి మండలం గంగరాజపురం గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా అర్జున్ బిస్వాల్ అనే నిరుపేద కుటుంబం యొక్క ఇంటి గోడలు కూలి పోవడంతో నిరాశ్రయులయ్యారు. ఈ సంఘటన తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ఆదేశాల మేరకు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పాతపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి గంగరాజపురం గ్రామానికి వెళ్లి కూలిపోయిన ఇంటిని పరిశీలించి, ఆ కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, 2వేలు రూపాయల నగదు అందజేయడం జరిగింది. ఈ విషయం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టిలో పెట్టి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డితో పాటు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు చంద్రశేఖర్, మండల తెలుగు యువత బసవ పరమేష్‌రెడ్డి, సర్పంచ్ బమ్మిడి భాస్కరరావు, మాజీ సర్పంచ్ గోక మోహనరావు, బొంగర్ల ఖగేష్, మజ్జి వీరన్న, మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చక్రి, వరిశ గణపతిరావు, నందేష్, కంచరాన లావుడు, నట్టికూళ్ల భువనప్రసాద్, వరిశ బాలకృష్ణ, సంతోష్ దొళాయి పాల్గొన్నారు.

## 'బాధితుల సహాయార్థం తాము సైతం'



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** బుడమేరు వాగు నీటి వరదల వల్ల విజయవాడ తదితర ప్రాంతాలు నీట మునిగి జలమయం కావడంతో ప్రజా జీవన వ్యవస్థ అతలాకుతలమై వారిని ఆదుకునే నేపథ్యంలో మేము సైతం మా ఈ చిరు ప్రయత్నమని కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల బ్లూమింగ్ బ్రాడ్స్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ముందుకు సాగారు. వారు సైతం వ్యక్తిగతంగా ఒకింత సహకారం అందిస్తూనే గురువారం కోటబొమ్మాళి మండల కేంద్రంలో వీధుల్లో బాధితుల సహాయార్థం నినాదాలు చేస్తూ ర్యాలీగా ఇంటింటికి వెళ్లి రూ.24వేల నగదును సమీకరించారు. ఈ సేకరించిన నగదును జిల్లా ప్రైవేటు స్కూల్ యాజమాన్యం (ఆప్సా) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని నిరాశ్రయులైన ప్రజలకు చేరేటట్లు తమ వంతు సహాయం చేస్తామని బ్లూమింగ్ బ్రాడ్స్ పాఠశాల కరస్పాండెంట్ నెయ్యిల చంద్రరావు, ప్రిన్సిపాల్ డబ్బీరు దుర్గాప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణం వలన రైతులకు ఉపయోగం

**కంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** సోంపేట డివిజన్ కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల కేశరపడ గ్రామంలో గురువారం జిల్లేడు ద్రావణం గూర్చి రైతులకు అవగాహన కల్పిస్తూ దాని వలన ఉపయోగాలు, జిల్లేడు ద్రావణం వలన వరిలో వచ్చే పోటాష్ లోపం మరియు రసం పీల్చు పురుగులు తెగుళ్ల నివారణ జరుగుతుందని మండల యాంకర్ టి.శివానందం రైతులకు తెలియజేయడం జరిగింది. తయారీవిధానం డెమో రూపంలో 200 లీటర్ల నీటిలో 20కేజీల జిల్లేడు ఆకులు గుండగా చేసి 10 లీటర్ల దేశీయ ఆవు మూత్రం వేసి మూడు రోజులు ఉదయం సాయంత్రం సవ్య దిశలో కలుపుతుండాలి. 4వ రోజు నుంచి ఏడు రోజుల లోపు పూర్తిగా వాడేయాలని రైతులకు చెప్పడం జరిగింది. దీనికి హాజరైన వారు మహిళా సంఘ సభ్యులు లీడ్ ఫార్మర్స్, వీఏఏ బి.సాయి ప్రసన్న మరియు ఐసిఆర్‌పి రోహిణి, బి.పుష్పలత, జి.భవానీ హాజరు కావడం జరిగింది.

## రోజువారి ఆహారంలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**అరసవిల్లి, సెప్టెంబర్ 12, ప్రభాత వార్త :** సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య మరియు పోషకమైన ఆహారం చాలా ముఖ్యమైనదని నటి సోహా అలీ ఖాన్, మాక్స్ హెల్త్‌కేర్‌లోని జాతీయ పోషకాహార మాసం ప్రాంతీయ అధిపతి రితికా సమద్దర్ అన్నారు. సరైన పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జాతీయ పోషకాహార మాసాన్ని జరుపుకుంటున్న సందర్భంగా వారు మాట్లాడుతూ బాదం, తృణధాన్యాలు, కూరగాయలు, పండ్లు, చిక్కుళ్ళు వంటి పోషకాలు సమృద్ధిగా కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడం సరైన ఆరోగ్యాన్ని పొందడంలో కీలకమైనదన్నారు. బాదంపప్పులో 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయని ఇవన్నీ మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి సహాయపడతాయన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్)- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ఇటీవల భారతీయుల కోసం ఆహార మార్గదర్శకాలను విడుదల చేసిందని, బాదంపప్పును ప్రతిరోజూ తినడం వల్ల బరువును నిర్వహించడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాలలో సహాయపడుతుందని చెప్పారు.

# శ్రీకాకుళం వార్త



## అంగరంగవైభవంగా కొత్తమ్మతల్లి ఉత్సవాలు

### - రాష్ట్ర పండగగా ప్రకటించాం - ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాం

### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12, ప్రభాత వార్త :** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలు అక్టోబర్ 1 నుంచి 3వ తేదీవరకు నిర్వహించనున్నామని, ఈ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల నిర్వహణపై అన్నిశాఖల అధికారులు, గ్రామ పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో క్యూల్కెన్లు, భారికేట్లు, విద్యుత్ అలంకరణలు వంటివి, అలాగే కోటబొమ్మాళి పెద్దచెరువు నుంచి కొత్త పేట జంక్షన్ వరకు విద్యుత్ అలంకరణ, సౌండ్ సిస్టం, ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల భయో టైయిలెట్సు ఏర్పాటు చేయాలని, అలాగే కోటబొమ్మాళి పెద్ద చెరువు నుంచి కొత్తపేట జంక్షన్‌కు రోడ్డుకు ఒక లేయర్ నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, రెండుచోట్ల అన్నధానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లా నుంచే కాకుండా ఒడిస్సా, ఇతర రాష్ట్రాలు నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరు అవుతున్న దృష్ట్యా ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లో త్రాగునీరుతో పాటు చిన్న పిల్లలకు పాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ ఆలయం అభివృద్ధికి 1982 నుంచి అప్పటి శాసన సభ్యులు కింజరాపు ఎర్రన్నాయుడు సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని అ తరువాత తాను కూడా సీజీఎఫ్ నిధులతో అంచలంచెలుగా అభివృద్ధి పదంలో నడిరచించామని అయితే గడిచిన ఐదేళ్లల్లో వైసీపీ నేతలు ఈ ఆలయంపై సీత కన్ను వేసి రంగులు వేసిన పాపాన పోలేదన్నారు. గాలి గోపురంపై పిడుగుపడడంతో కొంత భాగం మరమ్మత్తులకు గురైందని కనీసం దానిని కూడా మరమత్తులు చేపట్టాలేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. సంబంధిత గుత్తేదారును పిలిచి వాటి మర్మత్తులను ఆదేశించారు. ఉత్సవాలు ముందే ఈ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ ఆలయాన్ని విశాఖపట్నంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారిని తలపించేవిధంగా తాను బాధ్యత తీసుకుంటానని అయన భరోసా ఇచ్చారు. తాను ఎన్నికలు ముందు హామీ ఇచ్చానని, అధికారంలో రాగానే అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండగగా నిర్వహిస్తామని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని ముఖ్యమంత్రి కూడా తాను అడగగానే అవకాశం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దుతానని తెలిపారు. అలాగే ఇక నుంచి ఉచిత ప్రసాదం, ఉచిత దర్శనం అమలులోకి తీసుకురావాలని, అలాగే జాతరకు వచ్చిన చిరు వ్యాపారులనుంచి, ఇతర దుఖానాల వద్ద నుంచి బలవంతపు వసూళ్లు చేయరాదని, జాయింట్ వీళ్ళు రంగుళ రాట్నం నిర్వాహకులు కూడా ఆలయానికి ఎటువంటి ఫండ్ డిమాండ్ చేయకుండా భక్తులకు స్వల్ప టిక్కెట్లుతో వినోదం కల్పించాలని సూచించారు. మొక్కులు చెల్లించుకొనేవారు కోళ్లు, గొర్రెలు వేటలు వేసిన వారి వద్ద ఎటువంటి రుసుము తీసుకోవద్దని నిర్వాహకులకు తెలిపారు. ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం నిర్వహించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడ తూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మూడు రోజులు పాటు భక్తులకు సేవలు అందించాలని మొట్టమొదటి సారిగా రాష్ట్రంగా నిర్వహిస్తున్న అమ్మవారి పండగలను కనుల పండగగా నిర్వహిద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహ్మద్ ఖాన్, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, పినకాన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి అచ్చెన్నాయుడు కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు.

## పిల్లల మనోవికాసానికి క్రీడలు అవసరం : ఎమ్మెల్యే



**నరసన్నపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** గురువారం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రిగ్ మీట్ ఆటల పోటీలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు, శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరమని, ఒక్క చదువు మాత్రమే కాకుండా క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని, క్రీడల ద్వారా పిల్లలకు మానసిక వికాసం కలుగుతుందని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని, క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నతమైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ మండల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని వీఆర్వోకి గాయాలు

**బూర్జ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** బూర్జ మండలం పెద్దపేట జంక్షన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మామిడివలస సచివాలయంలో వీఆర్వో దూసి సంజీవరావుకు తీవ్ర గాయాలయ్యాయి. విధులకు హాజరయ్యేందుకు తన స్వగ్రామమైన వీరఘట్టం నుంచి మామిడివలస వెళ్తుండగా మార్గమధ్యంలో గల పెద్దపేట సమీపంలో సీఎస్పీ రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో వీఆర్వో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడైన వీఆర్వోను పాలకొండ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి శ్రీకాకుళం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాదక ద్రవ్యాల రవాణాపై ఎస్ఐ నిఘా



**రేగిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలం బూరాడ జంక్షన్ వద్ద గురువారం మాదకద్రవ్యాల రవాణాపై ఎస్సై నీలావతి వాహనాలను తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణాపై దృష్టి సారించారు. ఇటీవల రాజాంలో గంజాయితో పట్టుబడటంతో ఎస్సై నిఘా ఉంచి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. రేయింబవళ్లు తేడా లేకుండా తన సిబ్బందితో కార్లు, ఆటోలు, జీపులు, బస్సులు, ఇతర వాహనాలను ఆపి తనిఖీలు చేపడుతున్నారు. మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు. ఎస్సై నీలావతితో పాటు హెచ్‌సి శ్రీను, సూర్యారావు, కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

## ఏచూరి మృతికి సంతాపం తెలిపిన మార్కెండేయులు

**కంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** సీపీఎం జాతీయ నాయకుడు సీతారాం ఏచూరి మృతి పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక సంఘం మాజీ కార్యదర్శి, కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదిన మార్కండేయులు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ఏచూరి రాజకీయంగా దేశానికి సేవలు అందించారని ఆయన మృతి బాధాకరమని తెలియజేశారు. ఆయన మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని అన్నారు.

## ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** మండలంలోని రైతులు ఎరువులు సద్వినియోగం చేసుకోవాలని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్ అన్నారు. ఆయన గురువారం స్థానిక పిఎసిఎస్ గొడౌన్‌లో ఎరువులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత మండలానికి 20 క్వింటాల యూరియా వచ్చిందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని రైతులు ఏ విధంగానూ అధైర్య పడవద్దని ఆయన అన్నారు. రైతులకు కావల్సిన ఎరువులు ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం పట్టణ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ సీఈఓ బూరాడ పైడిరాజు, ఉమామహేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

13-9pg10.qxd:13-9pg10.qxd 1/1/02 5:51 AM Page 1



# ఇక నోయిడాలో అడుగుపెట్టం

## 4వ రోజూ మ్యాచ్ రద్దుతో అఫ్ఘానిస్థాన్ అసంతృప్తి




**ఢిల్లీ:** భారత్‌లోని నోయిడా స్టేడియం పరిస్థితులపై ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము ఇంకెప్పుడూ నోయిడాకు రాబోమంటూ ఆ దేశ క్రికెటర్లు స్పష్టం చేశారు. నాలుగు రోజులుగా మ్యాచ్‌లు జరగక, హోటళ్ల లోనే ఉండిపోవాల్సి వచ్చిందని, చివరకు నోయిడా స్టేడియంలో న్యూజిలాండ్, తమకు మధ్య ఇక 5 రోజుల టెస్ట్ మ్యాచ్‌లు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం కారణంగా గ్రేటర్ నోయిడా వేదికగా న్యూజిలాండ్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు అయ్యే దిశగా సాగుతోంది. వర్షం కారణంగా నాలుగో రోజు గురువారం నాటి మ్యాచ్ సైతం రద్దయింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నోయిడాలోని షాహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ స్టేడియంలోని ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం నోయిడాలో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. మైదానం మొత్తాన్ని గ్రాండ్ స్టాఫ్ కవర్లతో కప్పి ఉంచారు. ఈ క్రమంలోనే గురువారం జరగాల్సిన నాలుగో రోజు ఆటను కూడా అంపైర్లు రద్దు చేశారు. అయితే ఆఖరి రోజైన శుక్రవారం కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో టెస్ట్ మ్యాచ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయే సూచనలు కన్పిస్తున్నాయి. కాగా వాస్తవానికి ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మ్యాచ్ కంటే ముందు కురిసిన కుండపోత వర్షాల వల్ల మైదానం చిత్తడిగా మారింది. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో వర్షంతో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేదు. దీంతో మైదానం రెడీ చేసేందుకు గ్రౌండ్ స్టాఫ్ తీవ్రంగాశ్రమించారు. అయితే 9వ తేదీ రాత్రి భారీ వర్షం కురవడంతో న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య తొలి రోజు మ్యాచ్ రద్దయింది. దీన్ని అధిగమించేందుకు మర్నాడు 10వ తేదీన జరిగే మ్యాచ్‌కు మరో అర్థగంట అదనంగా సమయం ఉంటుందని అంపైర్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10వ తేదీన జరగాల్సిన రెండో రోజు మ్యాచ్ కోసం మైదానంలో పదుల సంఖ్యలో గ్రౌండ్ సిబ్బంది పనిచేశారు. ల్యాండ్ స్కేప్‌గడ్డి గడుల్నితెచ్చి మైదానమంతా పరిచే పనిలో పడ్డారు. ఫ్యాన్‌లు అమర్చి మైదానం ఆరేలా కృషి చేశారు. కానీ ఔట్ ఫీల్డ్ మాత్రం చిత్తడిగా ఉండటంతో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా అంపైర్లు రెండో రోజు ఆటనూ రద్దు చేశారు. మూడో రోజు 11వ తేదీన కూడా తడితో మైదానం సిద్ధం కాలేదు. దీంతో మూడోరోజు కూడా టాస్ పడకుండానే రద్దయింది. అయితేఎలాగైనా మైదానాన్ని సిద్ధం చేసి నాలుగో రోజు 98 ఓవర్లు పాటు, ఆటను నిర్వహించాలని అంపైర్లు భావించారు. కానీ మళ్లీ నోయిడాలో వర్షం రావడం, మైదానం ఔట్ ఫీల్డ్ తడిగా మారడంతో 12వ తేదీ గురువారం నాడు జరగాల్సి నాలుగో రోజు ఆడను కూడా రద్దు చేశారు. దీంతో అటు ఆఫ్గన్ తోపాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నోయిడా గ్రౌండ్‌తో సమయం అంతా వృధా అయిందని అసహనానికి లోనయ్యారు.



## స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితికి స్వర్ణం

**ఢిల్లీ:** జాతీయ స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితి స్వర్ణం సాధించింది. మంగుళూరు వేదికగా జరుగుతున్న 77వ జాతీయసీనియర్ ఆక్వాటిక్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రయువతి స్విమ్మర్ వ్రితి పతక జోరుదిగ్విజయంగా కొనసాగుతోంది. ఈత కొలనులో తనకు తిరుగులేదని మరోసారి చాటి చెబుతూ వ్రితి సత్తాచాటింది. మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో వ్రితి పసిడి పతకంతో మెరిసింది. ప్రత్యర్థులకు ధీటైన పోటీనిస్తూ ముందుకు సాగిన వ్రితి 17:45:63 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఇకకర్నాటకు చెందినశిరిన్ 17:50:61 సెకన్లలో, ఢిల్లీకి చెందిన భవ్యసచ్‌దేవ్ 18:00:28 సెకన్ల టైమింగ్‌లో వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించుకున్నారు.

## చెస్ ఒలింపియాడ్‌లో భారత్ శుభారంభం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహిళల, పురుషుల జట్లు అలవోక విజయాలతో శుభారంభం చేశాయి. హంగేరీలోని బుడాపెస్ట్‌లో ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో జమైకా జట్టుతో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3.5-0.5తో గెలుపొందింది. భారత్ జట్టులోని వైశాలి 29 ఎత్తుల్లో క్లార్క్ అడానిపై, తానియా సచ్‌దేవ్ 41 ఎత్తుల్లో గ్రాబియేలా వాట్సన్‌పై, దివ్య దేశ్‌ముఖ్ 76 ఎత్తుల్లో రాచెల్ మిల్లర్‌పై విజయం సాధించగా, రెహానా బ్రౌన్‌తో జరిగిన గేమ్‌ను వంతిక అగర్వాల్ 53 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. భారత్ స్టార్ ద్రోణవల్లి హారికకు ఈ మ్యాచ్‌లో విశ్రాంతి ఇచ్చారు. మరోవైపు ఈ మెగా టోర్నీలో మొరాకోతో జరిగిన పురుషుల తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 4-0తో గెలుపొందింది. తొలి రౌండ్ గేముల్లో ప్రజ్ఞానంద 30 ఎత్తుల్లో మొహమ్మద్ తిసిర్‌పై, అర్జున్ 40 ఎత్తుల్లో ఎల్బియా జాక్వెస్‌పై, విదిత్ 128 ఎత్తుల్లో మెహదీ పియరీపై, హరికృష్ణ 33 ఎత్తుల్లో అనస్ మొయాద్‌పై విజయం సాధించారు. మొరాకో బలహీన ప్రత్యర్థి కావడంతో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌కు విశ్రాంతినిచ్చింది. కాగా రెండేళ్ల క్రితం చెన్నై ఆతిథ్య మిచ్చిన చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహాళల, పురుషుల జట్టు కాంస్య పతకాలు సాధించాయి.

## ఛాంపియన్స్ ట్రోఫీలో తిరుగులేని భారత్

### నాలుగో విజయంతో సెమీస్



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు తిరుగులేని విజయాలను నమోదు చేస్తోంది. ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదు ఉన్న భారత్, అదే ఊపుతో వరుసగా నాలుగో విజయంతో టోర్నీలో సెమీస్ బెర్తు దక్కించుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇప్పటి వరకూ జరిగిన ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గగా, దక్షిణ కొరియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు 3-1 తేడాతో విక్టరీ కొట్టింది. దీంతో టోర్నమెంట్‌లో సెమీస్‌కు చేరిన తొలి జట్టుగా భరత్ హాకీ టీమ్ ఘనత సాధించింది. టీమిండియాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 9వ నిముషం, 43వ నిముషంలో రెండు గోల్స్‌తో అదరగొట్టగా, అరైజీత్ సింగ్ 8వ నిముషంలో ఒక గోల్ సాధించాడు. అటు ప్రత్యర్థి దక్షిణ కొరియా జట్టు నుండి గోల్‌ను జిహున్ యాంగ్ 30వ నిముషంలో ఒక్కడే గోల్ సాధించాడు. ఇక ఈ టోర్నీలో భాగంగా ఈ నెల 14వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.



# టీమిండియాకు ఆస్ట్రేలియా చెక్

## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మాస్టర్ ప్లాన్

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఆటగాళ్ల ఎంపికపై వివిధ జట్లు కసరత్తు చేస్తున్నాయి. ఈ గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా తన తప్పులను సరిదిద్దుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు టీమిండియాకు చెక్ పెట్టే దిశగా జట్టు కూర్పు చేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న టెస్ట్ స్పెషలిస్ట్ స్టీవ్ స్మిత్‌ను టీమిండియాతో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 4వ స్థానంలో ఆడేలా మర్పు చేసింది. వాస్తవానికి డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత, టెస్టుల్లో ఓపెనర్‌గా స్టీవ్ స్మిత్ రంగంలోకి దిగాడు. ఉస్మాన్ ఖవాజాతో పలు మ్యాచ్‌లలో ఓపెనర్‌గా ఆడిన స్మిత్ వాటిల్లో రాణించాడు. అయితే గత కొద్ది నెలుగా ట్రావిస్ హెడ్ ప్రతీ ఫార్మటులోనూ రాణిస్తుండటంతో, డిసెంబరులో టీమిండియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో స్మిత్ నాలుగో స్థానంలో, హెడ్ ఓపెనర్‌గాను బరిలోకి దించేందుకు ప్లాన్ చేసింది. స్టివ్ స్మిత్ ఇప్పటి వరకూ 109 టెస్టులు ఆడాడు. ఇందులో అతను 56.97 సగటుతో 9,685 పరుగులు చేశాడు. ఇక స్మిత్ ఓపెనర్‌గా 4 టెస్టులు ఆడాడు. ఈ సమయంలో అతడు 28.50 సగటుతో 171 పరుగులు చేశాడు. అలాగే బోర్డర్ గవ్కార్ ట్రోఫీలో ఉస్మాన్ ఖావాజాతో ట్రావిస్ హెడ్ ఓపెనింగ్ జోడీగా బరిలోకి దిగుతాడు. దీంతో టాప్ 4 స్థానాల్లో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ చేయనున్నారు. ఆస్ట్రేలియాకు ఇది ది బెస్ట్ టాప్ 4గా చెప్పవచ్చు. కాగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నవంబరు నెల నుండి ప్రారంభమవుతుంది. ఈ రెండు జట్లు 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబరులో పెర్త్‌లో జరగనుంది. చివరి మ్యాచ్ 2025 జనవరి 3వ తేదీ నుండి సిడ్నీలో జరుగుతుంది.

# పెట్రోడీజిల్ ధరలు తగ్గే ఛాన్స్..




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోయాయి. కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకుపైగా ఉండగా, ప్రస్తుతం క్రూడాయిల్ ధర 70-72డాలర్ల స్థాయిలో ట్రేడయింది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే భారత పౌరులకు త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరల భారం నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. ఇదే విషయన్ని పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అంతర్జాతీయంగా ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మూడేళ్ల కనిష్టానికి చేరింది. 2021 డిసెంబర్ తర్వాత బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల దిగువకు చేరింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మందగమనం కొనసాగుతుండడమే దీనికి కారణం. క్రూడాయిల్ ధరలు తగ్గిన వేళ చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్‌ప్లస్ దేశాలు భావిస్తుండగా, ఉత్పత్తిని పెంచాలని భారత్ కోరుతోంది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్‌ను వీలైనంత ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు చమురు కంపెనీలు చూస్తున్నాయని పెట్రోలియం శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు యేడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున ప్రభుత్వం తగ్గించింది. జమ్ము-కశ్మీర్, హరియాణ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల ఎన్నికలు కూడా ఉండడంతో మరోసారి పెట్రో ధరల కోతకు అవకాశం ఉందననది మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తొలిసారి 83వేల పైకి సెన్సెక్స్..

**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు పరుగులు పెట్టాయి. ముఖ్యంగా రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 83వేల స్థాయికి చేరింది. తర్వాత స్వల్పంగా క్షీణించింది. నిఫ్టీ కూడా 450కిపైగా పాయింట్లు లాభపడింది. ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు పెరిగి రూ.466 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1439.55 పాయింట్లు పెరిగి 82,962.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 470.45 పాయింట్లు పెరిగి 25,388.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 డాలర్లుగా ఉంది. నెస్లే ఇండియా, మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూస్టీల్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆగస్టు నెలకు సంబంధించి ద్రవ్యోల్బణం స్వల్పంగా 0.28శాతం మేర పెరిగింది. అయినప్పటికీ, ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలు మరింత బలపడ్డాయి. ప్రపంచ మార్కెట్లకు ఇది పాజిటివ్‌గా మారింది. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ చమురు ధర 72 డాలర్ల వద్ద ట్రేడయింది. చైనా నుంచి డిమాండ్ తగ్గడమే దీనికి కారణం. అయితే చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది పాజిటివ్ అంశం కావడంతో మార్కెట్ల పెరుగుదలకు దోహదం చేసింది.




# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిస్టింగ్ అదుర్స్..




**ముంబై, సెప్టెంబరు 12:** దేశంలోని అతిపెద్ద ఐపిఒల్లో ఒకటిగా వస్తున్న బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లు అరంగేట్రానికి ముందే రికార్డులను సొంతం చేసుకుంది. ఇప్పటికే చాలా మంది పెట్టుబడిదారులు ఐపిఒల్లో షేర్ల కోసం బెట్టింగ్ వేశారు. ఈక్రమంలో ఇన్వెస్టర్లలో ఉత్కంఠ కొనసాగుతోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సోమవారం ప్రారంభమైన కొద్ది గంటల్లోనే అది పూర్తైంది. ఇష్యూ తెరవకముందే కంపెనీ శుక్రవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.1,758 కోట్లను సమీకరించింది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ కోసం ఒక్కో షేరు ధర రూ.66-70గా నిర్ణయించిన విషయం విదితమే. మొత్తం రూ.6,560 కోట్ల విలువైన ఐపిఒ లో రూ.3వేల కోట్లకు ఆఫర్‌ఫర్ సేల్ కూడా ఉందని కంపెనీవెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తాజా ఐపిఒ తీసుకురాబడింది. ప్రముఖ అప్పర్ లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు సెప్టెంబరు 2025 నాటికి స్టాక్ ఎక్ఛేంజీలలో జాబిత చేయబడాలని సెంట్రల్ బ్యాంకు సూచించిన విషయం విదితమే. సెప్టెంబర్ 16న స్టాక్ మార్కెట్లలో జాబితా కానున్నాయి.

# తగ్గిన పామాయిల్ దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశీయంగా తగినంత స్టాక్ ఉండడం, ప్రతికూల మార్జిన్ల కారణంగా ఆగస్టులో భారతదేశ పామాయిల్ దిగుమతులు తగ్గినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రపంచంలోని అతిపెద్ద పామాయిల్ దిగుమతిదారు అయిన భారత్, కీలక ఉత్పత్తిదారులైన ఇండోనేషియా, మలేషియా నుంచి తక్కువ కొనుగోళ్లను జరపడంతో ఆయా దేశాల్లో అధిక స్థాయిలో నిల్వలు పేరుకుపోయాయి. మొత్తం పామాయిల్ దిగుమతులు జులై నుంచి ఆగస్టులో 26శాతం పడిపోయి 797,482 మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని ఎస్ఇఎ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే సమయంలో సోయాయిల్ దిగుమతులు 16శాతం పెరిగి 4,54,639 టన్నులకు చేరు కోగా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు 22.5 శాతం తగ్గి 2,84,108 టన్నులకు చేరుకున్నాయి. పామ్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ల దిగుమతులు తగ్గడం వల్ల దేశం మొత్తం ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 17శాతం తగ్గి 1.53 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. పామాయిల్ ధర సోయాయిల్‌తో పోలిస్తే ఎక్కువగా ఉండడం కారణంగా రిఫైనర్లు పామా యిల్ నుంచి సోయాయిల్‌కి మారుతు న్నారు. సెప్టెంబరులో సోయాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను తక్కువ కొనుగోలు చేయడం వల్ల ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు తగ్గవచ్చని సిసిఎన్ రీసెర్చ్ మేనేజింగ్ పార్ట్‌నర్ రాజేష్ పటేల్ అంచనా వేశారు. అదే సమయంలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా 8,00,000 టన్నులకు పెరగవచ్చని అన్నారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయాయిల్, సన్‌ఫ్లవర్ నూనెను దిగుమతి చేసుకుంటుంది.



# మారుతి నుంచి కొత్త సిఎన్‌జి కారు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా మార్కెట్లోకి సిఎన్‌జి కొత్త మోడల్‌ను విడుదల చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న స్విఫ్ట్ వేరియంట్‌లోనే అధిక ఇంధన సామర్థ్యంతో ఎస్-సిఎన్‌జిను తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధర రూ.8.19 లక్షలు. ముఖ్యంగా ఈ కారు కిలో సిఎన్‌జితో 32.85 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ లాంచ్‌లో భాగంగా ప్రకటించింది. కొత్త లాంచ్‌తో కంపెనీ తన సెగ్మెంట్‌లో దేశీయఅత్యంత ఇంధన-సమర్థవంతమైన ప్రీమియం హ్యాచ్ బ్యాక్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే దాని పోర్ట్‌ఫోలియోలో 14 సిఎన్‌జి మోడల్‌లను కలిగి ఉంది. మారుతి సుజుకి స్విఫ్ట్ పెట్రోల్‌ను విడుదల చేసిన నాలుగు నెలల తర్వాత ఈ కొత్త వేరియంట్‌ను మార్కెట్లోకి తెచ్చింది. కొత్త స్విఫ్ట్ సిఎన్‌జి 1.2-లీటర్ జెడ్-సిరీస్ డ్యూయల్ వివిటి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది గరిష్టంగా 69.75 పిఎస్ పవర్, 101.8 ఎన్ఎం పీక్ ట్విస్టింగ్ ఫోర్స్‌ను అందిస్తుంది. కారు లోపల 7 అంగుళాల స్మార్ట్ ప్లే ప్రో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, సుజుకి కనెక్ట్ సూట్, వెనక ఎసి వెంట్‌లు, 60:40 స్ప్లిట్ రియర్ సీట్లు, భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్లస్, హిల్ హోల్డ్ వంటి ఫీచర్లను కలిగి ఉంది.




# వాణిజ్యం

## స్పామ్ కాల్స్‌పై పోరు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** టెలికం యూజర్లను తీవ్రంగా వేధిస్తున్న అవాంఛిత కాల్స్, మెసేజ్‌ల సమస్యకు చెక్ పెట్టేందుకు టెలికం కంపెనీలు సిద్ధమయ్యాయి. తమ మధ్య పోటీని పక్కన పెట్టి, ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ముందడుగు వేశాయి. ఈ విషయంలో భారతీ ఎయిర్‌టెల్ చొరవ చూపింది. కమర్షియల్ కాల్స్ కోసం వినియోగించే కార్పొరేట్ కనెక్షన్ల వివరాలు పంచుకోవాలని, వీటిపై పర్యవేక్షణ కోసం ఏకీకృత విధానం ఉండాలని ప్రతిపాదించింది. ఈ మేరకు కంపెనీ సిఇఒ గోపాల్ విఠల్, రిలయన్స్ జియో వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్, టాటా టెలీ సర్వీసెస్‌కు లేఖ రాసినట్లు ఒక కథనం పేర్కొంది. రోజూ లక్షల మంది ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. స్పామ్ కాల్స్ విషయంలో టెలికం విభాగం, ట్రాయ్ ఇటీవల కాలంలో పలు చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా స్పామ్, ఫిషింగ్ యాక్టివిటీని అడ్డుకునేందుకు పరిశ్రమ వర్గాల మధ్య సహకారం కూడా అవసరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో గోపాల్ విఠల్, ఇతర టెలకం కంపెనీలకు లేఖ రాశారు. కార్పొరేట్ కనెక్షన్ల పేర్లు, యాక్టివ్ నంబర్లను నెలవారీ పంచుకోవాలని పేర్కొన్నారు. తాము అందుకు సిద్ధంగా ఉన్నామని, ఇతర కంపెనీలు కూడా కలిసి రావాలని సూచించారు. తమ ఎంటర్‌ప్రైజెస్ కస్టమర్ డేటాను పంచుకోవడం వల్ల తమ ఆదాయంపై ప్రభావం పడుతుందని ఇన్నాళ్లూ ఈ తరహా కీలక డేటాను పంచుకోవడంలో కంపెనీలు వెనకడుగు వేసేవి. స్పామ్ కాల్స్ పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో అటు వినియోగదారులకు, పరిశ్రమకు కూడా శరాఘాతంగా మారిన వేళ టెల్కోలు డేటా బదిలీకి ముందుకు రావడం శుభపరిణామం అని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో కమర్షియల్ సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ 150 నుంచి 170 కోట్ల సందేశాలు వినియోగదారులకు వెళుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.నెలవారీగాచూస్తే 550కోట్ల పైమాటే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.